PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 43 సంచిక : 134 | విజయవాడ, శనివారం 16 డిసెంబర్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Saturday 16 December 2023 | Rs

భూ హక్కుల చట్టాన్ని ఉపసంహరించాలి
ముఖ్యమంత్రికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ
లోపలి పేజీలో..

దీప్తి దెబ్బకు ఇంగ్లండ్ ఢమాల్
- 7 పరుగులకు 5 వికెట్లు తీసిన స్పిన్నర్
- 478 పరుగుల ఆధిక్యతలో భారత్

8

విభజించి పాలిస్తున్న మోడీ

అష్టకష్టాలు పడుతున్నది రైతులు, కార్మికులే

- బిజెపి సర్కారును గద్దె దించాల్సిందే
- జగన్ సర్కారుకు వ్యతిరేకంగా పోరాడాల్సిన తరుణం
- ఎఐకెఎస్ బహిరంగ సభలో వక్తల పిలుపు
- కర్నూలులో ఉత్తేజంగా రైతు ర్యాలీ

ర్యాలీ అగ్రభాగాన ఎఐకెఎస్ అధ్యక్షులు అశోక్ ధావలే, ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా, ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ ఎంఎ గఫూర్ తదితరులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- కర్నూలు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలను విభజించి పాలిస్తోందని, దీనివల్ల నష్టపోతున్నది, అష్టకష్టాలు పడుతున్నది కార్మికులు, కర్షకులేనని, మోడీ ప్రభుత్వాన్ని దించాల్సిన ఆవశ్యకత కార్మికులు, కర్షకులకే ఉందని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) శుక్రవారం కర్నూలు నగరంలో నిర్వహించిన బహిరంగసభలో వక్తలు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ప్రజా అనుకూల ప్రభుత్వం కోసం రైతులు, కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని దిశా నిర్దేశం చేశారు. రైతులకు, కార్మికులకు వ్యతిరేకంగా పని చేస్తున్న రాష్ట్రంలోని జగన్ సర్కారుపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఎఐకెఎస్ ఆలిండియా కౌన్సిల్ సమావేశాలను పురస్కరించుకొని ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు ఓల్డ్ సిటీ అంబేద్కర్ విగ్రహ కూడలిలో బహిరంగ సభ జరిగింది. అంతకుముందు కొత్త బస్‌స్టాండ్ సుందరయ్య సర్కిల్ నుంచి సభాస్థలి వరకు ప్రదర్శన నిర్వహించారు. ర్యాలీలో రైతులు, వ్యవసాయ కార్మికులు ఎర్ర జెండాలు చేతబూని పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. 'రైతు రక్షణకు మోడీని గద్దె దించాలి. రైతును రక్షించాలి. దేశాన్ని కాపాడాలి' అంటూ నినదించారు. బహిరంగ సభకు ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అధ్యక్షత వహించారు.

రైతాంగ పోరాటాలు అవసరం

పదేళ్ల మోడీ జమానాలో లక్ష మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఎఐకెఎస్ అధ్యక్షులు అశోక్ ధావలే తెలిపారు. 'అంతమంది రైతులు ఎందుకు చనిపోయారు? పంటలకు కనీస మద్దతు ధర రాక నష్టాలు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. క్వింటాలు వరి ధాన్యానికి ప్రకటించిన ఎంఎస్‌పి రూ.2,160. ఎక్కడా 1,600 కూడా రావట్లేదు. అదే కేరళ వామపక్ష ప్రభుత్వం 2,850 ఇస్తోంది. మోడీ ప్రభుత్వానికి, జగన్ సర్కారుకు, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు సవాల్ విసురుతున్నా. కేరళలో మాదిరి ధర ఇవ్వగలుగుతారా? ప్రస్తుత పరిస్థితుల్లో రైతాంగ పోరాటాల ఆవశ్యకత ఎంతైనా ఉంది. తెలుగునాట అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో జరిగిన స్వాతంత్ర్య పోరాటం, సుందరయ్య నాయకత్వాన సాగిన వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో రైతులు ఉద్యమించాలి' అని అన్నారు.

వరల్డ్ కప్ గతే : విజూ కృష్ణన్

రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని 2014 ఎన్నికల్లో హామీ ఇచ్చిన మోడీ సర్కారు పదేళ్లల్లో సంక్షోభంలోకి నెట్టిందని ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ విమర్శించారు. నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేసిన మహోద్యమం, 56 అంగుళాల ఛాతి ఉన్న తనకు ఎదురే లేదని విర్రవీగిన మోడీ మెడలు వంచిందని వివరించారు. 'మోడీ ప్రభుత్వం అప్పుడే ఓడిపోయింది. శత్రువు గుండెల్లో రైతు పోరాటం భయాన్ని నాటితే మిత్రుల గుండెల్లో ఉత్సాహం నింపింది. వరల్డ్ కప్‌లో సెమీఫైనల్‌తో సహా అన్ని మ్యాచ్‌లూ గెలిచిన ఇండియా జట్టు ఫైనల్‌లో ఓడింది. బిజెపి, మోడీ పరిస్థితి కూడా అంతే.

అబద్దాల్లో నెంబర్ వన్ : హన్నన్ మొల్లా

అబద్దాలు చెప్పడంలో, ప్రజలను మోసగించడంలో మోడీ, బిజెపి నంబర్ వన్‌గా ఉన్నారని ఎఐకెఎస్ ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా విమర్శించారు. దేశ భద్రత తమకు ముఖ్యమని మోడీ చెబుతుండగా, పార్లమెంట్‌లోకి దుండగులు ప్రవేశించారని, దీనిపై ప్రధాని ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. ప్రజల సమస్యలు మోడీకి పట్టవన్నారు.

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ ఎంఎ గఫూర్ మాట్లాడుతూ నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు వీరోచితంగా పోరాడి మోడీ చొక్కా పట్టుకొని రద్దు చేయించుకున్నారని గుర్తు చేశారు. కార్మికులు, రైతులు కలిసి సమరశీల పోరాటాలు నిర్వహించాలని కోరారు. రాయలసీమలో తీవ్ర కరువుతో రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు అల్లాడుతున్నారని, పనుల కోసం వలస పోతున్నారని, రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే సిఎం జగన్‌కు ఎందుకు పట్టడం లేదని ప్రశ్నించారు. సభకు అధ్యక్షత వహించిన వి.కృష్ణయ్య మాట్లాడుతూ రైతులేం చేస్తున్నారు, వారి పరిస్థితేంటి అని చర్చించేందుకు కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు ఎఐకెఎస్ మద్దతు తెలుపుతూ తీర్మానించిందని తెలిపారు. ఈ నెల 21న అన్ని గ్రామాల్లో రైతు సమస్యలపై వినతి పత్రాలివ్వాలన్నారు. ఎపి రైతు సంఘం కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే కరువు జిల్లా కర్నూలు అని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు, రైతుల కష్టనష్టాలపై ఏ ప్రభుత్వమూ దృష్టి పెట్టలేదన్నారు. పంట నష్టపోయిన రైతులను, వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎఐకెఎస్ నాయకులు కె.కృష్ణప్రసాద్, టి.సాగర్, వై.కేశవరావు, ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు, సిఐటియు నాయకులు సభా వేదికపై ఆసీనులయ్యారు. తొలుత ఎపి రైతు సంఘం కర్నూలు జిల్లా మిగతా 2లో

ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

ఎమ్మెల్సీ సాబ్జీ ఇకలేరు

రోడ్డు ప్రమాదంలో మృతి

- పశ్చిమగోదావరి జిల్లా చెరకువాడలో ఘటన
- నివాళులర్పించిన రాజకీయ ప్రముఖులు, జిల్లా అధికారులు

ప్రజాశక్తి- భీమవరం, ఉండి

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ (57) శుక్రవారం మధ్యాహ్నం ఉండి మండలం చెరుకువాడ గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శుక్రవారం ఉదయం 9.30 గంటల ప్రాంతంలో ఏలూరు నుంచి కారులో తన పిఎ అలీ, గన్‌మెన్ ఎస్.ముత్యాలరావుతో కలిసి భీమవరం బయల్దేరారు. మార్గమధ్యంలో ఏలూరు జిల్లా కైకలూరు, పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో అంగన్‌వాడీల సమ్మె శిబిరాలను సందర్శించి సంఘీభావం తెలిపారు. అక్కడ నుంచి భీమవరంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న ఆశాలకు సంఘీభావం తెలిపేందుకు బయల్దేరారు. ఉండి మండలం చెరుకువాడ వద్ద భీమవరం నుంచి ఆకివీడు వైపు వెళ్తున్న కారు సాబ్జీ కారును ఎదురుగా బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో సాబ్జీ... నుదుటి భాగంలో బలమైన గాయం కావడం, ఛాతిపైనా గట్టిగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఆయన పిఎ అలీకి తీవ్ర గాయాలయ్యాయి. కారు నడుపుతున్న శ్రీనివాసరావు, గన్‌మెన్ కూడా గాయపడ్డారు. ప్రమాదానికి కారణమైన కారులో ఎయిర్ బెలూన్లు తెరుచుకోవడంతో ఆ కారులోని వారికి గాయాలవ్వలేదు. వారు అక్కడి నుంచి పరారయ్యారు. గాయపడిన వారిని భీమవరంలోని ప్రయివేట్ ఆస్పత్రికి మిగతా 2లో

ఏలూరు జిల్లా కొత్త ఉంగుటూరులో అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరిచేందుకు వచ్చిన అధికారులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

ఎక్కడికక్కడ ప్రతిఘటన

- అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టడాన్ని అడ్డుకున్న ప్రజలు
- నిలదీతతో పలుచోట్ల వెనక్కి తగ్గిన అధికారులు

ప్రజాశక్తి- యంత్రాంగం

ప్రభుత్వం సమ్మెను పరిష్కరించాల్సిందిపోయి అంగన్‌వాడీ కేంద్రాలను అధికారులతో బలవంతంగా తెరిపించేందుకు శుక్రవారం కూడా ప్రయత్నించింది. అయితే, దాదాపు అన్ని జిల్లాలోనూ ఈ ప్రయత్నాలను ప్రజలు, అంగన్‌వాడీ కేంద్రాల లబ్ధిదారులు అడ్డుకున్నారు. దీంతో, ఆయా ప్రాంతాల్లో అధికారులు వెనక్కి తగ్గారు. అంగన్‌వాడీల సమ్మెకు ప్రజల మద్దతు పెరుగుతోంది. అంగన్‌వాడీలు నల్ల దుస్తులతో సమ్మె శిబిరాల్లో పాల్గొన్నారు. పలు జిల్లాలో ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను పగులగొట్టడం పట్ల పలు చోట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. విశాఖ నగరంలోని జివిఎంసి 94వ వార్డు కృష్ణానగర్ అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగలగొట్టి స్టాకును మిగతా 7లో

వేతనాల పెంపులో స్తబ్దత..!

- పెరుగుతున్న ద్రవ్యోల్బణం..
- అప్పుల భారంలో ప్రజలు
- పడిపోతున్న పొదుపు
- ఆందోళనలో ఉద్యోగ, కార్మికులు

లోపలి పేజీలో..

మంత్రులతో చర్చలు విఫలం

- ప్రభుత్వం మొండి వైఖరితో ఉంది
- అంగన్‌వాడీ యూనియన్లు

ఆరోగ్యశ్రీ రూ.25 లక్షలకు పెంపు

- 18 వ తేది నుండి కొత్త కార్డుల జారీ
- సామాజిక పింఛన్లు రూ 3 వేలకు పెంపు
- విశాఖలో లైట్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ డిపిఆర్
- మంత్రివర్గ నిర్ణయాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మీడియాకు వివరించారు. ఆరోగ్య శ్రీ పరిమితిని పెంచడంతో పాటు కొత్త ఫీచర్లతో 18వ తేది నుంచి ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ఆరోగ్యశ్రీలో 3257 రకాల వైద్య చికిత్సలు అందించాలని, ఈ ఏడాది రూ.4,400 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆరోగ్య సురక్ష క్యాంపులో వైద్యం చేయించుకున్న వ్యక్తి తిరిగి ఒక నెల తర్వాత చెకప్‌కు డాక్టర్ వద్దకు వచ్చివెళ్లేందుకు రవాణా ఖర్చు కింద రూ.300లు ఇవ్వాలని, అదే విధంగా ఆరోగ్యసురక్ష క్యాంపుల్లో చికిత్స పొందుతున్న వారికి మందులు సరిగా అందుతున్నాయా లేదా అన్న అంశాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు మందులు కూడా పోస్టల్ శాఖతో ఒప్పందం కుదుర్చుకుని, సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి పోస్టల్ ద్వారా విలేజ్ క్లినిక్‌కు పంపాలని నిర్ణయించినట్లు చెప్పారు. అక్కడి నుండి రోగికి అందేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ ప్రచార కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆశావర్కర్లు, మిగతా 2లో

ముందుగానే ఎన్నికలు

సిఎం జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గతంతో పోలిస్తే సాధారణ ఎన్నికలు కొంత ముందుగా జరిగే అవకాశం ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నట్లు సమాచారం. కేబినెట్ సమావేశం చివర్లో అధికారులు బయటకు వెళ్లిన తరువాత ఆయన మంత్రులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది. ఎన్నికల షెడ్యూల్ గత ఎన్నికలతో పోలిస్తే కనీసం 20 రోజులు ముందుగా విడుదలయ్యే అవకాశం ఉందని ఆయన చెప్పినట్లు సమాచారం. దీనిని దృష్టిలో ఉంచుకుని మంత్రులు వ్యవహరించాలని, సంక్షేమ పథకాలు ప్రజలకందించే విషయంలో ఎటువంటి పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఒదరూ సిద్ధంగా ఉండాలని , పార్టీ శ్రేణులను అందుకు సిద్ధం చేయాలని మంత్రులను ఆదేశించినట్లు తెలిసింది. ఎక్కడైనా అభ్యర్థుల మార్పు జరిగినా అందరూ పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని చెప్పినట్లు సమాచారం.

దద్దరిల్లిన పార్లమెంటు

- భద్రతా ఉల్లంఘనలపై చర్చకు పట్టుబట్టిన ప్రతిపక్షాలు
- కేంద్ర హోం మంత్రి ప్రకటన చేయాల్సిందేనని డిమాండ్
- ఉభయ సభలు వాయిదా
- సస్పెన్షన్‌కు గురైన ఎంపిలు పార్లమెంట్ ఆవరణలో నిరసన

గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సస్పెన్షన్‌కు గురైన ఎంపీలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

భద్రత ఉల్లంఘనలపై చర్చించాలని, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభకు వచ్చి స్పష్టమైన ప్రకటన చేయాలని ప్రతిపక్ష సభ్యుల ఆందోళనతో పార్లమెంటు ఉభయ సభలు శుక్రవారం దద్దరిల్లాయి. తీవ్ర గందరగోళం చోటు చేసుకోవడంతో ఉభయ సభలు పలుమార్లు వాయిదాపడ్డాయి. సస్పెన్షన్‌కు గురైన ఎంపిలు పార్లమెంటు ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. మిగిలిన ప్రతిపక్ష ఎంపిలు వీరికి మద్దతుగా నిలిచారు. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనతో లోక్‌సభ స్పీకరు ఓంబిర్లా సభ ప్రారంభమైన కొద్ది సేపటికే మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు. ప్రతిపక్షాలు పట్టు వీడకపోవడంతో సభను మొత్తంగా సోమవారానికి వాయిదా వేశారు.

రాజ్యసభలోనూ అదే పరిస్థితి. ఇదే అంశంపై చర్చకు 23 మంది సభ్యులు నోటీసు ఇవ్వగా, చైర్మన్ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ వాటిని తిరస్కరించారు. దీనికి నిరసనగా ప్రతిపక్ష సభ్యులు సభా మధ్య భాగంలోకి వెళ్లి నినాదాలిచ్చారు. సభలో గందరగోళం ఏర్పడడంతో చైర్మన్ సభను రెండు సార్లు వాయిదా వేశారు. అయినా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో సోమవారానికి వాయిదా వేశారు.

దీనిపై చర్చకోసం పట్టుబట్టడమే నేరమన్నట్లుగా గురువారం సస్పెన్షన్ వేటు పడిన 14 మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలు పార్లమెంటు ఆవరణలో మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు చేబూని మౌన నిరసన చేపట్టారు. అనంతరం పార్లమెంటు ప్రధాన గేటు వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనలో సోనియాగాంధీ తదితరులు పాల్గొన్నారు. ఉభయ సభల ప్రారంభానికి ముందు ఇండియా ఫోరం ఎంపీలు కాంగ్రెస్ మిగతా 7లో

మైనర్‌పై అత్యాచారం కేసులో యుపి బిజెపి ఎమ్మెల్యేకు 25 ఏళ్ల జైలు

లక్నో: మైనర్‌పై అత్యాచారం కేసులో ఉత్తరప్రదేశ్‌కు చెందిన బిజెపి ఎమ్మెల్యే రాందులార్ గోండ్‌కు జిల్లా అదనపు సెషన్స్ కోర్టు 25 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించింది. జరిమానాను బాధితురాలికి అందజేయాలని సోనెభద్ర అదనపు సెషన్స్ కోర్టు ఆదేశించింది. ఈ నెల 12న ఆయనను దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం శుక్రవారం శిక్షలు ఖరారు చేసింది. దీంతో, ఆయన శాసన సభ సభ్యత్వం కూడా ఊడిపోతుంది. ప్రస్తుత బిజెపి ఎమ్మెల్యే, అప్పటి గ్రామ సర్పంచ్ భర్త రాందులార్ గోండ్ తనపై ఏడాదిగా లైంగిక దాడులకు పాల్పడినట్లు 15 ఏళ్ల బాలిక తొమ్మిదేళ్ల కిందట ఫిర్యాదు చేసింది. బాధితురాలి సోదరుడి ఫిర్యాదుతో 2014 నవంబర్ 4న రాందులాంపై ఐపిసితోపాటు పోక్సో చట్టం సెక్షన్ల కింద పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. 2018లో బిజెపిలో చేరిన రాందులార్ 2022లో దుద్ది నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఈ కేసుపై విచారణ ముగించిన కోర్టు ఎమ్మెల్యే రాందులార్‌ను దోషిగా నిర్ధారించింది.

ఆత్మహత్యకు అనుమతించండి

- సిజెఐకు మహిళా న్యాయమూర్తి బహిరంగ లేఖ
- సహచరుల లైంగిక వేధింపులతో జీవితంపై విరక్తి
- స్పందించిన సుప్రీం, నివేదిక కోసం ఆదేశాలు జారీ

న్యూఢిల్లీ : తన ఆత్మహత్యకు అనుమతి ఇవ్వాలంటూ ఉత్తరప్రదేశ్‌లోని ఒక మహిళా న్యాయమూర్తి రాసిన బహిరంగ లేఖపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ శుక్రవారం స్పందించారు. మహిళా జడ్జి చేసిన అభియోగాలపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సిందిగా అలహాబాద్ హైకోర్టును సుప్రీం కోరింది. ఈ మేరకు అలహాబాద్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు సుప్రీం కోర్టు సెక్రటరీ జనరల్ అతుల్ ఎం. కర్వేకర్ ఒక లేఖ రాశారు. ఈ లేఖను హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి దృష్టికి కూడా తీసుకెళ్లామని కర్వేకర్ తెలిపారు. 'నా జీవితాన్ని గౌరవప్రదంగా అంతమొందించేందుకు నన్ను అనుమతించండి" అని బందాకు చెందిన ఓ మహిళా న్యాయమూర్తి చీఫ్ జస్టిస్‌కు రాసిన బహిరంగ లేఖ సోషల్ మీడియాలో వైరల్ అయింది. బారాబంకిలో పనిచేస్తున్న సమయంలో జిల్లా జడ్జి, అతని సహచరులు తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆమె ఆ లేఖలో ఆరోపించారు. "తీవ్రమైన లైంగిక వేధింపులకు గురయ్యాను. నన్ను పురుగుకంటే హీనంగా చూశారు. అని ఆ లేఖలో ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఏడాది జులైలో తాను హైకోర్టు అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేయగా, విచారణకు ఆదేశించారని అయితే ఆ విచారణ ఓ ప్రహసనంగా సాగిందని ఆమె పేర్కొన్నారు. సాక్షులు జిల్లా జడ్జికి సబార్డినేట్‌లు. అలాంటప్పుడు తమ యజమానికి వ్యతిరేకంగా వారు ఎలా సాక్ష్యమివ్వగలరు? అలాంటప్పుడు ఆ సాక్ష్యాలనే పరమ పవిత్రమైన ఆధారాలుగా కమిటీ ఎలా భావించిందో తనకు బొత్తిగా అర్థం కావడం లేదని ఆమె పేర్కొన్నారు. విచారణ సక్రమంగా జరిగేలా దర్యాప్తు పూర్తయ్యేంతవరకు అతనిని బదిలీ చేయాలని సుప్రీంకోర్టును కోరానని, కేవలం ఎనిమిది సెకన్ల వ్యవధిలోనే తన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించిందని తెలిపారు. ఇక తనకు జీవించాలనే కోరిక లేదని, గత ఏడాదిన్నర కాలంగా తనను నడిరోడ్డుపై పడేశారని, ప్రాణం లేని, నిర్జీవమైన ఈ శరీరాన్ని ఇలా మోయడం వల్ల ప్రయోజనం లేదని భావించి ఈ లేఖ రాస్తున్నానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

అనంతపురం కలెక్టరేట్ ఎదుట ఆందోళనలు చేస్తున్న ఆశాలు

ఆశా వర్కర్ల యూనియన్ విశాఖ జిల్లా గౌరవాధ్యక్షురాలు మణిని అరెస్టు చేస్తున్న పోలీసులు

కలెక్టరేట్ల ముట్టడి

- పలువురి అరెస్టు, విడుదల
- నాలుగు వేలు పెంచి, పది వేలు పెంచినట్లు అబద్ధపు ప్రచారం
- సమస్యలు పరిష్కరించకపోతే గుణపాఠం
- ముగిసిన ఆశాల 36 గంటల ధర్నా

ప్రజాశక్తి - యంత్రాంగం

సమస్యలు పరిష్కరించాలని రెండు రోజులుగా ఆందోళనలు చేస్తున్నా అధికారులు స్పందించకపోవడంతో పలు జిల్లా కలెక్టరేట్లను ఆశాలు ముట్టడించారు. పోలీసులు అడ్డుకోవడంతో తోపులాటలు చోటు చేసుకున్నాయి. పలువురి నాయకులకు బలవంతంగా అరెస్టు చేశారు. కనీస వేతనాలు చెల్లించాలని, పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన ఆశావర్కర్లు చేపట్టిన 36 గంటల దీక్షలు శుక్రవారం సాయంత్రంతో ముగిశాయి. దీక్షలకు సిపిఎం, సిపిఐ, జనసేనపార్టీ, టిడిపి నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద 36 గంటల పాటు ఆశా వర్కర్లు చేపట్టిన మహాధర్నాను పోలీసులు భగ్నం చేశారు. సుమారు 600 మందిని అక్రమంగా అరెస్టు చేశారు. పోలీస్ బ్యారెక్స్‌లో ఉన్న కల్యాణ మండపానికి తరలించి మధ్యాహ్నం విడిచిపెట్టారు. అనకాపల్లిలో కలెక్టరేట్‌ను ఆశా వర్కర్లు ముట్టడించారు. అల్లూరి జిల్లా పాడేరు ఐటిడిఎ వద్ద మహాధర్నా చేశారు. శ్రీకాకుళం నగరంలోని జ్యోతిరావు పూలే పార్కు నుంచి కలెక్టరేట్‌కు ఆశా వర్కర్లు ర్యాలీగా బయలుదేరగా.. వాంబే కాలనీ వద్ద పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులను ప్రతిఘటిస్తూ ముందుకు దూసుకెళ్లడంతో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు పి.తేజేశ్వరరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.నాగమణి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.ధనలక్ష్మి, జి.అమరావతితో పాటు 185 మందిని అరెస్టు చేసి ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని విడుదల చేశారు.

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించేందుకు వెళ్తున్న ఆశా వర్కర్లను, సిఐటియు నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఆశా వర్కర్స్ యూనియన్, సిఐటియు నాయకులను అరెస్టు చేసి సీతానగరం స్టేషన్‌కు తరలించారు. కొద్దిసేపటి తరువాత విడిచిపెట్టారు. ఏలూరు కలెక్టరేట్‌ను ముట్టడించడానికి వందలాదిమంది ఆశాలు ప్రదర్శనగా కలెక్టర్ కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. అధికారులు తమ వద్దకు రాకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆశవర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు కె.పోశమ్మ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో డిఎంహెచ్ఒకు వినతిపత్రం అందజేశారు. రాజమహేంద్రవరంలో ఆశావర్కర్లు ఎరుపు రంగు దుస్తులు ధరించి భారీ ర్యాలీ నిర్వహించారు. టిడిపి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని ధర్నా శిబిరానికి హాజరై మద్దతు తెలిపారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కలెక్టరేట్ వద్ద ఆశాలు ధర్నాను నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్, శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి ఆర్‌డిఒ కార్యాలయాల వద్ద వంటా-వార్పుతో నిరసన దీక్షలు ముగిశాయి. అనంతపురంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్, ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, తదితరులు, పుట్టపర్తిలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు మద్దతు తెలిపారు. ఉమ్మడి కడప, చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో ఆందోళనలు చేశారు.

గుంటూరులో ఆశాల దీక్షలకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ.. చాకిరి బారెడు, జీతం మూరెడు అన్న చందంగా ఆశాల పరిస్థితి ఉందని అన్నారు. రూ. నాలుగు వేలు పెంచి, రూ.పది వేలు పెంచినట్లు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ..కనీస వేతనాలు గానీ, సంక్షేమ పథకాలు గానీ ఇవ్వడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ..కనీస వేతనాలు రూ.26 వేలు చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, మృతి చెందిన ఆశాల కుటుంబంలో ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. బాపట్ల పాత బస్టాండ్ ఆటోస్టాండ్ వద్ద జిబిసి రోడ్డుపై మానవహారం నిర్మించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ.. ప్రజారోగ్యం విషయంలో ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానకర్తలుగా అహర్నిశలూ సేవలందిస్తున్న ఆశావర్కర్లపై పని ఒత్తిడి పెంచితే చూస్తూ ఊరకోబోమని హెచ్చరించారు.

విజయవాడ ధర్నాచౌక్ వద్ద సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ..ఆశా వర్కర్ల 36 గంటల మహాధర్నా ప్రస్తుతం ట్రైలర్ మాత్రమేనని, ప్రభుత్వం తీరును బట్టి 2024లో అసలు సినిమాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఉద్యోగ, కార్మికులు చూపిస్తారని హెచ్చరించారు. సిఐటియు రాష్ట్ర నాయకులు చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ..ఆశా, అంగన్‌వాడీల సమస్యల పట్ల స్పందించకుంటే రానున్న కాలంలో ప్రభుత్వ పీఠాలు కదులుతాయని హెచ్చరించారు. కె.ధనలక్ష్మి మాట్లాడుతూ... ఆశాలను తీవ్రమైన ఒత్తిడికి ప్రభుత్వం గురి చేస్తుందని, ఈ ఒత్తిడి తట్టుకోలేక ఇటీవల కాలంలో గుండెపోటుతో అనేక మంది అకాలమరణానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

‘ఉక్కు’పై కేంద్రం తీరు మారాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ విషయంలో కేంద్రంలోని మోడీ సర్కారు తీరు మార్చుకోవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1037వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ ఎస్ఎంఎస్ - 2 ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ రూ.లక్షల కోట్ల ఆస్తులు కలిగి.. లక్ష మందికి అన్నం పెడుతున్న విశాఖ ఉక్కు పరిశ్రమ కాపాడుకోవాలనే చిత్తశుద్ధి రాజకీయ నాయకులకు లేకపోవడం దురదృష్టకరమన్నారు. పార్టీల దిగజారుడుతనంపై మండిపడ్డారు. ప్లాంట్‌ను కాపాడుకోవడానికి ఉక్కు కార్మికవర్గం ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉందని తెలిపారు. వారి పోరాటానికి రాష్ట్ర ప్రజానీకమంతా మద్దతుగా నిలవాలని కోరారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు జె.రామకృష్ణ, చిత్రాడ సన్యాసిరావు, రమణమూర్తి, మంత్రి గోపి నారాయణ పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

మళ్లీ తుపాన్ ముప్పు

- నెల్లూరులో మోస్తరు వర్షం

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

మిచౌంగ్ తుపాన్ సృష్టించిన నష్టం నుంచి తేరుకోకముందే జిల్లా వాసులకు మళ్లీ తుపాన్ భయం పట్టుకుంది. బంగాళాఖాతంలో ఏర్పాడిన అల్పపీడనం వాయుగుండంగా మారినట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నెల 18న తుపాన్‌గా మారే అవకాశం ఉందని, 20 నుంచి 25 వరకు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. శుక్రవారం ఉదయం నుంచి నెల్లూరు జిల్లావ్యాప్తంగా ఓ మోస్తరు వర్షం కురిసింది. తిరుపతిలో దట్టమైన పొగమంచు అలుముకుంది. దీంతో పాపావినాశనం వైపు యాత్రికులను టిటిడి అధికారులు అనుమతించలేదు. మిచౌంగ్ తుపానుతో నెల్లూరు జిల్లాలో 70 వేల ఎకరాల్లో నారు, నారుమళ్లు దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వం విత్తనాలు పంపిణీ చేయగా మరలా నారుమళ్లు వేసుకొనేందుకు రైతాంగం సిద్ధమవుతోంది. మరలా జిల్లాకు తుపాను పొంచి ఉండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సాబ్జీ జీవిత నేపథ్యం

రోదిస్తున్న కుటుంబ సభ్యులు

నివాళులర్పిస్తున్న శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా దేవరపల్లి మండలం ధుమంతునిగూడెంలో షేక్ కబీర్ షా, షేక్ సైదా బీబీ దంపతులకు 1966 జనవరి ఐదో తేదీన సాబ్జీ జన్మించారు. సాబ్జీ కుటుంబంలో నాలుగు తరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉండడం విశేషం. ప్రాథమిక విద్యాభ్యాసం గూటాలలో, దేవరపల్లి మండలం ధుమంతునిగూడెంలో, ఆరు నుండి పదో తరగతి వరకు దేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఇంటర్ తాడేపల్లిగూడెం డిఆర్ గోయంకా కళాశాలలో, బిఎస్‌సి డిగ్రీ రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలో, టిటిసి ఏలూరు ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణా సంస్థలో, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి దూరవిద్య ద్వారా బిఎడ్ విద్య అభ్యసించారు. 1989 డిఎస్‌సి ద్వారా ఎంపికై 1989 ఆగస్టు రెండో తేదీన చాగల్లు మండలం ఊనగట్ల ప్రాథమిక పాఠశాలలో స్పెషల్ టీచర్‌గా విధుల్లో చేరారు. 1989 సెప్టెంబర్ 24 నుండి రెగ్యులర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పని చేశారు. వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించారు. ఎమ్మెల్సీగా ఎన్నికయ్యే వరకూ ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేశారు. ఆయన భార్య సుభాని ప్రస్తుతం పెదపాడు మండలం వసంతవాడ స్కూల్‌లో ఉపాధ్యాయురాలుగా, కుమారుడు ఆజాద్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. కుమార్తె అస్రిఫ్ అమెరికాలో ఉంటున్నారు.

ఉద్యమ నేపథ్యం

1990లో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్)లో ప్రాథమిక సభ్యునిగా చేరి 1996 జనవరి నుండి జిల్లా కార్యదర్శిగా, 2003-04లో జిల్లా అధ్యక్షునిగా, 2005 నుండి 2015 వరకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 2011 నుండి రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర విభజన అనంతరం 2014 నుంచి రాష్ట్ర గౌరవాధ్యక్షునిగా పని చేశారు. 2017 డిసెంబర్ 11న శ్రీకాకుళంలో జరిగిన 15వ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికై ఎంఎల్‌సిగా ఎన్నికయ్యే వరకూ ఆ బాధ్యతల్లో ఉన్నారు. 2018 మేలో జరిగిన స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) ఏడో మహాసభలో జాతీయ ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. సంఘం నిర్ణయం మేరకు ఐదేళ్ల సర్వీసు ఉన్నప్పటికీ వలంటరీ రిటైర్‌మెంట్ తీసుకుని 2021 మార్చిలో జరిగిన ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు.

ఎమ్మెల్సీ సాబ్జీ ఇకలేరు

(మొదటి పేజీ తరువాయి)

తరలించారు. సాబ్జీ భౌతికకాయాన్ని భీమవరం ప్రభుత్వాస్పత్రికి తరలించి సాయంత్రం వరకూ సందర్శన నిమిత్తం అక్కడే ఉంచారు. ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవి), యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి... యుటిఎఫ్ పతాకాన్ని సాబ్జీ భౌతికకాయంపై ఉంచి నివాళులర్పించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికులు పెద్ద సంఖ్యలో ప్రభుత్వాస్పత్రికి తరలొచ్చారు. శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్, జాయింట్ కలెక్టర్ రామ్‌సుందర్‌రెడ్డి, భీమవరం ఆర్‌డిఒ శ్రీనివాసులురాజు, డిఇఒ ఆర్.వెంకటరమణ, డిఎం అండ్ హెచ్ఒ మహేశ్వరరావు సాబ్జీ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లా కార్యదర్శులు బి.బలరాం, ఎ.రవి, సిఐటియు పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జెఎన్‌వి.గోపాలన్, కె.రాజారామ్మోహన్‌రాయ్, ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్, యుటిఎఫ్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిఎస్.విజయరామరాజు, ఎకెవి.రామభద్రం, సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు తదితరులు నివాళులర్పించారు. భౌతికకాయం వద్ద సాబ్జీ భార్య షేక్ షభానీ బేగం, కుమారుడు ఆజాద్, సోదరి జెరినా, బావ సుభాని కన్నీరుమున్నీరుగా విలపించారు.

తలకు బలమైన గాయం : జిల్లా ఎస్‌పి రవి ప్రకాష్

ఎమ్మెల్సీ సాబ్జీ మృతి బాధాకరమని జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్ అన్నారు. సాబ్జీ భౌతికకాయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఎంఎల్‌సి కారు ప్రమాదానికి గురైందన్నారు. ఎదురుగా వస్తున్న మరొక కారు సాబ్జీ కారును బలంగా ఢీకొందని, ప్రమాదంలో సాబ్జీ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు.

నా తండ్రి మృతిపై అనుమానాలున్నాయి : సాబ్జీ కుమారుడు ఆజాద్

తన తండ్రి మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని, సిబిసిఐడి ద్వారా విచారణ జరిపించాలని ఎంఎల్‌సి షేక్ సాబ్జీ కుమారుడు ఆజాద్ కోరారు. సాబ్జీ మృతిపై అనుమానాలున్నాయంటూ ఆయన సోదరుడు ఫరీద్ ఖాసిన్ శుక్రవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం సాబ్జీ కుమారుడు ఆజాద్ మీడియాతో మాట్లాడారు.

కుమార్తె అమెరికా నుంచి వచ్చాక ఏలూరులో అంత్యక్రియలు

సాబ్జీ భౌతికకాయానికి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం పూర్తి చేసి శుక్రవారం రాత్రి ఏలూరులోని ఆశ్రం ఆస్పత్రికి తరలించారు. సాబ్జీ కుమార్తె అస్రిఫ్ అమెరికాలో ఉన్నారు. ఆమె ఆదివారం ఏలూరు చేరుకునే అవకాశం ఉంది. ఆమె వచ్చిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

సాబ్జీ మృతికి గవర్నర్, సిఎం దిగ్భ్రాంతి

నేడు, రేపు సంతాప సభలు : యుటిఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతిపట్ల గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు వేరువేరు ప్రకటనలు విడుదల చేశారు. సాబ్జి అంకిత భావంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే వారని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సాబ్జి సంతాప సభలను శని, ఆదివారాల్లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని యుటిఎఫ్ పిలుపునిచ్చింది. 24న రాష్ట్ర కేంద్రంలో సంతాపసభ నిర్వహించాలని నిర్ణయించినట్లు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేశ్వర్లు,ఎస్-ఎస్ ప్రసాద్ తెలిపారు.

ఉద్యమానికి తీరని లోటు : సిపిఎం

సాబ్జీ మృతి పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపం ప్రకటించింది. ఆయన మరణం ఉపాధ్యాయ, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని నష్టమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పిడిఎఫ్ తరపున శాసనమండలిలో ఉపాధ్యాయ, ఉద్యోగుల వాణిని వినిపించడంలో సాబ్జి దిట్ట అని తెలిపారు. అన్ని తరగతుల వర్గాల ప్రజల తరపున మండలిలో బయట పోరాడుతున్న యోధుడని పేర్కొన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఉమ్మడి రాష్ట్రంలో , రాష్ట్ర విభజన తర్వాత యుటిఎఫ్ నిర్మాణంలో ప్రముఖపాత్ర పోషించారని, రాష్ట్ర అధ్యక్షుడిగా చాలా కాలం పనిచేశారని వివరించారు. అలాంటి నాయకుడిని కారు ప్రమాదంలో కోల్పోవడం అత్యంత భాదాకరమని తెలిపారు. ఈ లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు. ఆయన సతీమణి షేక్ సుభాని, కుమార్తె ఆశ్రఫ్‌బేగం, కుమారుడు అబుల్ కలామ్ ఆజాద్ ఇతర కుటుంబ సభ్యులకు రాష్ట్ర కమిటీ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు.

చివరి ఘడియల్లోనూ : టిడిపి

సాబ్జి మృతి పట్ల టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు. చివరి ఘడియల్లో సైతం ప్రజాసేవలోనే గడిపారని వారు పేర్కొన్నారు. టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తదితరులు కూడా సంతాపం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ సంతాపం

బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తెలిపారు. శాసనమండలిలో వినిపించే ప్రజల గొంతు మూగబోయిందనిసంతాపం తెలిపారు.

సిఐటియు, ప్రజా సంఘాలు సంతాపం

సాబ్జీ మృతికి సిఐటియు రాష్ట్రకమిటీతో పాటు పలు ప్రజా సంఘాలు సంతాపం ప్రకటించాయి. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల ఉద్యమాలకు సాబ్జీ మద్దతుగా నిలబడి ప్రత్యక్షంగా వాటిల్లో పాల్గొన్నారని సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. సాబ్జి మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎఐఎడబ్ల్యుయు జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్, టీచర్స్ జెఎసి, డివైఎఫ్ఐ, ఐద్వా, జనవిజ్ఞాన వేదిక, ప్రజానాట్య మండలి, కెవిపిఎస్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం,కౌలు రైతుల సంఘం,ఆంధ్రప్రదేశ్ మత్స్యకార్మిక సంఘం,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాలు ఎపిఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, సాహితీ స్రవంతిలు సంతాపం తెలిపాయి.

ఉపాధ్యాయ ఉద్యమానికి లోటు: పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

ఉపాధ్యాయ ఉద్యమానికి ప్రత్యేకించి ప్రజాస్వామ్య శక్తులకు సాబ్జి మృతి బాధాకరమైన అంశమని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు సంతాపం తెలిపారు. సిపిఎస్ రద్దు కోసం జరిగిన అనేక పోరాటాల్లో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.. సాబ్జీ మరణం ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గానికి, విద్యారంగానికి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి తెలిపారు. ఎస్‌టియు, ఎపిటిఎఫ్, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ లు కూడా సంతాపం వ్యక్తం చేశాయి. తెలంగాణ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ ఓ ప్రకటనలో సంతాపం ప్రకటించారు. మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ సంతాపం తెలిపి, ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు .సాబ్జీ మరణం ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటని తెలంగాణ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు.

భౌతికకాయానికి మోషేన్‌రాజు నివాళి

భీమవరం ప్రభుత్వాసుపత్రిలో భౌతికకాయాన్ని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు సందర్శించి, నివాళులర్పించారు. మోషేన్‌రాజు మాట్లాడుతూ పేద ప్రజల, పలు సంఘాల గొంతుక ఎమ్మెల్సీ సాబ్జీ అని, ఆయన మృతి అత్యంత బాధాకరమని అన్నారు.

భూ హక్కుల చట్టాన్ని ఉపసంహరించాలి

- ముఖ్యమంత్రికి శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అక్టోబరు 31 నుండి అమల్లోకి వచ్చిన ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టం (ఎపి ల్యాండ్ టైటిలింగ్ చట్టం 27/ 2023) జిఒ నెంబర్ 512తో చిన్న, సన్నకారు బడుగు, బలహీన రైతులకు ముప్పు ఉందని, దీన్ని ఉపసంహరించాలని సిపిఎం కోరింది. దీనిపై న్యాయవాదులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొంది. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు శుక్రవారం లేఖ రాశారు.

‘ప్రజల స్థిరాస్తుల విషయంలో వివాదాలు ఏర్పడినప్పుడు ఆ వివాదాలను పరిష్కరించే అధికారం సివిల్ కోర్టుల పరిధి నుండి తప్పించి ప్రభుత్వం ఏర్పాటు చేసే జిల్లా స్థాయి ట్రిబ్యునల్స్‌కు అధికారాన్నివ్వడం. ట్రిబ్యునల్ ఉత్తర్వులపై నేరుగా హైకోర్టుకు మాత్రమే అప్పీలు చేసుకునే అధికారాలిచ్చారు. సామాన్యులు హైకోర్టులో పిటిషన్ వేసుకోవడమంటే చాలా డబ్బు ఖర్చు పెట్టడమే కాకుండా చాలా ప్రయాస పడాలి. ఇది దాదాపు అసాధ్యం. ఈ చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నియమించే ల్యాండ్ టైటిలింగ్ అధికారి నమోదు చేసే హక్కు రిజిస్టరులో ఒకసారి భూ హక్కుదారుడు పేరున నమోదైన తరువాత ఎవరికైనా అభ్యంతరముంటే జాయింట్ కలెక్టరు నేతృత్వంలో జిల్లా స్థాయిలో ఏర్పాటయ్యే రెవెన్యూ ట్రిబ్యునల్లోనే తేల్చుకోవాల్సి ఉంటుంది. చిన్న, సన్నకారు రైతులు రెవెన్యూ అధికారుల తప్పుల వలనే వారి భూ హక్కులను కోల్పోతూ కోర్టులు చుట్టూ తిరుగుతున్నారు. మళ్లీ ఆ అధికారులకే భూములకు శాశ్వత హక్కులను కల్పించడానికి ఈ చట్టం ద్వారా అధికారాలను కట్టబెట్టడం అదే శాశ్వతం అనడం అన్యాయం. కేవలం చిన్న, సన్నకారు రైతులు, దళిత, గిరిజన భూములను కబ్జా చేయడానికి ఈ భూ హక్కుల చట్టం అవకాశమిస్తోంది. ఈ చట్టం అమల్లోకి వస్తే ఇప్పటి వరకు భూములకు ఉన్న 30 రకాల రికార్డులు (ఉదాహరణకు పట్టాదారు పాస్ పుస్తకం, టైటిల్ డీడ్, అడంగళ్, 1బి లాంటివి) రద్దు కానున్నాయి’ అని లేఖలో పేర్కొన్నారు.

‘ఈ చట్టం అమల్లోకి వస్తే ఏ కోర్టులోనూ సివిల్ కేసులు దాఖలు చేయడానికి వీలుండదు. వీటి స్థానంలో ప్రతి జిల్లా కేంద్రంలో ఒక్కో ట్రిబ్యునల్ చొప్పున 26 ట్రిబ్యునల్స్‌లో కేసులను త్వరితగతిన పరిష్కస్తామని ప్రభుత్వం చెప్పడం ఆశ్చర్యంగా ఉంది. 563 కోర్టుల్లో చేయలేని పనిని 26 ట్రిబ్యునల్స్ ఎలా పరిష్కరిస్తాయో అర్థం కావడం లేదు. ఈ చట్టం ద్వారా కబ్జాలకు పాల్పడే వ్యక్తులకు, కార్పొరేట్లకు భూములు ధారాదత్తం చేసే అవకాశాలు కల్పిస్తున్నది. ఈ కొత్త చట్టం ప్రకారం అందుబాటులో ఉన్న కోర్టులో కేసు వేయడానికి వీలులేదని నిబంధన ఉండటం రాజ్యాంగ వ్యతిరేకం. ఈ నిబంధన వల్ల చిన్న, సన్నకారు రైతులు తమకు ఉండే కొద్దిపాటి భూముల విషయంలో వారి హక్కును నిర్ధారించుకోవడానికి అవకాశం లేక శాశ్వతంగా భూమిని కోల్పోవాల్సి ఉంటుంది. వారి భూములు భూస్వాముల చేతుల్లోకి వెళ్లిపోయే అవకాశం ఉంది. గనుక ఈ చట్టం చిన్న, సన్నకారు, దళిత, గిరిజన, పేదవర్గాలకు ప్రమాదకరం. కనుక ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి’ అని కోరారు.

ఉదారంగా సాయం చేయండి

- కేంద్రబృందాలతో సిఎం జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రానికి ఉదారంగా సహాయం చేసేలా సిఫార్సులు చేయాలని కేంద్రబృందాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కోరారు. మిచౌంగ్ తుపాను,కరువు పరిస్థితులపై కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండు అధికారుల బృందాలు శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో సిఎంను కలిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోస్తా ప్రాంతంలో విస్తృత వర్షాలకు తుపాను కారణమైందని తెలిపారు. దీనివల్ల పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఇ-క్రాపింగ్ వంటి సమర్ధవంతమైన వ్యవస్థ ఉందని, నష్టపోయిన రైతుల జాబితాలను గ్రామ సచివాలయాల్లో సోషల్ ఆడిట్ కోసం పెడతామని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ముందుగానే అప్రమత్తం కావడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించగలిందని కేంద్రబృందం సభ్యులు సిఎంతో అన్నారు. పంట నష్టం, మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టాలపై సమగ్ర నివేదిక కేంద్రానికి సమర్పిస్తామని చెప్పారు. కరువుకు సంబంధించి అనంతపురం, కర్నూలు, నంద్యాల, సత్యసాయి, చిత్తూరు, అన్నమయ్య, ఎన్టీఆర్ జిల్లాల్లో పర్యటించామని తెలిపారు.

విభజించి పాలిస్తున్న మోడీ

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శి జి.రామకృష్ణ నాయకులను వేదికపైకి ఆహ్వానించారు. ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు. కళా ప్రదర్శనలు ఇచ్చారు.

కదం తొక్కిన కర్షకులు

ఆల్ ఇండియా కిసాన్ సభ (కెఐకెఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా కర్నూలు నగరంలో వేలాది మంది రైతులతో శుక్రవారం భారీ ప్రదర్శన జరిగింది. రైతులకు సంఘీభావంగా రెడ్ షర్ట్ వలంటీర్లు ముందుభాగాన కవాతు చేశారు. కర్నూలు నగరం కొత్తబస్టాండు సమీపంలోని సుందరయ్య సర్కిల్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన శ్రీరామ్ థియేటర్, మౌర్యాఇన్, రాజ్ విహార్ సెంటర్, కిడ్స్ వరల్డ్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి సర్కిల్ మీదుగా పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఆల్ ఇండియా కిసాన్ సభ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజ్జూ కృష్ణన్ తదితరులు ప్రదర్శన అగ్రభాగాన నిలిచి ముందుకు నడిపించారు. ప్రదర్శన ముందు భాగాన స్వాగతం పలుకుతూ ఎపి డప్పు కళాకారుల సంఘం డబ్బుల దరువు నృత్యంతో చూపరులను ఆకట్టుకుంది. వెంకటేష్ థియేటర్ సమీపంలో యుటిఎఫ్ నాయకులు సంఘీభావాన్ని తెలుపుతూ పూల వర్షంతో ప్రదర్శనకు స్వాగతం పలికారు. ఆద్యంతం ఉత్సాహభరితంగా స్ఫూర్తిని నింపేలా ప్రదర్శన సాగింది.

ఆరోగ్యశ్రీ రూ.25 లక్షలకు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

సిహెచ్ఓలు, ఎఎన్ఎంలు ,భావసారూప్యత ఉన్న వారు పాల్గొనాలని కోరారు. 90శాతం కుటుంబాలకు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సేవలను పొందేందుకు అర్హులయ్యేందుకు వీలుగా ఏడాదికి రూ.5లక్షల ఆదాయం ఉన్న వారికి పథకాన్ని వర్తింపచేయాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు.జనవరి ఒకటవ తేది నుండి 250 రూపాయలు పెంచడం ద్వారా సామాజిక ఫించన్లను 3వేలరూపాయలుగా చెల్లించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు చెల్లుబోయిన తెలిపారు. జలజీవన్‌మిషన్ కింద ఇంటింటికీ సురక్షిత మంచినీటిని అందించేందుకు కుళాయిల ఏర్పాటు బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పజెప్పనున్నారు. ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని మారిటైమ్ బోర్డు పరిధిలోకి తీసుకొచ్చేందుకు కూడా మంత్రి మండలి గ్రీన్ సిగ్నలిచ్చింది. విశాఖలోని నాలుగు కారిడార్లలో 76.9 కిలోమీటర్ల పొడవైన లైట్ మెట్రో రైల్ డిపిఆర్‌కు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

11 పాత వైద్యకళాశాలల్లో నాలుగు కొత్త విభాగాలు:

రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే ఉన్న 11 వైద్య కళాశాలల్లో నెఫ్రాలజీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ విభాగాలు ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదముద్ర వేసింది. ప్రకాశం జిల్లా మార్కాపురంలో కూడా ఇవే సేవలందించేందుకు కూడా సంబంధిత విభాగాల ఏర్పాటుతో పాటు 287 పోస్టుల భర్తీకి కూడా మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల కొత్త మెడికల్ కాలేజీల్లో గైనిక్, పిడియాట్రిక్, అనస్తీషియా విభాగాల్లో 95 పోస్టుల భర్తీ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. విజయనగరం జిల్లా చీపురుపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి)ని 50 పడకల నుంచి 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించింది.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్‌సాబ్జీమృతికి కేబినెట్ సంతాపం:

కేబినెట్ భేటీ జరుగుతున్న సమయంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మరణించారన్న వార్త ముఖ్యమంత్రికి తెలియగానే ఆయనతో పాటు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. అనంతరం ఆయనమృతిపట్ల కేబినెట్ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించింది.

మరికొన్ని నిర్ణయాలు

.శ్రీకాకుళం, కాకినాడ, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్సర్ విభాగాల ఏర్పాటు

. డిసెంబరు21న 8వ తరగతి చదువుతున్న 4.35లక్షలమంది విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

.26నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర కింద క్రీడల నిర్వహణకు రూ.127కోట్లు మంజూరు.

.అసైన్డ్ భూములకు యాజమాన్యపు హక్కులు కల్పించేలా జిల్లా కలెక్టర్లకు అధికారాలు

రైతు ఉద్యమం మరింత విస్తరించాలి

- ఉధృతంగా స్వతంత్ర, సంయుక్త పోరాటాలు
- ఎఐకెఎస్ అధ్యక్షులు అశోక్ ధావలే పిలుపు
- కర్నూలులో ఉత్తేజంగా ప్రారంభమైన ఆలిండియా కిసాన్ సభ కౌన్సిల్ సమావేశాలు

ఎఐకెసిఎస్ సమావేశాల్లో అధ్యక్షోపన్యాసం చేస్తున్న అశోక్ ధావలే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- ఎన్ శంకరయ్యనగర్. కర్నూలు

దేశంలో రైతు ఉద్యమం మరింతగా విస్తరించాలని అఖిలభారత కిసాన్ సభ (ఎఐకెఎస్) అధ్యక్షులు అశోక్ ధావలే అన్నారు. రైతు సమస్యలపై సంఘం స్వతంత్ర, సంయుక్త ఉద్యమాలు ఉధృతం కావాలని పిలుపునిచ్చారు. బలమైన సంఘ నిర్మాణ లక్ష్యంతో పని చేయాలని కోరారు. పోరాటాల్లో కలిసొచ్చే రైతులను రాజకీయంగా మన వైపు మరల్చుకునేందుకు సమర్ధవంతమైన ప్రచారం నిర్వహించాలని, వారిలో చైతన్యం కలిగించాలని ఉద్బోధించారు. 15 నుంచి మూడు రోజులపాటు ఇక్కడ జరిగే ఎఐకెఎస్ ఆలిండియా కౌన్సిల్ (ఎఐకెసి) సమావేశాలు శుక్రవారం ఉత్తేజభరితంగా ప్రారంభమయ్యాయి. సమావేశాలు నిర్వహిస్తున్న సత్య ఇన్ రెసిడెన్సీ ప్రాంగణానికి ఇటీవల మరణించిన ఎఐకెఎస్ మాజీ నాయకులు, తమిళనాడు వామపక్ష ఉద్యమ సీనియర్ నేత ఎన్ శంకరయ్య నగర్ పేరు పెట్టారు. అశోక్ ధావలే సంఘ పతాకావిష్కరణతో కౌన్సిల్ సమావేశాలు మొదలయ్యాయి. అనంతరం ధావలే అధ్యక్షోపన్యాసం చేశారు. కేరళ త్రిసూర్‌లో ఎఐకెఎస్ ఆలిండియా కాన్ఫరెన్స్ తర్వాత ఏడాదికి కౌన్సిల్ భేటీ కర్నూలులో జరుగుతోందన్నారు. ఈ కాలంలో రైతు ఉద్యమంలో పలు చారిత్రాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని వివరించారు. 'ఏప్రిల్ 5న ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో రైతులు, కార్మికుల సంయుక్త ర్యాలీ, ఆగస్టు 24న ఢిల్లీలో రైతు, కార్మిక మహా సమ్మేళనం, నవంబర్ 26-28 తేదీల్లో అన్ని రాష్ట్ర కేంద్రాల్లో కార్మిక-కర్షక మహా ధర్నాలు రైతు ఉద్యమానికి ముఖ్యమైన మైలు రాళ్లు'గా చెప్పారు. తమిళనాడులో 1992 నుంచి 31 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా నాడు వాచాతిలో గిరిజనులపై పాశవిక దాడికి కారకులైన ప్రభుత్వ యంత్రాంగానికి మద్రాస్ హైకోర్టు శిక్షలు వేసిందని, ఈ పరిణామం న్యాయం కోసం వామపక్ష, ప్రజాసంఘాల, అణగారిన వర్గాల పోరాట చారిత్రక విజయంగా అభివర్ణించారు. అంతర్జాతీయంగా చూస్తే సామ్రాజ్యవాద దాష్టీకాలు పెరిగాయని ధావలే చెప్పారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న నరమేధంలో రెండు నెలల్లో 20 వేల మంది చనిపోయారు. వారిలో సగం మంది పిల్లలు, మహిళలుండటం విషాదకరం. అమెరికా, ఇతర పశ్చిమదేశాల మద్దతుతోనే పాలస్తీనాపై ఇజ్రాయిల్ భీకర దాడులకు దిగింది. ఇజ్రాయిల్ ఏర్పడ్డాక ఇన్ని దశాబ్దాల్లో భారత్ పాలస్తీనా వైపు నిలబడింది. ప్రస్తుత మోడీ ప్రభుత్వం అమెరికా ప్రాపకం కోసం ఇజ్రాయల్‌కు మద్దతిస్తూ తటస్తంగా ఉన్నానంటోంది. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మూడు చోట్ల బిజెపి గెలవడం ఆందోళనకరమని ధావలే అన్నారు. 'ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి ఒక పథకం ప్రకారం హిందూత్వ ఓట్లను ఏకీకరణ చేశాయి. కులాలవారీగా సోషల్ ఇంజనీరింగ్‌కు పాల్పడ్డాయి. కాంగ్రెస్ ఒంటెత్తు పోకడ, ఫలితంగా ప్రతిపక్షాల మధ్య అనైక్యత. ఓట్ల తొలగింపుల వంటి బిజెపి అధికారిక రిగ్గింగ్, మనీ-మీడియా పవర్, బిజెపి గెలుపునకు కారణం. మిజోరంలో సుదీర్ఘంగా ఎన్‌డిఎలో ఉన్న ఎంఎన్‌ఎఫ్ ఓటమి, తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు సంభవించాయి' అని విశ్లేషించారు. రాజస్థాన్‌లో రైతు ఉద్యమ ఫలితంగా సిపిఎం అభ్యర్థులు చాలా చోట్ల గణనీయమైన ఓట్లు సాధించారని అభినందించారు.

పదేళ్ల బిజెపి హయాంలో ప్రజలపై భారాలు పడ్డాయని, వ్యవసాయం సంక్షోభంలో పడిందని, రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని, అదానీ, అంబానీలకు మోడీ సర్కారు దోచిపెడుతోందని, రాజ్యాంగం, లౌకిక, ప్రజాస్వామ్యం, వ్యవస్థల విధ్వంసం, ఫెడరలిజంపై, మీడియాపై దాడులు జరుగుతున్నాయని చెప్పారు. 'చివరికి న్యాయ వ్యవస్థ సైతం వివాదాస్పదమైంది. 370 ఆర్టికల్ రద్దుకు మద్దతుగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సిగ్గుచేటు' అని ధావలే అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని, దాని మద్దతుదార్లను ఓడించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రారంభసభ వేదికపై ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్, ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా, ఆఫీస్ బేరర్లు, నాయకులు ఆశీనులయ్యారు. ఎఐకెఎస్ ఉపాధ్యక్షులు ఎం.విజయకుమార్ సంతాప తీర్మానం ప్రతిపాదించారు.

ఎఐకెఎస్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అశోక్ ధావలే

ఎఐకెఎస్ పతాకావిష్కరణ

- జాతీయ కౌన్సిల్‌లో అమరవీరులకు నివాళి

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు కర్నూలులోని శంకరయ్య నగర్ వేదికగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రారంభసూచికగా తొలుత ఎఐకెఎస్ అధ్యక్షులు అశోక్ ధావలే పతాకాన్ని ఆవిష్కరించారు. అమరవీరులకు ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశం సంతాపం తెలిపింది. సంతాప తీర్మానాన్ని కేరళ కిసాన్ సభ నాయకులు ఎం.విజయ కుమార్ ప్రవేశపెట్టారు. సంతాప సూచికంగా కౌన్సిల్ సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించింది. ఆయా రాష్ట్రాల నుంచి నాయకులు, ప్రతినిధులు అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్, ఎఐకెఎస్ జాతీయ నాయకులు హన్నన్ మొల్ల, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎంఎ.గఫూర్, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, తమిళనాడు మాజీ ఎమ్మెల్యే ఢిల్లీబాబు తదితరులు నివాళ్లర్పించిన వారిలో ఉన్నారు.

కేంద్రానికి చంద్రబాబు అబద్ధాలతో లేఖ

- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతంగా సహాయక చర్యలు చేపట్టినా.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్ధాలతో కేంద్రానికి లేఖ రాయడం తగదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. అమరావతిలోని సచివాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 22 లక్షల ఎకరాల్లో రూ.10 వేలకోట్ల నష్టం జరిగిందని, ఏ అంచనాతో కేంద్రానికి లేఖ రాస్తారని చంద్రబాబును ప్రశ్నించారు. తుపాను పరిహారం విషయంలో తప్పుపట్టడానికి అవకాశం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.

ఉద్దానం కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని తెలిపారు. 2014-19 మధ్య ముఖ్యమంత్రిగా వున్నపుడు చంద్రబాబు ఉద్దానానికి ఏం చేశారో చెప్పాలన్నారు. 2024లో చంద్రబాబుకు కుప్పంతో సహా ఒక్క సీటు కూడా రాదని విమర్శించారు. రాష్ట్రంలో బోగస్ ఓటర్లను చేర్పించే అంశంలో టిడిపి తప్పులు బహిరంగంగా కనిపిస్తున్నా.. తమపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. సిటిజన్ ఫోరమ్ పేరుతో ఒక బోగస్ ఫోరమ్‌ను పెట్టి విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

అబద్ధాలు మానుకోవాలి : నాగిరెడ్డి

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకున్నా.. ఏమీ చేయలేదని చంద్రబాబు అబద్ధాలు చెప్పడం మానుకోవాలని రాష్ట్ర అగ్రిమిషన్ వైస్ ఛైర్మన్, వైసిపి రైతు విభాగపు రాష్ట్ర అధ్యక్షులు ఎంవిఎస్ నాగిరెడ్డి అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రామాలను, అక్కడి సమస్యలను ఏనాడూ పట్టించుకోని చంద్రబాబు.. వ్యవసాయం గురించి మాట్లాడటం తగదన్నారు.

బడ్జెట్ ప్రతిపాదనలపై నిర్లక్ష్యం

- స్పందించని వివిధ ప్రభుత్వ శాఖలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రానున్న వార్షిక బడ్జెట్‌కు ప్రతిపాదనలు పంపించాలని ఆర్థికశాఖ కోరినా వివిధ ప్రభుత్వ శాఖల నుండి స్పందన కనిపించడం లేదు. ఆర్థికశాఖ పెట్టిన గడువు ముగిసినపోయినా సగం కంటే ఎక్కువ శాఖలు ప్రతిపాదనలను సమర్పించలేదని తెలిసింది. . దీంతో గడువును పొడిగించాల్సి వచ్చింది. ఇప్పటికైనా ఆయా శాఖలు స్పందించి ఈ నెల 18వ తేదీలోగా ప్రతిపాదనలు పంపించాలని ఆర్థికశాఖ మరోసారి కోరింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కసరత్తును ఆర్థికశాఖ ప్రారంభించిన సంగతి తెలిసిందే. మొత్తం ప్రక్రియను నెలాఖరులోగా పూర్తి చేయాలని భావిస్తున్న ఆర్థికశాఖ ఈ నెల 14వ తేదీలోగా బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించాలని నిర్ధేశింఇచంది. అయితే శాఖలు, అనుబంధ శాఖలు కలిపి మొత్తం 185 ఉండగా, అందులో కేవలం 87 శాఖలు మాత్రమే బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించాయి. మిగిలిన 98 శాఖలు ఇంకా వివరాలు అందించలేదని సమాచారం.

కీలక శాఖల్లోనే నిర్లిప్తత

ఇప్పటికీ బడ్జెట్ ప్రతిపాదనలు పంపించని వాటిల్లో అనేక కీలక శాఖలు ఉన్నాయి. కీలకమైన విద్యాశాఖ, ఇంధన శాఖ, పౌరసరఫరాల శాఖ,తో పాటు మరి కొన్ని సంక్షేమ శాఖలు కూడా తమ బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించకపోవడం గమనార్హం. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విభాగం, సాధారణ పరిపాలన శాఖ, గ్రామ వార్డు సచివాలయాల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విద్య, నీటిపారుదల శాఖ, పోలవరం సహా పలు నీటి పారుదల పథకాల విభాగాలు, కూడా ప్రతిపాదనలు పంపించని శాఖల్లో ఉన్నాయి. దీనివల్ల మొత్తం బడ్జెట్ ప్రక్రియ జాప్యం జరిగే పరిస్థితి నెలకొంటోందని ఆర్థికశాఖ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

- మంత్రి పినిపె విశ్వరూప్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్‌ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని రకాల చర్యలూ తీసుకుంటామని రవాణాశాఖ మంత్రి పినిపె విశ్వరూప్ అన్నారు. శుక్రవారం విజయవాడలోని ఆర్‌టిసి ప్రధాన కార్యాలయంలో ఉద్యోగుల సమస్యలపై మంత్రి వినతిపత్రాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా 15 మంది ఉద్యోగుల నుంచి వినతిపత్రాలను తీసుకుని ఉద్యోగుల సమస్యలకు సంబంధించిన అంశాలపై ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుతో చర్చించారు. ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని అన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు వర్థంతి

ఎపిఎస్‌ఆర్‌టిసి ప్రధాన కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్థంతిని ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కెఎస్ బ్రహ్మానందరెడ్డి, కోటేశ్వరరావు, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలోకి టిడిపి నేతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో చిత్తూరు జిల్లాకు చెందిన టిడిపి నాయకులు ఆర్‌వి సుభాష్ చంద్రబోష్ వైసిపిలో చేరారు. శుక్రవారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో పలమనేరుకు చెందిన సుభాష్ చంద్రబోస్‌ను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో పలమనేరు నియోజకవర్గం నుంచి సుభాష్ చంద్రబోస్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్సీ భరత్, పలమనేరు ఎమ్మెల్యే వెంకట్ గౌడ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పెంపులో దగా : అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పెన్షన్ల పెంపు పేరుతో వృద్ధులు, వితంతువులు, వికలాంగుల్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దగా చేయడం తప్ప సాధించిందేమీ లేదని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు. పెన్షన్ రూ.3 వేల హామీపై మడమ తిప్పి ఒక్కో పెన్షన్ దారుడికి దాదాపు రూ.32 వేల వరకు జగన్ ఎగనామం పెట్టారని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక ఏటా రూ.250 చొప్పున పెంపు అంటూ హామీపై మడమ తిప్పారని విమర్శించారు.

వైసిపి పాలనలో మహిళలపై 1.48 లక్షల నేరాలు : అనురాధ

వైసిపి 55 నెలల పాలనలో మహిళలపై 1.48 లక్షల నేరాలు జరిగితే ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుందని టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ప్రశ్నించారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మహిళలపై పెరిగిన అత్యాచారాలపై ముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రి ఎప్పుడైనా సమీక్ష నిర్వహించారా? అని ప్రశ్నించారు. ఎస్‌సి, ఎస్‌టి మహిళలపై 223 అత్యాచారాలు జరిగినా.. చర్యలు తీసుకోలేదని కేంద్రానికి సాంఘిక సంక్షేమ శాఖ నివేదిక ఇవ్వటం సిగ్గుచేటని విమర్శించారు.

మద్దాలికి వైసిపి నుంచి టికెట్ ఇవ్వాలి

- గుంటూరులో ఆర్యవైశ్యుల రాస్తరోకో

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వచ్చే ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరికి వైసిపి నుంచి పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ ఆర్యవైశ్య సంఘం నాయకులు శుక్రవారం స్థానిక హిందూ కళాశాల జంక్షన్‌లో రాస్తారోకో చేశారు. పొట్టిశ్రీరాములు విగ్రహం ఎదుట వారు నిరసన తెలిపారు. టిడిపి నుంచి వైసిపిలోకి చేర్చుకుని ఎన్నికలు రాగానే టికెట్ నిరాకరించడం తగదన్నారు. మద్దాలి గిరి స్థానంలో మంత్రి విడదల రజనీకి ఇన్‌ఛార్జిగా ప్రకటించడాన్ని వారు తప్పుపట్టారు. ఆర్యవైశ్యులకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వకపోతే ఎన్నికల్లో వైసిపి నష్టపోతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు టిఎల్‌వి వీరాంజనేయులు, ఆత్మకూరి నాగేశ్వరరావు, దేవరశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఇదే సమయంలో పొట్టిశ్రీరాములు విగ్రహానికి నివాళి అర్పించేందుకు వచ్చిన టిడిపికి చెందిన ఆర్యవైశ్య నాయకులు మద్దాలి గిరి అనుచరులపై మండిపడ్డారు. పొట్టిశ్రీరాములు వర్ధంతి రోజు ఇలాంటి నిరసనలేంటీ, అన్నింటిని రాజకీయాలకు వాడుకుంటారా? అని టిడిపి నాయకుడు ఈరంటి వరప్రసాద్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగనన్న భూరక్ష పథకం ఓ బోగస్

- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

ప్రజాశక్తి - నగరి (చిత్తూరు జిల్లా)

'జగనన్న భూరక్ష పథకం ఓ బోగస్' అని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ఎద్దేవా చేశారు. చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గ పరిధిలోని ఐనంబాకం గ్రామంలో తన భూమికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకం, సర్వే సిబ్బంది నాటిన రాళ్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడారు. "జగనన్న భూరక్ష పథకం కింద పట్టాదారు పాసుపుస్తకాలు ముద్రించి... ముఖ్యమంత్రి బొమ్మ వేసి ఇదే మీ పాసు పుస్తకం అని రైతులకు ఇస్తున్నారు. ఈ పాసుపుస్తకం నేల చూసుకోవడానికి పనికి రాదు. అధికారులు ఇచ్చిన నియమాల మేరకు... బ్యాంకు రుణం తీసుకునే సందర్భంలోగానీ, భూమి రిజిస్ట్రేషన్ చేసే సందర్భంలోగానీ, భూమి యజమాని హక్కు పత్రం, పట్టాదారు పాసుపుస్తకం అధికారికి చూపించనవసరం లేదట. అంటే ఇది బోగస్ పత్రం. దేనికీ పనికి రాదు. నాలుక గీసుకునే దానికి కూడా పనికి రాదు. జగన్ బొమ్మ ముద్రించి కొన్ని రూ.వందల కోట్లు ఖర్చు చేశారు' అని మండిపడ్డారు. ఈ పథకమే రాబోయే ఎన్నికల్లో జగన్‌ను ఓడించబోతోందని నారాయణ అన్నారు.

రీసర్వేలో తప్పులు సరిదిద్దేదెవరు?

- ఉమ్మడి ల్యాండ్ పార్శిల్ సమస్య తీరేదెన్నడు?
- ఇబ్బందులు పడుతున్న భూ యజమానులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భూముల రీసర్వే ప్రక్రియలో దొర్లే తప్పులను స్థానికంగా సర్వే బృందాలు సరిదిద్దలేకపోవడం రైతులకు ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా భూముల విస్తీర్ణానికి సంబంధించి ఉమ్మడి భూ కమతాలకు కలిపి ఒకే ల్యాండ్ పార్శిల్ మ్యాపింగ్ (ఎల్‌పిఎమ్) నెంబరు కేటాయిస్తుండటంతో భూ యజమానులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి, ఆస్తులు పంపకాలు జరిగినా నలుగురుకు సంబంధించి పంపకాలకు అనుగుణంగా వేర్వేరుగా ఎల్‌పిఎమ్‌లు విడగొట్టాల్సి ఉండగా, అందరూ అందుబాటులో లేరనే కారణంతో సర్వే నెంబరు మొత్తానికి కలిపి ఒకే ఎల్‌పిఎమ్ నెంబర్‌ను కేటాయిస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. దీంతో మిగిలిన సభ్యులు వారి వాటా కుటుంబ అవసరాలకు అమ్ముకోవాలన్నా, బ్యాంకుల్లో రుణాలు తీసుకోవాలన్నా ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. ఇటీవల కాలంలో భూములు అత్యధిక శాతం విదేశాల్లో ఉండే ఎన్‌ఆర్‌ఐలు

కొనుగోలు చేస్తున్నారు. భూముల రీసర్వే సమయంలో ఎన్‌ఆర్‌ఐలు అందుబాటులో ఉండకపోవడంతో ఆయా భూములకు సంబంధించిన విస్తీర్ణం కొలతల్లో తేడాలు వచ్చినా పట్టించుకునేవారు లేరు. ఎవరి భూమి విస్తీర్ణానికి సంబంధించి ఉమ్మడి ఎల్‌పిఎమ్ స్థానంలో వేర్వేరుగా వ్యక్తిగతంగా ఎల్‌పిఎమ్ కేటాయించాలని ప్రభుత్వానికి రైతులు విజ్ఞప్తి చేస్తున్నా ఫలితం కానరావడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సహజ సిద్ధంగా భూములు కొలతలు వేసే సందర్భంలో 5 శాతంలోపు విస్తీర్ణం తగ్గడం అనేది సహజమే అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో విస్తీర్ణం శాతం 5 నుంచి 20 శాతం వరకు తగ్గుతోందని, అటువంటి పరిస్థితుల్లో సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. వారసత్వంగా వచ్చిన భూముల కొలతల్లో విస్తీర్ణం ఎక్కువగా తగ్గుతోందని రైతులు చెబుతున్నారు. కొత్తగా మంజూరు చేస్తున్న పట్టాదారు పాస్ పుస్తకాల్లో కూడా అక్కడక్కడా తప్పులు దొర్లుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి.

సాదాబైనామాలో క్రయ, విక్రయాలు చేసుకున్న రైతులకు సంబంధించి రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కొనుగోలు అని చూపుతుండటంతో తమకు ఇబ్బంది కలుగుతోందని రైతులు పేర్కొంటున్నారు. గతంలో రిజిస్టర్ అయిన సర్వే నెంబర్‌కు, రీసర్వేలో ఆర్‌ఒఆర్-1బిలో వచ్చిన సర్వే నెంబర్‌కు వ్యత్యాసం వస్తోందని పలువురు రైతులు వాపోతున్నారు. ఇటువంటి సమస్యలు పరిష్కరించాలని తహశీల్దారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పరిష్కారం దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి కాల్వలు, రహదారుల విస్తీర్ణం కోసం ప్రభుత్వం ల్యాండ్ అక్విడిజేషన్‌లో తీసుకున్న భూములకు నష్టపరిహారం చెల్లించే దానికంటే ఎక్కువ భూమి పోతోందని చిన్న, సన్నకారు రైతులు పేర్కొంటున్నారు. రైతుల ఆవేదనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని న్యాయం చేయాలని కోరుతున్నారు.

జగన్ కేసుల విచారణ మూడు నెలలకు వాయిదా

- తెలంగాణ హైకోర్టు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాజీ ఎంపి హరిరామజోగయ్య దాఖలు చేసిన పిల్‌తో కలిపి ఆంధ్రప్రదేశ్ సిఎం జగన్‌మోహన్ రెడ్డిపై తెలంగాణ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ మూడు నెలలకు వాయిదా పడింది.

జగన్ అక్రమాస్తుల కేసులపై శుక్రవారం తెలంగాణ హైకోర్టులో సిజె ధర్మాసనం విచారణ జరిపింది. దీనికి సంబంధించి హరిరామ జోగయ్య దాఖలు చేసిన పిల్‌పై విచారణ జరిగింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోపు జగన్ కేసులపై విచారణ పూర్తి చేయాలని పిటిషనర్ కోరారు. ఇప్పటికే 20 కేసుల్లో డిశ్చార్జ్ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సంబంధించి జగన్, సిబిఐకి ఇప్పటికే కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే, ప్రతివాదులకు ఇప్పటికీ నోటీసులు అందలేదు. నవంబరు ఎనిమిదిన విచారణ సందర్భంగా జగన్, సిబిఐకి నోటీసులు ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇప్పటి వరకు నోటీసులు జారీ కాకపోవడంతో మరోసారి నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశాల్లో పేర్కొంది. ప్రజాప్రతినిధుల కేసులను త్వరగా విచారించాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్న నేపథ్యంలో సుమోటో పిల్‌గా ప్రజా ప్రతినిధుల కేసులను హైకోర్టు విచారిస్తోంది. సుమోటో పిల్‌తో కలిపి జగన్ కేసుల పిటిషన్‌ను హైకోర్టు విచారించనుంది.

వాల్యూజోన్ మార్ట్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న సినీ నటుడు బాలకృష్ణ

పటాన్‌చెరులో వాల్యూజోన్ మార్ట్

- ప్రారంభించిన సినీ నటుడు బాలకృష్ణ

ప్రజాశక్తి-హైదరాబాద్

వ్యాల్యూజోన్ రిటైల్ వాణిజ్య వ్యవస్థలోనే ఒక వినూత్న విప్లవాన్ని తీసుకురానుందని ప్రముఖ నటుడు బాలకృష్ణ అన్నారు. హైదరాబాద్ నగరంలోని పటాన్‌చెరులో ఏర్పాటు చేసిన నూతన వాల్యూజోన్ హైపర్ మార్ట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఆ సంస్థకు బాలకృష్ణ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. దీనికి పి వెంకటేశ్వర్లు, ఎస్ రాజమౌళి, టి ప్రసాదరావులు ప్రధాన మెంటర్లుగా ఉన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. వ్యాల్యూజోన్ హైదరాబాద్ నగరానికే గర్వకారణమన్నారు. ఇందులో విస్తృత శ్రేణికి చెందిన నాణ్యమైన ఉత్పత్తులను లాభసాటి ధరలకు కొనుగోలు చేయవచ్చని తెలిపారు. గొప్ప షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వాల్యూజోన్ డైరెక్టర్లు సురేష్ సీర్ణ, పివిఎస్ అభినవ్, టి రాకేష్, కేశవ్ గుప్తా మాట్లాడుతూ.. వినూత్న షాపింగ్‌కు తమ సంస్థ చిరునామాగా నిలువనుందన్నారు. తమ మాల్‌లోని అసంఖ్యాకమైన బ్రాండ్లపై 40 శాతం వరకు డిస్కౌంట్లను అందిస్తున్నట్లు తెలిపారు. విభిన్నమైన ఆఫర్లు అందుబాటులో ఉంటాయన్నారు. అందుబాటు ధరల్లో వినియోగదారులు మరిన్ని వస్తువులు కొనుగోలు చేయడానికి ప్రోత్సహించేలా వాతావరణం ఉంటుందని తెలిపారు.

ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న నారా లోకేష్

మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ పెంపు : లోకేష్

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి, అచ్యుతాపురం విలేకరి

టిడిపి అధికారంలోకి వస్తే మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ పెంచుతామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ హామీ ఇచ్చారు. యవగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర 223వ రోజుకు చేరింది. శుక్రవారం అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గంలోని రాంబిల్లి, అచ్యుతాపురం మండలాల్లో సాగింది. పాదయాత్రలో భాగంగా వెదురువాడలో ఎన్‌ఎఒబి, సెజ్ బాధితులు, మత్స్యకారులు, కొప్పలవెలమ నేతలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేటకు వెళ్లి చనిపోయిన మత్స్యకార కుటుంబాలకు 31 రోజుల్లో పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. వంద రోజుల్లో భారీ ఎత్తున ఐటి కంపెనీలను తీసుకొచ్చి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఎన్‌ఎఒబి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని జగన్ హామీ ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే యువి.రమణమూర్తి రాజు ముడుపుల కోసం ఎన్‌ఎఒబి సమస్యను వాడుకుంటున్నారని ఆరోపించారు. భూమి కోల్పోయిన అందరికీ న్యాయం చేస్తామని, రెండేళ్లలోపు జెట్టీ నిర్మాణంతోపాటు మంచి ప్యాకేజీ వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఎన్‌ఎఒబి పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఎస్‌ఇజెడ్ నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ అందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.కాలుష్య నియంత్రణకు ట్రీట్మెంట్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామని, సిఎస్‌ఆర్ నిధులు ఎక్కువ శాతం నిర్వాసిత కాలనీల అభివృద్ధికి వినియోగిస్తామని పేర్కొన్నారు. పాదయాత్రలో మాజీ ఎంపి పప్పల చలపతిరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పాల్గొన్నారు.

కానిస్టేబుల్ సత్యకుమార్ కుటుంబానికి రూ.30 లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విధి నిర్వహణలో అమరుడైన ఎపిఎస్‌పి కానిస్టేబుల్ సత్యకుమార్ కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.30 లక్షలు ఎక్స్‌గ్రేసియా చెక్కును అందజేశారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో సత్యకుమార్ కుటుంబానికి డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డితో కలిసి సత్యకుమార్ సతీమణి రాజీ, కుమారుడు సంతోష్‌కుమార్‌కు రూ.30 లక్షల చెక్కును సిఎం అందజేశారు. కడప జిల్లా చెన్నూరు మండలం భకరాపేటకు చెందిన కానిస్టేబుల్ సత్యకుమార్ విధి నిర్వహణలో భాగంగా కడప, చెన్నై జాతీయ రహదారిపై బైకుపై వస్తుండగా చెట్టుకూలి అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటనను ముఖ్యమంత్రి దృష్టికి డిజిపి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించి ఎక్స్‌గ్రేసియా ప్రకటించారు. అలాగే సత్యకుమార్ కుమారుడు సంతోష్‌కుమార్‌కు డిగ్రీ చదువులు పూర్తికాగానే ఉద్యోగం ఇచ్చేలా ఉత్తర్వులు ఇవ్వాలని అధికారులకు సిఎం ఆదేశించారు.

హామీలు నెరవేర్చాలంటే వేధింపులా?

- జనసేన అధినేత పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు పొరుగు రాష్ట్రాల కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తానని ప్రతిపక్షనేతగా జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయాలని కోరిన కార్యకర్తలను వేధిస్తారా? అని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ప్రశ్నించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల ఆర్థిక ఇబ్బందులపై మానవతా ధృక్పదంతో స్పందించాల్సింది పోయి, అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు బద్దలు కొట్టి పంచనామాలు చేస్తామని చిరుద్యోగులను బెదిరించడమేమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో 52 వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో లక్ష మందికిపైగా మహిళలు కార్యకర్తలు, హెల్పర్లుగా నామమాత్రపు వేతనాలకే పనిచేస్తున్నారన్నారు. వారి నిరసన కార్యక్రమాలకు జనసేన పార్టీ మద్దతునిస్తుందన్నారు. అంగన్‌వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సంపాదకీయం

కీలుబొమ్మ

భారత ఎన్నికల సంఘం ఇక నుంచి కేంద్ర ప్రభుత్వ జేబు సంస్థగా మారిపోనుంది. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి), ఎన్నికల కమిషనర్ల (నియామకం, సేవల నిబంధనావళి, పదవీకాలం) సవరణల బిల్లును రాజ్యసభలో ఈ నెల 12న ఆమోదింపజేసుకొని మోడీ సర్కార్ తన పంతం నెగ్గించుకుంది. రాజ్యాంగ మౌలిక సూత్రావళికి, పారదర్శకతకు పాతరేసిందని ఆక్షేపిస్తూ ప్రతిపక్షాల సభ్యులు నిరసనలతో సభ నుంచి నిష్క్రమించినా బిజెపి మందబలంతో మమ అనిపించింది. సిఇసి, కమిషనర్ల నియామకానికి సంబంధించిన కమిటీని తమ గుప్పిట్లో పెట్టుకునేందుకు మోడీ సర్కార్‌లో గతంలోనే ఆర్డినెన్స్ రూపంలో దొడ్డిదారిన ప్రయత్నించగా సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసి చట్టం చేసేదాకా పాత పద్ధతినే కొనసాగించాలని నిర్దేశించింది. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాలరాసి కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంఘంగా దాని స్థాయిని కుదించివేయడం దుర్మార్గం. ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన త్రిసభ్య కమిటీయే సిఇసిని, ఇతర ఎన్నికల కమిషనర్లను ఎన్నుకోవాల్సిందంటూ గతంలో ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పునకు ఈ బిల్లు పూర్తి విరుద్ధమైనది. కానీ మోడీ సర్కార్ పార్లమెంటు సాక్షిగా బుకాయించింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే ఈ బిల్లు రూపొందించినట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అసత్యాలు వల్లెవేశారు.

ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కేంద్ర మంత్రితో కూడిన కమిటీయే ఎన్నికల కమిషనర్లను ఖరారు చేస్తుందంటూ కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రాతినిధ్యాన్ని తొలగించారు. ఆ స్థానంలో నియమించబోయే కేంద్ర మంత్రిని కూడా ప్రధానమంత్రియే ఎంపిక చేస్తారు. అప్పుడు ప్రధాని, కేంద్ర మంత్రి, ప్రతిపక్ష నేత మాత్రమే ఎంపిక కమిటీలో ఉంటారు. కమిటీ ఎంపిక చేసినవారి పట్ల ప్రతిపక్ష నేత అభ్యంతరం చెప్పినా ప్రధాని, కేంద్ర మంత్రి అభిప్రాయం మెజార్టీగా చలామణి అయ్యే సర్కార్ మెచ్చిన వ్యక్తే భారత ఎన్నికల సంఘం ప్రధాన అధికారిగా నియమితులవుతారు. కేంద్రం కనుసన్నల్లో మెలిగే అది ఆడించినట్లు ఆడే కీలుబొమ్మగా సిఇసి మారిపోయే ప్రమాదకర ఎత్తుగడ ఇది.

కేంద్రంలో అధికారంలోకి వచ్చిననాటి నుంచి మోడీ సర్కార్ రాజ్యాంగ వ్యవస్థలను, సంస్థలను నిర్వీర్యం చేస్తూ తన గుప్పిట్లో బంధిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కూడా తన పంజరంలో బంధించుకునే కుట్రను సాగిస్తోంది. భారత ఎన్నికల వ్యవస్థకు ప్రపంచంలో విశేషమైన గుర్తింపు ఉంది. పారదర్శకంగా, స్వతంత్రంగా వ్యవహరించే కేంద్ర ఎన్నికల సంఘాన్ని తాజా బిల్లు కేంద్రంలో అధికారంలో ఉండే పార్టీకి ఊడిగం చేసే సంస్థగా మారిపోతే అప్పుడు ప్రజల విశ్వాసం ఎండమావిగా మారుతుంది. స్వతంత్ర ఎన్నికల వ్యవస్థకు సమాధి కట్టేసినట్టు అవుతుంది.

ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, నిష్పాక్షికత, స్వతంత్రత ప్రశ్నార్థంగా మారిపోయినప్పుడు ఇక ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు రూ.60 వేల కోట్ల ఖర్చు చేయగా సింహభాగం బిజెపియే ఖర్చు చేసింది. 2024లో ఇది చాలా రెట్లు పెరుగుతుందని రాజకీయ నిపుణుల అంచనా. మరోవైపు కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతూ, మత విద్వేషాలతో ప్రజల మధ్య చిచ్చు రాజేస్తూ, హిందూత్వ అజెండాను నిరంకుశంగా అమల్జేస్తోంది. ఎన్నికల బాండ్ల ద్వారా దేశంలో ఎన్నికల రంగాన్ని తీవ్ర ప్రభావితం చేస్తున్న మోడీ సర్కార్ ఇప్పుడు తాజా బిల్లు ద్వారా ఏకంగా తన గుప్పిట్లో బంధించివేసింది. ప్రతిపక్షాల పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలదోస్తూ, సాధ్యంకాని రాష్ట్రాల్లో గవర్నర్ల ద్వారా తన పెత్తనం చెలాయిస్తూ ప్రజల తీర్పును అభాసుపాల్జేస్తోన్న ధోరణలు చూస్తున్నాం. ఒకే దేశం..ఒకే చట్టం..ఒకే పార్టీ, ఒకే నేత కుట్రలతో స్వతంత్ర భారతావనిని నిరంకుశత్వం దిశ వైపు నడిపించేందుకు యత్నిస్తున్న మోడీ సర్కార్ తక్షణమే కళ్లెం వేయకతప్పదు. ప్రతిపక్షాల వేదిక 'ఇండియా' ఈ దిశగా ముందడుగు వేయాలి.

మహనీయుల మాట

దేవుడు ఒక్కడే అయితే...మానవులందరూ దేవుడి బిడ్డలే అయితే...ఇన్ని మతాలెందుకు? వీటి మధ్య ఇంత హింసాకాండ ఎందుకు? ప్రతి మతస్తులూ తమ దేవుణ్ణి నమ్మితేనే మోక్షం, ఇతర దేవుళ్లను నమ్మడం దైవ ద్రోహం అని కత్తులు నూరడం ఏమిటి?

- గోరా,
ఆధునిక నాస్తికోద్యమ నిర్మాత.

కమ్యూనిస్టు ప్రణాళిక మరో ప్రచురణ

ప్రపంచంలో అత్యధికంగా ముద్రించబడిన పుస్తకాల జాబితాలో మొదటి వరుసలో బైబిల్, ఆ తర్వాతి స్థానంలో ఖురాన్ ఆ తర్వాతి స్థానంలో కార్ల్ మార్క్స్ ఎంగెల్స్ రాసిన కమ్యూనిస్టు ప్రణాళిక నిలిచాయి. మొదటి రెండూ మత విశ్వాస గ్రంథాలు, కమ్యూనిస్టు ప్రణాళిక ఒక శాస్త్రీయ సిద్ధాంతం అయినా ఇవాళ ప్రపంచం మూడింట రెండు వంతులు మత విశ్వాసం వైపు మొగ్గి పరిభ్రమిస్తుంది. అయితే ఈ వాలు అప్రతిహతంగా కొనసాగేది కాదు. ఏదో ఒకనాటికి మతవిశ్వాసాలపై శాస్త్రీయ ఆలోచన పైచెయ్యి సాధిస్తుంది. అపుడీ ప్రపంచం సజావుగా నడుస్తుంది. ఇది చిలక జోస్యాలు కాదు, బ్రహ్మంగారి కాలజ్ఞానమూ కాదు. ఇది ఆగామి భవిష్యత్ సూచిక.

ఒకప్పుడు కవులు, గాయకులూ, రాజా నీ కీర్తి ఆచంద్ర తారార్కం నిలుచుగాక, నీ పరిపాలన వెయ్యేళ్లు వర్ధిల్లుగాక, మీ వంశోద్ధారకులు యుగయుగాలు రాజ్యాలు ఏలుగాక! అని వేనోళ్ల కీర్తించిన వారే, కానీ ఆ రాజులు ఏరీ? ఆ రాజ్యాలు ఏమై పోయాయి? ఆ ప్రభువుల కోటలు ఎక్కడున్నాయి ? ఆ కిరీటాలు, భుజకీర్తులు, ఆ చంద్ర తారార్కమని నమ్మిన కీర్తులు అన్నీ కాలగర్భంలో కలిసిపోయాయి.

ఇప్పుడు కేవలం చరిత్ర పాఠాలుగా మిగిలాయి. అంతా కలిసి వెయ్యేళ్ల లోపే మానవ జీవితంతో పోల్చితే వెయ్యేళ్లు సుదీర్ఘకాలం మానవ సమాజ ప్రస్థానంతో పోలిస్తే ఇది ఒక లిప్తకాలం.

రాజరికాల్ని కూలదోసి ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాం, అబ్ తో సబ్ ఠీక్ హై అంటూ కర్రని తాటిస్తూ పెద్ద గొంతుకతో బలంగా కొత్తగా వచ్చిన కాపలాదారులు నిత్య స్తోత్ర పారాయణం చేస్తూనే ఉన్నారు. జనం కూడా అదే నిజమని నమ్ముతూ వస్తున్నారు.

కానీ ఒక బవిరిగడ్డపు తత్వవేత్త మాత్రం నాయనలారా మీరు ఆ అసత్యములు పలుకుచున్నారు. మీరు ఆధునిక వేషధారణలో ఉన్న దోపిడీదారులే అని నిర్భయంగా చాటి చెప్పాడు. రూపాలు మారవచ్చేమోకానీ మీ సహజాత దోపిడి స్వభావం మారలేదు. రాజరికం ఎలా శాశ్వతం కాకుండా పోయిందీ మీరు చెప్తున్న కుహనా ప్రజాస్వామ్యం కూడా నశించి పోవాల్సిందే. మార్పు నిరంతరాయమైనది. 'ఛేంజ్ ఈజ్ కాన్‌స్టెంట్' అని నొక్కి చెప్పాడు. మానవ సమాజ ప్రస్థానాన్ని శాస్త్రీయంగా విశ్లేషిస్తూ ప్రాణ మిత్రుడు ఎంగెల్స్‌తో కలిసి కమ్యూనిస్టు ప్రణాళికను రచించి ప్రపంచానికి అప్పగించాడు.

కార్మిక వర్గ శ్రేయోరాజ్యం ఆవిర్భవించడం అనివార్యమగు పరిణామం అందుకు శోకించతగదు అంటూ ప్రజాస్వామిక పెట్టుబడిదారీ సమాజ పత్తేదార్‌లను వెటకరించాడు. అదిగో, అందుకే ఈ పత్తేదార్‌లకు కార్ల్‌మార్క్స్ అన్నా, కమ్యూనిజం అన్నా, కార్మిక శ్రేయోరాజ్యం అన్నా కమ్యూనిస్టు ప్రణాళిక అన్నా పరమ ద్వేషం. ఈ పత్తేదార్‌లు సమాచార ప్రచార సాధనాల మీద ఉన్న తమ గుత్తాధిపత్యం ఆసరాతో ఈ పరమద్వేషాన్ని ప్రజల ద్వేషంగా చలామణీ చెయ్యడానికి 'ట్వంటీ ఫోర్ బై సెవన్ ఇంటూ త్రీ సిక్స్టీ ఫైవ్ డేస్ (24 X 7 X 365)' ఆకాశంబు నుండి ఉపగ్రహాల శిరంబు నుండి జడివానలు కురిపిస్తానే ఉన్నారు.

కానీ ఇవాళ భూతల స్వర్గాలుగా ప్రయోజితమవుతున్న అమెరికా తదితర అగ్రదేశాలే ఒక సంక్షోభం నుండి మరో సంక్షోభ సుడిగుండాల పాలబడి మునగానాం, తేలానాంగా కొట్టుమిట్టాడుతూ సామాన్య ప్రజల బతుకులను దుర్భరం చేస్తున్నాయి. అందుకే ఇవాళ మళ్ళీ ఆయా దేశాల్లో జనం ముఖ్యంగా యువతరం కార్ల్‌మార్క్స్ కమ్యూనిస్టు ప్రణాళికను అధ్యయనం చేస్తున్నారు. మన దేశం కూడా ఇవాళ అలాంటి సంధి దశలో నడుస్తున్నది. ప్రజల జీవన ప్రమాణాలు నానాటికీ దిగనాసిల్లుతుంటే ఓ గుప్పెడు మంది మాత్రం ఈ దేశంలోని 30 శాతం సంపదను తమ గుప్పెట పడుతున్నారు. జాతి సంపద అయిన ప్రకృతి వనరులను తమ ప్రైవేటు ఎస్టేట్లుగా స్వంతం చేసుకుంటున్నారు. పాలకులు 'సబ్ చంగాసీ' అంటూ ప్రజలను నమ్మించేందుకు వంచనా పూర్వక ప్రచారానికి తెరలేపారు. అందుకే మరొకసారి ప్రజలకు ముఖ్యంగా యువతరానికి కమ్యూనిస్టు ప్రణాళికను చేరువ చెయ్యాలని సాహితీ మిత్రుల పక్షాన భావించాం.

ఉమా నూతక్కి అనువాదంతో కమ్యూనిస్టు ప్రణాళికను 2023 డిసెంబరు 17 సాయంత్రం 6 గంటలకు విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరిస్తున్నాం. సుదీర్ఘకాలం శాసనసభ్యులుగా ప్రజావాణిని వినిపించిన కామ్రేడ్ పాటూరు రామయ్య, కామ్రేడ్ గుమ్మడి నర్సయ్యలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. ఉషా.యస్.డానీ, గడియారం భార్గవ కమ్యూనిస్టు ప్రణాళికను పరామర్శిస్తూ ప్రసంగిస్తారు.

సాహితీ మిత్రుల పక్షాన
- విశ్వేశ్వరరావు,
9490634849

హిందూత్వవాదుల అదుపులో విద్యా వ్యవస్థ

విశ్లేషణ



రామ్ పునియానీ

పాలక బిజెపి తన రెండు విడతల పదవీకాలం ముగిసే సమయం దగ్గర పడుతుండటంతో, వివిధ సంస్థలపై దాని ప్రభావం మరింత స్పష్టంగా కనిపిస్తున్నది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆదాయ పన్ను శాఖ అధికారులు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) ప్రతిపక్ష పార్టీలను ఇరుకున పెట్టడంలో తమ వంతు పాత్రను పోషిస్తున్నాయి. కాగా కొన్ని సందర్భాల్లో ఎన్నికల కమిషన్ పక్షపాత ధోరణిని ప్రదర్శించింది. ఇప్పుడు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి), నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి)లు కూడా అధికార బిజెపి రాజకీయ భావజాలానికి అనుగుణంగా విద్యా వ్యవస్థను, నిర్మాణాన్ని మార్చే ప్రయత్నంలో ఏ మాత్రం వెనుకంజ వేయలేదని స్పష్టమవుతున్నది.

విద్యార్థులకు హిందూ జాతీయవాద భావాలను, నైతికతను పరిచయం చేసేందుకుగాను విద్యా సంస్థలకు వరుసగా కొత్త కొత్త సర్క్యులర్లు పంపిస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థి ఉద్యమాలను అణగదొక్కాలని ప్రయత్నించినపుడు నిరసన తెలిపినందుకు దేశ వ్యతిరేకమనే ముద్ర వేసింది. జాతీయ జెండాను ఆవిష్కరించడానికి ప్రతీ విశ్వవిద్యాలయంలో ఒక పొడవాటి స్తంభాన్ని ఏర్పాటు చేయాలని మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ మాజీ మంత్రి స్మృతీ ఇరానీ ప్రతిపాదించారు.

ఇటీవల కాలంలో మరిన్ని సర్క్యులర్లను జారీ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) స్థాపకుడైన ఒక రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచారక్, దత్తాజీ దిదోల్కర్ శత జయంతి (సంవత్సర కాలంపాటు జరిగే) ఉత్సవాల్లో విద్యార్థులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని ఒక సర్క్యులర్‌లో చెప్పారు. హిందూ జాతీయవాదానికి చెందిన ఒక వ్యక్తికి సంబంధించిన ఉత్సవాలను యుజిసి ప్రోత్సహించడం సరైనదేనా? వాస్తవానికి బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వారిని లేదా భారత జాతీయవాదం కోసం నిలబడిన వారిని యుజిసి ప్రోత్సహించాలి. కానీ దిదోల్కర్ ఏనాడూ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనలేదు. అంతేగాక, స్వాతంత్ర్య భారత రాజ్యాంగంలో పొందుపరచిన విలువలకు ఏ విధంగానూ ప్రాతినిధ్యం వహించలేదు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫొటోతో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని మరొక సర్క్యులర్‌లో డిమాండ్ చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇటువంటి చర్యలు చేపడుతున్నారు. కానీ ఒక ప్రజాస్వామ్య దేశంలో అలాంటి వాటికి స్థానం ఉండదు. అది ప్రజాస్వామ్య నైతికతను, ప్రజాస్వామిక, రాజ్యాంగ విలువలను ఘోరంగా ఉల్లంఘించడమే. పూర్తిగా అధికారాన్ని దుర్వినియోగం చేయడమే అవుతుంది.

అంతే కాదు. ఏడవ తరగతి నుండి పన్నెండవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చరిత్ర పాఠ్యాంశాలలో భాగంగా రామాయణం, మహాభారతాలను బోధించాలని ఇటీవల ఒక సర్క్యులర్ జారీ అయింది. రామాయణం, మహాభారతాలను నేర్చుకోవడం వలన ఆత్మగౌరవం, దేశభక్తి, ఆత్మ సంతృప్తి పెరుగుతుందని ఎన్‌సిఇఆర్‌టి నిపుణుల బృందం చెప్తోంది.

భారతదేశ రెండు గొప్ప ఇతిహాసాలు మన పురాణాలలో భాగంగా ఉన్నాయి. వాటి రచనా కాలం నాటి సమాజం గురించి, అప్పటి నియమ నిబంధనల గురించి అద్భుతమైన విజ్ఞానాన్ని అందించగలవు. అస్పష్టమైన అవగాహన లేదా అసంపూర్ణమైన జ్ఞానంలో చిక్కుకొని పోయిన చరిత్ర కాలాల గురించి ఈ గొప్ప ఇతిహాసాలు నిశితదృష్టిని కల్గిస్తాయి.

భారతదేశానికి అవతల అంటే శ్రీలంక, థాయ్‌లాండ్, బాలి, సుమత్రా, ఇంకా ఇతర ప్రాంతాల్లో రామాయణం ప్రసిద్ధి చెందింది. ఆసక్తికరమైన విషయం ఏమంటే, రామాయణానికి అనేక వెర్షన్లు వున్నాయి. వాస్తవానికి వాల్మీకి రచించిన రామాయణం కంటే గోస్వామి తులసీదాస్ రాసిన 'అవధి ఇతిహాస రామాయణం' మరింత ప్రాచుర్యం పొందింది. ఇది 16వ శతాబ్దం నుండి ఉత్తర భారతదేశ సంస్కృతిలో భాగంగా కొనసాగుతూ వస్తోంది. వైవిధ్యంతో కూడిన మూలాలు, భౌగోళిక వ్యాప్తి నుండే రామాయణానికి అనేక వృత్తాంతాలు వచ్చాయి. కానీ హిందూ జాతీయవాదులు మాత్రం కేవలం ఒక వృత్తాంతాన్నే గొప్ప ఇతిహాసంగా ప్రోత్సహిస్తున్నారు. పౌలా రిచ్ మాన్ రచించిన 'మెనీ రామాయణ్స్ : ద డైవర్సిటీ ఆఫ్ ఏ నేరేటివ్ ఇన్ సౌత్ ఏషియా'ను 1991లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ మొదటిసారి ప్రచురించింది. ఇది శ్రీరాముని కథకు సంబంధించిన వైవిధ్యభరితమైన వృత్తాంతాలను పరిశోధిస్తుంది. ప్రసిద్ధ మేధావి ఎ.కె.రామానుజన్ రచించిన అసాధారణ వ్యాసం, '300 రామాయణాస్: ఫైవ్ ఎగ్జాంపుల్స్ అండ్ త్రీ థాట్స్ ఆన్ ట్రాన్స్‌లేషన్' 2011 వరకు ఢిల్లీ విశ్వవిద్యాలయంలో బోధనాంశంగా వుండేది. ఎబివిపి కార్యకర్తలు నిరసన వ్యక్తం చేయడంతో ఒత్తిడికి తలొగ్గిన యూనివర్సిటీ దానిని నిలిపివేసింది.

రామానుజన్ మనకు వైవిధ్యంతో కూడిన కథనాల (జైన, బౌద్ధ, మహిళల (చివరగా రంగనాయకమ్మ) రామాయణాల) గురించి చెప్తే, హిందూ జాతీయవాదులు శ్రీరాముని కథల్లోని ఒకే ఒక నిర్దిష్టమైన వృత్తాంతాన్ని ప్రామాణికంగా ముందుకు తీసుకు రావాలనుకుంటున్నారు. 'ఆదివాసీ రామాయణం' కూడా మిగిలిన వాటికి భిన్నమైన ఇతివృత్తాన్ని కలిగి ఉంది. కానీ ప్రధాన స్రవంతి మీడియా, ప్రభుత్వం దానిని మరుగు పరచాలనుకుంటున్నాయి.

అనుమానంతో రాముడు, సీతను రాజ్యం నుంచి బహిష్కరించి, అడవులకు పంపడాన్ని బి.ఆర్.అంబేద్కర్ విమర్శిస్తాడు. ద్రావిడులపైన ఉత్తర భారత ఆర్యవాదాన్ని రుద్దిన విషయంలో పెరియార్ కూడా శ్రీరాముడిని విమర్శిస్తాడు.

అదేవిధంగా మహర్షి వేద వ్యాసుడు రచించిన మహాభారతం, ఇప్పటి వరకు వున్న వాటిలో అత్యంత సుదీర్ఘమైన కావ్యం. ఇది మన గతానికి సంబంధించిన విలువైన అనుభవాలను అందిస్తుంది. చారిత్రక విజ్ఞానానికి మన ఇతిహాసాలన్నీ అవసరమైన వనరులే. కానీ వాటిని చరిత్ర పాఠ్య ప్రణాళికలోకి దిగుమతి చేయడం వలన చరిత్రకు గానీ, ఇతిహాసాలకు గానీ, పురాణాల పట్ల మనకున్న అవగాహనకు గానీ ఎలాంటి న్యాయం జరగదు. ఇది, మన గతానికి సంబంధించిన వాస్తవాలను అవగాహన చేసుకునే దానికంటే కూడా హిందూ జాతీయవాద ఎజెండాతోనే ఎక్కువగా ముడిపడి ఉంది.

> **మహర్షి వేద వ్యాసుడు రచించిన మహాభారతం, ఇప్పటి వరకు వున్న వాటిలో అత్యంత సుదీర్ఘమైన కావ్యం. ఇది మన గతానికి సంబంధించిన విలువైన అనుభవాలను అందిస్తుంది. చారిత్రక విజ్ఞానానికి మన ఇతిహాసాలన్నీ అవసరమైన వనరులే. కానీ వాటిని చరిత్ర పాఠ్య ప్రణాళికలోకి దిగుమతి చేయడం వలన చరిత్రకు గానీ, ఇతిహాసాలకు గానీ, పురాణాల పట్ల మనకున్న అవగాహనకు గానీ ఎలాంటి న్యాయం జరగదు. ఇది, మన గతానికి సంబంధించిన వాస్తవాలను అవగాహన చేసుకునే దానికంటే కూడా హిందూ జాతీయవాద ఎజెండాతోనే ఎక్కువగా ముడిపడి ఉంది.**

భారత దేశానికి బ్రిటీష్ మూలాలు ఉన్నాయి కాబట్టి 'ఇండియా' బానిసత్వాన్ని నిర్దేశిస్తుందనే సాకుతో 'ఇండియా' స్థానంలో 'భారత్'ను తీసుకు రావాల్సిన అవసరముందని ఎన్‌సిఇఆర్‌టి నిపుణుల బృందం సూచించింది. బ్రిటీష్ వారు రావడానికి చాలా కాలం ముందే వున్న ఇండియా అనే పదం యొక్క వైవిధ్యాల ఉనికిని ఉద్దేశపూర్వకంగానే అణచివేస్తున్నారు. బిసిఇ 303 నాటికి, గ్రీకు యాత్రికుడు, దౌత్యవేత్త అయిన మెగస్తనీస్ 'ఇండికా' అనే పదాన్ని ఉపయోగించాడు. భారతదేశాన్ని సూచిస్తూ సింధూ నది నుండి వచ్చిన పదాల మూలాలు ప్రారంభం నుండి వాడుకలో ఉన్నాయి. అందుకే మన రాజ్యాంగంలో "భారత్" అనే "ఇండియా" అని పేర్కొన్నాం. ఇది సరైన సూత్రీకరణ. స్వేచ్ఛకు, అందరినీ కలుపుకుపోవడానికి ప్రాధాన్యతనివ్వడంలోనే ఇండియా/భారత్ గొప్పతనం వుంది. కానీ ఇది హిందూ జాతీయవాదానికి నచ్చదు. కులం, మతం, పుట్టుక ఆధారంగా వున్న ప్రాచీన కాలపు విలువలను నేటి సమాజానికి గీటురాయిగా అందించాలనేదే వారి ఆలోచన. మనుస్మృతిలో చాలా వరకు వాటిని చూడవచ్చు. అందుకే అంబేద్కర్ మనుస్మృతికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు.

('న్యూస్ క్లిక్' సౌజన్యంతో)

హక్కుల పరిరక్షణకు పోరాటాలే శరణ్యం

సమస్య

యం.డి.షకీల బేగం

మార్కెట్‌పై ఆధిపత్యం కోసం జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలు మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన రూపకల్పనకు దారితీశాయి. అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, శాంతి, గౌరవం, రక్షణ కోసం ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం వజ్రోత్సవం జరుపు కుంటున్నది. అయినా ప్రపంచంలో ఏదో ఒక మూల ప్రతి రోజూ ఈ హక్కుల కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి.

బంగ్లాదేశ్‌లో సంవత్సర కాలంగా ప్రభుత్వ నిరంకుశత్వానికి, అప్రజాస్వామ్యానికి, పత్రికా స్వేచ్ఛను హరించడానికి, అవినీతికి, పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగాను...పారదర్శకమైన ఎన్నికల కోసం జరుగుతున్న సమ్మెల్లో పోరాటాలలో ముగ్గురు ఉద్యమకారులు, ఒక పోలీసు మరణించారు. ఐర్లాండ్‌లో దాదాపు దాని జనాభాలో ఒక శాతానికి సమానంగా తరలివచ్చిన శరణార్థులను బహిష్కరించడం గురించి, స్థానిక ప్రజలకు నివాసాల ఏర్పాటు గురించి ఏడాదిగా ఆందోళనలు జరుగుతున్నాయి. మరోపక్క ఆ శరణార్థుల ఆశ్రయాల కోసం కూడా ఆందోళనలు జరుగుతున్నాయి.

గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానవీయ దాడులకు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా అనేక చోట్ల నిరసన ప్రదర్శనలు జరిగాయి. స్వయంగా ఇజ్రాయిల్ ప్రజలే యుద్ధాన్ని ఆపాలి అంటూ తమ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పాలస్తీనా ప్రజలకు మద్దతు తెలిపారు. నెతన్యాహు ప్రభుత్వం ఈ ఆందోళనలు చేస్తున్న మహమ్మద్ బరాక్ లాంటి ఉద్యమకారులను అక్రమంగా నిర్బంధించింది. యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న పత్రికలను రద్దు చేసింది.

ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల కోసం, మనుగడ కోసం స్థానిక ప్రజల పోరాటాలు సాగుతున్న నేపథ్యంలో ఆందోళనకారులపై మానవ హక్కుల ఉద్యమకారులపై ప్రభుత్వాలు విరుచుకుని పడుతూనే వున్నాయి. ఇలా నిరంకుశంగా వ్యవహరించడంలో భారత ప్రభుత్వమూ తీసిపోలేదు. ప్రపంచ సంతోష సూచికలో 126వ (146 దేశాలకుగాను) స్థానంలోనూ, పత్రిక స్వేచ్ఛలో 161వ (180) స్థానంలోనూ, ప్రపంచ శాంతి సూచికలో 135వ (163) స్థానంలో, లింగ వివక్షతలో 135వ (146) స్థానంలో, ఆకలి సూచికలో 107వ (121) స్థానంలోనూ ఉన్నది.

ఇలా ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల కోసం, మనుగడ కోసం స్థానిక ప్రజల పోరాటాలు సాగుతున్న నేపథ్యంలో ఆందోళనకారులపై మానవ హక్కుల ఉద్యమకారులపై ప్రభుత్వాలు విరుచుకుని పడుతూనే వున్నాయి. ఇలా నిరంకుశంగా వ్యవహరించడంలో భారత ప్రభుత్వమూ తీసిపోలేదు. ప్రపంచ సంతోష సూచికలో 126వ (146 దేశాలకుగాను) స్థానంలోనూ, పత్రిక స్వేచ్ఛలో 161వ (180) స్థానంలోనూ, ప్రపంచ శాంతి సూచికలో 135వ (163) స్థానంలో, లింగ వివక్షతలో 135వ (146) స్థానంలో, ఆకలి సూచికలో 107వ (121) స్థానంలోనూ ఉన్నది.

స్వీడన్‌కు చెందిన వీ-డెమ్ సంస్థ సర్వే భారతదేశాన్ని ఎన్నికల నిరంకుశత్వం గల రాజ్యంగా వర్గీకరించింది. ఎందుకంటే ప్రజాస్వామ్యంపై అనేక కోణాల నుండి ఆంక్షలు విధించబడుతున్నాయి. కొన్ని ప్రజా సమూహాలకు వాక్ స్వాతంత్ర్యం కరువవుతున్నది. మత రాజకీయాలు, కుల రాజకీయాలు పెరుగుతున్నాయి. భిన్నాభిప్రాయంపై దాడులు జరుగుతున్నాయి.

జాతీయ హింస వ్యతిరేక ప్రచార సంస్థ (ఎన్‌సిఎటి) 2020 జూన్ 29లో ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం 2019లో రోజుకు ఐదుగురు చొప్పున 1731 పోలీస్ కస్టడీ మరణాలు సంభవించాయి. వీరంతా దుర్బలమైన వారు, దళితులు, ముస్లింలు మరియు ఆదివాసీలు. సిఎఎ, ఎన్‌ఆర్‌సి కి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమ సందర్భంలో 2020లో జాతీయ క్రైమ్ రిపోర్ట్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) ప్రకారం మతపరమైన అల్లర్లలో 62 మంది చనిపోయారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులపై ఉప చట్టంతో దేశద్రోహం కేసులు పెట్టడం, వారి నివాస ప్రాంతాలను, దుకాణాలను, ఆస్తులను బుల్డోజర్లతో ధ్వంసం చేయడం చూశాం. 2023 మే 3న మణిపూర్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘర్షణల్లో 175 మంది మరణించారు. 118 మంది గాయపడ్డారు. ఈ మారణకాండలో మైనారిటీ జాతికి చెందిన మహిళలను నగ్నంగా ఊరేగించి, బలాత్కరించి, హత్యచేశారు. 2002లో గుజరాత్‌లో జరిగిన అల్లర్లలో అధికారిక లెక్కల ప్రకారం 1044 మంది (790 మంది ముస్లింలు, 254 మంది హిందువులు) చనిపోయారు. ఈ మారణకాండలో మానవ హక్కులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించినందుకుగాను తీస్తా సెతల్వాద్ కేసులు, నిర్బంధాలు ఎదుర్కొంటున్నారు.

గిరిజనుల రక్షణ, సంక్షేమం, అభివృద్ధి కోసం గళమెత్తిన స్టాన్‌స్వామినీ అక్రమ కేసులతో ప్రభుత్వం నిర్బంధించి... జైల్లోనే ఆయన మరణానికి కారణమైంది. కులాంతర వివాహాలను ప్రోత్సహించిన ఉద్యమకారుడు గోవింద్ పన్సారే, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం చేసిన నరేంద్ర దభోల్కర్, కుల వ్యవస్థను ధిక్కరించిన గౌరీ లంకేష్‌లు నిర్దాక్షిణ్యంగా కాల్చబడ్డారు. హత్రాస్ కేసులో నిజానిజాలు బయటకు తేవడానికి ప్రయత్నించిన పాత్రికేయుడు సిద్దిఖ్ కప్పన్‌పై యు.పి ప్రభుత్వం రాజద్రోహం కేసు పెట్టడంతో రెండేళ్లు జైలు శిక్ష అనుభవించాల్సి వచ్చింది. డిజిటల్ మీడియా సంస్థ న్యూస్‌క్లిక్ పై దాడి, దాని వ్యవస్థాపక సంపాదకులు ప్రబీర్ పురకాయస్థ అరెస్టు, ఇలా అనేక నిర్బంధాల ఉదాహరణలు చూడవచ్చు. ఈ విధంగా భారతదేశంలోనే కాదు. ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల కోసం పోరాడుతున్న ఉద్యమకారులపై నిర్బంధాలను ప్రయోగించడంలో రాజ్యం ఎప్పుడూ సిద్ధంగా ఉంటున్నది. పోరాటం జరుగుతున్న ప్రాంతాలను చీకటి మయం, చేస్తూ ప్రపంచానికి ఏమీ తెలియకుండా దూరం చేసి, ఇంటర్నెట్లు, విద్యుత్తు ఆపివేసి, మీడియాని నియంత్రించి, అన్ని రకాల నిర్బంధాలను ప్రయోగిస్తున్నది. మానవ హక్కుల హననం ఏ విధంగా జరుగుతున్నదో పైఉదంతాలు తెలియజేస్తున్నాయి.

మానవ జీవితం పవిత్రమైనదని చెప్తున్నప్పటికీ...ఒక్కో మతంలో ఒక్కో రకమైన విశ్వాసాలు ఉన్నాయి. ఈ మానవ జీవితాన్ని సంపూర్ణంగా జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. ఆధునిక మానవ హక్కులు మానవతావాదంతోనే కాపాడబడతాయి. గతంలో కొందరికే ఉన్న ఓటు హక్కు, ఆస్తి హక్కు పోరాటాలతోనే అందరికీ అందాయి. యుద్ధాలలో ప్రాణాలు కోల్పోయిన వారి తల్లులు, భార్యలు, ఆడపడుచుల ఒత్తిడి, ఉద్యమాల కారణంగా శాంతి ఒప్పందాలు చేసుకోవలసి వచ్చింది. తన ఆయుధాలను అమ్ముకోవడానికి యుద్ధాలను ప్రేరేపిస్తున్న సామ్రాజ్యవాద అమెరికాను ప్రపంచం దోషిగా చూస్తున్న సమయంలో, దానికి తల వంచుతున్న దేశాలను కూడా ప్రపంచ ప్రజలు పోరాటాలతో ప్రశ్నించాలి. ఆర్థిక, రాజకీయ ఆధిపత్యాల కోసం మృగాల కంటే హీనంగా ప్రవర్తిస్తున్న వారిని వెలివేయాలి. హక్కుల సాధనకు, పరిరక్షణకు పోరాటాలే శరణ్యమని చరిత్ర చెప్తోంది మరి.

/యుటిఎఫ్, గుంటూరు/

కవిత్వం

ప్రకృతి నేర్పే పాఠాలు

వానలు వరదలు
మనిషికి కొత్తేమీ కాదు
విర్రవీగే మనిషినీ
ప్రకృతి అప్పుడప్పుడు
అదుపాజ్ఞలలో పెడుతుంది
స్వార్థం పొరలు కమ్మిన
వారికి గుణపాఠం నేర్పుతుంది
చెరువుల కబ్జాదారులకు
వరద వాతలు పెడుతుంది
భూబకాసురుల భూదందాకు
ఒక్కోసారి ఊరును వల్లకాడు చేస్తుంది
ఎక్కిన చెట్టు కొమ్మనే నరుక్కునే
మూర్ఖుడికి
వరద భీభత్సం ఒక పరాకాష్ట
అడవులు నాశనం
డ్రైనేజ్‌ల ఆక్రమణలు
విచక్షరహితంగా చెత్తాచెదారం
ఎక్కడ పడితే అక్కడ ఏసేసి
తన గొయ్యి తానే తవ్వుకునే
మేధావి మనిషే
వరదలు మనిషిని
హెచ్చరిస్తూనే ఉంటాయి
మనిషి చేస్తున్న తప్పులకు
ప్రకృతి నేర్పే పాఠాలు అవి.

- గాదిరాజు రంగరాజు
సెల్ : 8790122275

మీ వ్యాసాలు 5000 క్యారెక్టర్లు లేదా 700 పదాలు వుండాలి. పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వారం రోజులపాటు చికిత్స అనంతరం బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ ఆస్పత్రి నుంచి శుక్రవారం ఉదయం డిశ్చార్జి అయ్యారు. ఈ నెల ఏడున ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో జారిపడటంతో కెసిఆర్ ఎడమ తుంటి భాగంలో తీవ్ర గాయమవ్వడంతో తుంటి మార్పిడి శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డిశ్చార్జి అయినా ఆయన హైదరాబాద్ నందినగర్‌లోని సొంతింటికి చేరుకున్నారు. తనకు చికిత్స అందించిన డాక్టర్లు, నర్సులు సహా యశోద సిబ్బందికి కెసిఆర్ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. తన కోసం వచ్చిన అభిమానులకు అభివాదం చేశారు.

అందర్నీ రెగ్యులర్ చేయండి

- సిఎస్‌కు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

2022 డిసెంబరు 31 నాటికి తాత్కాలిక ప్రాతిపదిక పనిచేస్తున్న కంటింజెంట్, టైమ్‌స్కేల్, డైలీవేజ్, పార్ట్‌టైమ్ ఉద్యోగులందర్నీ రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్, టీచర్స్, అండ్ వర్కర్స్ జెఎసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, కో ఛైర్మన్ ఇ.విజయ్‌కుమార్‌రాజు, డి.దయామణి సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఉద్యోగికి 3లేదా, 5 సంవత్సరాలు సర్వీస్ పూర్తయిన వెంటనే రెగ్యులర్ చేసేలా నిర్దిష్ట ఉత్తర్వులివ్వాలని పేర్కొన్నారు. టైమ్‌స్కేల్, డైలీవేజ్, కంటింజెంట్ క్యాడర్ల ఉద్యోగులను రెగ్యులర్ చేసేలా నిర్దిష్ట ఉత్తర్వులు ఇవ్వాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

ఆప్కాస్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఆప్కాస్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డికి శుక్రవారం ఆప్కాస్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, అధ్యక్షులు చినబాబు, ఉపాధ్యక్షులు పి.వెంకటసుబ్బయ్యలు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, సమగ్రశిక్ష, నేషనల్‌హెల్త్ మిషన్ పథకాలు, యూనివర్శిటీలు, టిటిడిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

వామపక్షాలతో కలిసి పని చేస్తాం : గిడుగు రుద్రరాజు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వామపక్షాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ పని చేసేందుకు నిర్ణయించిందని పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ప్రకటించారు. మూడు రోజులపాటు విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా రుద్రరాజు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిపిఎం, సిపిఐతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వామపక్షాలు నిర్వహించే ఉద్యమాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ.. విశాఖలో రాహుల్ గాంధీ, అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు సంబంధించి ప్రియాంక, రాయలసీమ వెనుకబాటుతనంపై మల్లికార్జున ఖార్గేతో బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి 20 నుంచి అన్ని నియోజకవర్గాల్లో ఇంటింట కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి మేనిఫేస్టోను ప్రజలకు అందజేస్తామని పేర్కొన్నారు. సిఎం జగన్ నియంతృత్వాన్ని వదిలి మంత్రులు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి జెడీ శీలం, మస్తాన్‌వలీ, జంగా గౌతమ్, సుంకర పద్మశ్రీ, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
ఆర్‌సి.నెం.102/జె-1/2024, తేది : 14.12.2023
పని స్వభావము : 2024 సంవత్సరానికి ఎస్ఎస్‌సి మరియు ఇతర పరీక్షల కొరకు సాధారణ రోల్స్, డి-ఫారమ్స్ మరియు టి-షర్టులు ప్రింటింగ్ మరియు సరఫరా కొరకు టెండర్లను పిలవడమైనది. అంచనా విలువ : రూ.10,00,000/-, వెబ్‌సైట్ నుండి టెండర్ డాక్యుమెంట్ డౌన్లోడ్ కొరకు తేది : 16.12.2023, ఉ.10 గం. నుండి 21.12.2023, మ.12 గం. వరకు. తదుపరి వివరాలకు www.apeprocurement.gov.in సందర్శించండి. ఫోన్ నం.9177002458.
DIPR No.12059/CL/ADVT/1/1/2021-22 సం/- డైరెక్టర్, ప్రభుత్వ పరీక్షలు.

ప్రజాశక్తి లో పనిచేయుటకు ఉద్యోగులు కావలెను
ప్రజాశక్తి పత్రిక హెడ్ ఆఫీస్, కుంచనపల్లిలో పనిచేయుటకు అనువాదకులు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు, పేజీడిజైనర్లు, డి.టి.పి ఆపరేటర్లు(తెలుగు), హార్డ్‌వేర్ టెక్నీషియన్‌లు, ఆఫీస్ అటెండర్లు (male/female) కావలెను. ఇంటర్/డిగ్రి కనీసం పాస్ అయి ఉండవలెను. పత్రికలలో పని చేసిన అనుభవం కల్గినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాలకు నెం. **9494098968** ను సంప్రదించగలరు.

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality
మంగళగిరి బ్రాంచ్, రిజిష్టర్డ్ కార్యాలయం : 29/1, సర్. ఎమ్ ఎన్ కృష్ణా రావు రోడ్డు, లాల్‌భాగ్ వెస్ట్, బసవనగుడి, బెంగుళూరు-560004. CIN : L85110KA1987PLC008699
ఇ-మెయిల్ : mangalagiri@canfinhomes.com
ఫోన్:7625079244, ల్యాండ్‌లైన్ 08645-234589

స్థిరాస్తి అమ్మకపు ప్రకటన
[proviso to rule 8 (6)]
(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 8 (6) ప్రకారం, బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తి అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, మంగళగిరి** బ్రాంచ్ వారిచే **భౌతికంగా స్వాధీనత** చేసుకోబడి **తేది.23.01.2024** న **"ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే"** మరియు **"అక్కడ ఏది ఉన్నా సరే"** అనే ప్రాతిపాదికపై వేలం ద్వారా అమ్మకం జరుపబడును. కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే **శ్రీ ఆదిమూలం మాధవరావు & శ్రీమతి ఆదిమూలం రాణి పద్మావతి,** ఇంటి నెం.16-1-108, మాజేటి నాగేశ్వర రావు వీధి, సాలిపేట, షరఫ్ బజార్, గుంటూరు (జిల్లా)-522201 వార్లను **తేది.15.12.2023 నాటికి రూ.18,68,005/- (అక్షరాల పద్దెనిమిది లక్షల అరవై ఎనిమిది వేల ఐదు రూపాయలు మాత్రమే)** వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.
రిజర్వు ధర రూ.10,80,000/- (అక్షరాల పది లక్షల ఎనభై వేల మాత్రమే)
ధరావత్తు రూ.1,08,000/- (అక్షరాల ఒక లక్ష ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)
స్థిరాస్తి వివరములు
గుంటూరు జిల్లా, పెదకుర్రపాడు మండలం, జలల్‌పురం గ్రామం వద్ద గల వార్డు నెం.1, డి.నెం.61-బి, నివాసయోగ్యమైన ఇంటి నెం.1-184. **హద్దులు : తూర్పు** : బజార్ 33 అ॥ల రోడ్డు, **దక్షిణం** : సర్కార్ రోడ్డు, **పడమర** : ముక్కాల గోపి రెడ్డి గారికి చెందిన భూమి, **ఉత్తరం** : పువ్వాడ రామారావు గారికి చెందిన స్థలం.
ఋణభారములు : లేవు
అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్ : (www.canfinhomes.com) నందు ఇవ్వబడినవి.
తేది : 15.12.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : మంగళగిరి కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఇయు పొదుపు చర్యలపై భగ్గుమన్న కార్మికవర్గం

- బ్రస్సెల్స్‌లో భారీ నిరసన ప్రదర్శన

బ్రసెల్స్ : యూరోపియన్ యూనియన్ చేపట్టిన పొదుపు చర్యలపై కార్మిక వర్గం భగ్గుమంది. యూరోపియన్ యూనియన్ యూరోపియన్ ట్రేడ్ యూనియన్ కాన్ఫెడరేషన్ (ఇటియుసి) నేతృత్వంలో దాదాపు 30దేశాలకు చెందిన కార్మిక సంఘాల నేతలు, కార్యకర్తలు, రాజకీయ పార్టీల కార్యకర్తలు ఇయు రాజధాని బ్రెసెల్స్‌లో భారీ మార్చ్ నిర్వహించారు. స్టెబిలిటీ అండ్ గ్రోత్ పాక్ట్ పేరుతో ఇయుకి చెందిన 14 దేశాల బడ్జెట్లలో 4,500 కోట్ల యూరోల మేర కోత పెట్టారు. ఇయు రెండు రోజుల సదస్సు గురు, శుక్రవారాల్లో ఇక్కడ జరుగుతున్న సందర్భంగా వేలాది మంది బ్రెసెల్స్ వీధుల్లోకి వచ్చి ఇయు పొదుపు చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వీటిని తాము అనుమతించేది లేదని వారు తేల్చి చెప్పారు. ఈ ఒప్పందం ప్రకారం, జిడిపిలో 3శాతం పైగా లోటు వున్న సభ్య దేశాలు తమ బడ్జెట్ లోటును ప్రతి ఏటా జిడిపిలో కనీసం 0.5శాతం మేర తగ్గించుకోవాలని చెబుతోంది. పొదుపు చర్యలకు తిరిగి మళ్లడం వల్ల పెద్దయెత్తున ఉద్యోగాలు పోతాయని, వేతనాలు తగ్గుతాయని ఇటియుసి ప్రధాన కార్యదర్శి ఎస్తేర్ లించ్ పేర్కొన్నారు. ఇప్పటికే నిధుల కొరతను ఎదుర్కొంటున్న ప్రభుత్వ సేవలకు నిధులు తగ్గుతాయని, మరో భయంకరమైన మాంద్యంలోకి ఇయు చిక్కుకుంటుందని హెచ్చరించారు.

భార్య, పిల్లలను చంపి ఆత్మహత్య చేసుకున్న కలెక్టర్ గన్‌మెన్

- ఆర్థిక సమస్యలే కారణమా?
- ఆన్‌లైన్ గేమ్స్ ప్రాణాలు తీశాయా?

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆన్ డ్యూటీలో ఉన్న కలెక్టర్ గన్‌మెన్.. భార్య పిల్లలను చంపి తాను గన్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలం రామునిపట్ల గ్రామంలో శుక్రవారం జరిగింది. ఆర్థిక సమస్యలే కారణమని సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామునిపట్ల గ్రామానికి చెందిన ఆకుల నరేశ్ (35) సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ వద్ద గన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య చైతన్య (30), కుమారుడు రేవంత్ (6), కుమార్తె రిషిత (5) ఉన్నారు. ఆన్‌లైన్ ద్వారా సులువుగా డబ్బు సంపాదించవచ్చని నమ్మి రూ. లక్షల రూపాయలు ఆన్‌లైన్ బెట్టింగులు పెట్టి మోసపోయారు. తన వ్యవసాయ భూమి అమ్మినా అప్పులు తీరకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైయ్యారు. ఇదే విషయమై శుక్రవారం భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. అది తారాస్థాయికి చేరుకోవడంతో ఆగ్రహానికి గురైన నరేశ్ పాఠశాలకు వెళ్లి పిల్లలను ఇంటికి తీసుకువచ్చారు. ఆపై భార్య పిల్లలపై తుపాకీతో కాల్చి.. తాను ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనపై సిపి శ్వేత మీడియాతో మాట్లాడుతూ.. సర్వీస్ రివాల్వర్‌తో కుటుంబ సభ్యులను నరేశ్ కాల్చి చంపారని వెల్లడించారు. ఆయనకు అప్పులు ఉన్నట్టు ప్రాథమికంగా తెలిసిందని, ఆన్ డ్యూటీలో ఉండగానే ఈ ఘటనకు పాల్పడినట్టు తెలిపారు. నరేశ్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని, ఘటనపై కేసు దర్యాప్తు చేపట్టినట్టు వెల్లడించారు.

మహువా పిటిషన్ జనవరి 3కి జాబితా చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : టిఎంసి నేత మహువా మొయిత్రా పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు శుక్రవారం వచ్చే ఏడాది జనవరి 3కి తిరిగి జాబితా చేసింది. లోక్‌సభ నుండి తనను బహిష్కరించడాన్ని సవాలు చేస్తూ మహువా మొయిత్రా సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఉదయమే ఫైల్ వచ్చిందని, దాన్ని పరిశీలించేందుకు సమయం లేదని ధర్మాసనానికి అధ్యక్షత వహించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా పేర్కొన్నారు. తాను స్వయంగా ఫైల్‌ను పరిశీలించా లనుకుంటున్నానని తెలిపారు. మహువా తరపు న్యాయవాది ఎఎం సింఘ్వీ మౌఖిక ప్రస్తావనతో.. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా జాబితా చేయాలని సిజెఐ చంద్ర చూడ్ ఈ నెల 13న ఆదేశించారు.

ఢిల్లీలో అత్యంత కనిష్ట ఉష్ణోగ్రత

న్యూఢిల్లీ : ఢిల్లీని మంచు దుప్పటి కమ్మేసింది. శుక్రవారం ఉదయం అత్యంత కనిష్ఠంగా 4.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. లోధిరోడ్‌లో 5 డిగ్రీలు, అయానగర్‌లో 6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హర్యానాలోని హిసార్‌లో 4.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. ఢిల్లీతో పాటు పంజాబ్, ఉత్తరప్రదేశ్, బీహార్, అస్సోం, మేఘాలయ, త్రిపురలో కూడా దట్టంగా మంచు పరుచుకున్నట్లు వెల్లడించింది. ఈ వారమంతా ఇదే వాతావరణం ఉండే అవకాశం ఉందని తెలిపింది.

కోర్టు ఆవరణలోనే నిందితుడి హత్య

పాట్నా : పాట్నా కోర్టు ఆవరణలోనే హత్య కేసులో నిందితుడిని కాల్చివేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. బిజెపి మాజీ ఎమ్మెల్యే చిత్తరంజన్ సోదరుడి హత్య కేసులో సికెందర్‌పూర్‌కి చెందిన అభిషేక్ కుమార్ అలియాస్ చోటే సర్కార్ నిందితుడిగా ఉన్నాడు. నగరంలోని బవురా జైలులో ఉన్న చోటే సర్కార్‌ను పాట్నాలోని దానాపూర్ కోర్టుకు తీసుకువెళుతుండగా ఇద్దరు వ్యక్తులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపినట్లు పాట్నా వెస్ట్ ఎస్‌పి రాజేష్ కుమార్ తెలిపారు. చోటే సర్కార్ అక్కడికక్కడే మరణించాడని చెప్పారు. కాల్పులు జరిపింది ముజఫర్‌పూర్‌కు చెందిన వారని, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ప్రబీర్ పుర్కాయస్థకు మేధావుల సంఘీభావం

న్యూఢిల్లీ : ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు, సంపాదకులు ప్రబీర్ పుర్కాయస్థకు సీనియర్ జర్నలిస్టులు, రచయితలు, న్యాయవాదులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు సంఘీభావం ప్రకటించారు. పుర్కాయస్థ తాజా పుస్తకం "కీపింగ్ అప్ ది గుడ్ ఫైట్: ఫ్రమ్ ది ఎమర్జెన్సీ టు ది ప్రజెంట్ డే" పై చర్చ సందర్భంగా వారు సంఘీభావం తెలిపారు. ప్రస్తుతం హెచ్‌ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తితో కలిసి పుర్కాయస్థ జ్యుడీషియల్ కస్టడీలో వున్నారు. యుఎపిఎ కింద నమోదైన కేసులో వారిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ చర్చా కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న హిందూ గ్రూప్ ఎడిటర్ ఎన్.రామ్ మాట్లాడుతూ, ఎమర్జెన్సీ సమయంలో, ఈనాడు జరుగుతున్న దానికి పుస్తకంలో పోలిక తీసుకు రావడం చాలా ఆసక్తిదాయకమైన అంశమని వ్యాఖ్యానించారు. సంస్థలకు సంస్థలనే స్వాధీనం చేసుకుంటున్నారని తెలిపారు. పైగా మీడియా స్వేచ్ఛపై పూర్తి స్థాయిలో దాడి జరుగుతోందన్నారు. అయితే ఇంకా ప్రజలు మాట్లాడేందుకు వేదికలు వున్నాయని చెప్పారు. ఈ ఏడాది చాలా కల్లోలమైన కాలమని, ఇది హిందూత్వ నిరంకుశ ప్రభుత్వ పాలన అని ఆయన విమర్శించారు. మీడియా స్వేచ్ఛ, రాజ్యాంగంలో హామీ కల్పించిన మౌలిక మానవ హక్కులు దాడులకు గురవుతున్నాయని అన్నారు. వాటి గురించి నిరాశ చెందవద్దని, తాత్కాలిక నిరాశ తప్పదని, కానీ నిరాశాజనకంగా వుండదంటూ ఈ పుస్తకంలో పేర్కొన్న అంశాలు తనకు అత్యంత ముఖ్యమైనవిగా అనిపించాయని రామ్ చెప్పారు. సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే మాట్లాడుతూ, ఈ పుస్తకం తనకు ఆధునిక క్లాసిక్ అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన వారిలో గీతా హరిహరన్, ఇంద్రాణి మజుందర్, బెజవాడ విల్సన్ ఉన్నారు.

బిజెపి తప్పుడు ప్రచారం తేటతెల్లం

బయటపెట్టిన ఆల్ట్ న్యూస్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మైసూరు ఎస్ఎఫ్ఐ నేత విజయ్ కుమార్ ఫొటోను పార్లమెంట్ భద్రతా ఉల్లంఘన కేసులో నిందితుడు మనోరంజన్‌గా బిజెపి సోషల్ మీడియా తప్పుడు ప్రచారం చేసింది. బిజెపి ఫేక్ ప్రచారాన్ని వెబ్ పోర్టల్ ఆల్ట్ న్యూస్ బయటపెట్టింది.

పార్లమెంట్ ఘటనలో నిందితుడు సాగర్ శర్మ ఉపయోగించిన సందర్శకుల పాస్ కర్ణాటకలోని మైసూర్ బిజెపి ఎంపి ప్రతాప్ సింహ పేరుతో జారీ అయింది. దీంతో, ప్రతిపక్షాలు సింహాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో బిజెపి సోషల్ మీడియాకు చెందిన ఓన్లీ ఫ్యాక్ట్ సహ వ్యవస్థాపకుడు, విజయ్ పటేల్ ఎక్స్ (గతంలో ట్విట్టర్)లో నిందితులలో ఒకరైన మనోరంజన్ డి 'ఎస్ఎఫ్ఐ వ్యక్తి'లా కనిపిస్తున్నారంటూ పోస్టు పెట్టారు. "ఇద్దరూ ఒకేలా ఉన్నారని మీరు అనుకుంటున్నారా? నేను కొంచెం అయోమయంలో ఉన్నాను" అని అదే చిత్రాలను పంచుకుంటూ. ఆ తరువాత రెండు ట్వీట్లను డిలీట్ చేశాడని న్యూస్ పోర్టల్ తెలిపింది.

పటేల్ ట్వీట్ తరువాత ఫేస్‌బుక్ పేజీలు నిందితుడు మనోరంజన్ ఒక ఎస్ఎఫ్ఐ కార్యకర్త అని పేర్కొంటూ అదే చిత్రాన్ని ఉపయోగిస్తూ ప్రచారం చేశాయి. ఉదాహరణకు, 29,000 మంది ఫాలోవర్లతో ఉన్న మాండ్య జిల్లాకు చెందిన బిజెపి ఫేస్‌బుక్ పేజీ, 73,000 మంది ఫాలోవర్లతో బిజెపి శివమొగ్గకు సంబంధించిన ఫేస్‌బుక్ పేజీ ఈ ఫేక్ ప్రచారం చేశాయి. నిందితుడు మనోరంజన్. డి ఎస్ఎఫ్ఐ కార్యకర్త అని కూడా ఎక్స్(ట్విట్టర్)లో చాలా మంది షేర్ చేశారని ఆల్ట్ న్యూస్ తెలిపింది.

వాస్తవం వెలికితీత

'తప్పుడు సమాచారం'గా పేర్కొంటూ, లోక్‌సభ ఘటనలో ఎస్ఎఫ్ఐ మైసూరు జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ పేరును 'అనవసరంగా' బిజెపి కార్యకర్తలు వినియోగిస్తున్నారని ఎస్ఎఫ్ఐ విమర్శించింది. "సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను వ్యాప్తి చేయడం"లో పాల్గొన్న అన్ని వ్యక్తులు, సమూహాలపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. డివైఎఫ్ఐ కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ మునీర్ కూడా బిజెపి సోషల్ మీడియా చర్యను ఖండించారు. వైరల్ ఫొటోలలో ఉన్న జగదీష్ సూర్య ఫేస్‌బుక్‌లో ఒక ప్రకటనలో వైరల్ చేసిన ఫేక్ ప్రచారాన్ని ఖండించారు. లోక్‌సభ ఘటన తరువాత పోలీసులు అదుపులోకి తీసుకున్న మనోరంజన్ డికి, ఎస్ఎఫ్ఐ నేత విజయ్ కుమార్‌కు ఎక్కడా పోలికలు లేవని, ప్రచారంలో ఉన్న ఫొటో ఎస్ఎఫ్ఐ మైసూర్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్‌దని, మనోరంజన్ ది కాదని స్పష్టమైందని ఆల్ట్‌న్యూస్ తెలిపింది. ఈ విషయానికి సంబంధించి ఫిర్యాదు చేసినట్లు విజయ్‌కుమార్ తెలియజేసినట్లు పేర్కొంది.

33 నెలల్లో 23 లక్షల ఆర్‌టిఐ అభ్యర్థనలు

- 18 శాతం కంటే తక్కువే మహిళలు
- థర్డ్ జెండర్‌వి 2,200

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జనవరి 2021 నుంచి ఈ ఏడాది సెప్టెంబరు మధ్య సమాచార హక్కు చట్టం కింద 23 లక్షల దరఖాస్తులు దాఖలయ్యాయి. అందులో నాలుగు లక్షలు మాత్రమే మహిళలు దాఖలు చేసినవి. దాదాపు 2,200 మంది థర్డ్ జెండర్ దరఖాస్తు చేసుకున్నారు. ఆర్‌టిఐ కార్యకర్త కమోడోర్ లోకేష్ బాత్రా ఆర్‌టిఐ అభ్యర్థనకు ప్రతిస్పందనగా సిబ్బంది, శిక్షణ విభాగం 33 నెలల కాలానికి ఈ డేటాను విడుదల చేసింది. ఈ గణాంకాలు 'మహిళలు, థర్డ్ జెండర్ వారికి సమాచారం హక్కు గురించి అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి' అని అన్నారు. ఈ కాలంలో పురుషులు 19,05,543 ఆర్‌టిఐ అభ్యర్థనలను, మహిళలు 4,09,233 దరఖాస్తులను, 2,225 దరఖాస్తులు థర్డ్ జెండర్ దాఖలు చేయగా, 485 మంది దరఖాస్తులో లింగాన్ని పేర్కొనలేదు. మహిళలు 2021లో 1,19,000 దరఖాస్తులు, 2022లో 1,37,000కు పైగా దరఖాస్తులు చేసుకున్నారు. ప్రస్తుత సంవత్సరంలో అక్టోబరు 17 వరకు మహిళలు 1,56,000 దరఖాస్తులు దాఖలు చేశారు. ఆర్‌టిఐ దరఖాస్తులను ఫైల్ చేయడానికి ఆన్‌లైన్ పోర్టల్ దరఖాస్తుదారుని లింగాన్ని పేర్కొనాల్సి ఉంటుంది. ఈ ఏడాది జనవరిలో అత్యధిక సంఖ్యలో దరఖాస్తులు దాఖలయ్యాయి. మొత్తం 1.20 లక్షలకు పైగా అభ్యర్థనలు దాఖలయ్యాయి. 2021లో ప్రభుత్వానికి 7,39,000 దరఖాస్తులు వచ్చాయి. సెప్టెంబర్‌లో అత్యధికంగా 97,000 దరఖాస్తులు వచ్చాయి. ఆర్‌టిఐ పోర్టల్‌కు 2022లో 8,14,000 దరఖాస్తులు వచ్చాయి. జులైలో అత్యధికంగా 98,000 దరఖాస్తులు వచ్చాయి. ఈ ఏడాది అక్టోబరు 17 నాటికి దాదాపు 8 లక్షల దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి.

IKF FINANCE
ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010. ఫోన్ నం: 0866-2474644.
డిమాండ్ నోటీసు
ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, రుణగ్రహీతలు/హామీదారులు **1) షేక్ మస్తాన్ వలి, 2) మహ్మద్ ఇషాక్** అనువారు ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి పొందిన రుణాల సదుపాయాలను అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు మరియు రుణాలు **నాన్-పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పిఏ)**గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి వారి గతంలో తెలిసిన చిరునామా పై నోటీసులు జారీచేయబడినవి, కాని అవి వారికి బట్వాడా కాకుండానే వెనుదిరిగినవి అట్టి పరిస్థితుల్లో ఈ బహిరంగ ప్రకటన రూపేనా వారికి తెలియజేయబడుచున్నది.
రుణగ్రహీతల/ హామీదారుల పేరు: (1) షేక్ మస్తాన్ వలి, తండ్రి మహ్మద్ ఇషాక్, డోర్ నం.13-7-23, 6వ లైన్, గుంటూరు వారి తోట, కొత్తపేట్, గుంటూరు, ఆం.ప్ర.-522001. **(2) మహ్మద్ ఇషాక్,** డోర్ నం.13-7-23, 6వ లైన్, గుంటూరు వారి తోట, కొత్తపేట్, గుంటూరు, ఆం.ప్ర.-522001.
బకాయి మొత్తాలు (30.11.2023 నాటికి): రూ.3,12,83,210/- (రూపాయలు మూడు కోట్ల పన్నెండు లక్షల ఎనభై మూడు వేల రెండు వందల పది మాత్రమే)

నోటీసు తేది: 04.12.2023	ఎన్‌పిఏ తేది: 29.10.2020

స్వాధీనంచేసుకొను ఆస్తుల వివరాలు/ సెక్యూర్డ్ అసెట్ చిరునామా:
గుంటూరు జిల్లా, పెద్ద కాకాని సబ్-రిజిస్ట్రీ పరిధుల్లో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, ఐడిఏ ఆటోనగర్ లో ఎ.పి.ఐ.ఐ.సి లిమిటెడ్ ద్వారా ఆమోదిత అగర్తవరప్పాడు గ్రామం, బ్లాక్ నం.40, ప్లాట్ నం.21కు చెందిన డోర్ నం.196, అసెస్మెంట్ నం.2472తో 1048.54చ.గ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి భవనము మరియు ఏసిసి రూఫ్డ్ గోడౌన్ యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు:** 60అ.ల వెడల్పు రోడ్డు, 87అ.లు, **దక్షిణం:** ప్లాట్ నం.20, 110అ.ల ఆస్తి, **పడమర:** ప్లాట్ నం.2, 87అ.ల ఆస్తి, **ఉత్తరం:** ప్లాట్ నం.22ఎ& బి, 107అ.ల ఆస్తి.
నోటీసు మీకు అందే విధంగా చర్యలు తీసుకోబడుచ్చున్నవి. పై రుణగ్రహీతలు మరియు/ లేదా వారి హామీదారులును ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకొనుట జరుగుతుంది. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.
ప్రదేశం: విజయవాడ, సం/- అధీకృత అధికారి,
తేది: 15.12.2023 ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్, విజయవాడ.

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.
FORM No. I.T.C.P 17
(See rule 52 & 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No. 201 of 2018 in OA No. 469 of 2016
Canara Bank, Madhu Nagar Branch, Vijayawada
Versus
M/s Doctors Choice Foot Wear & others
To
(CD-1) M/s Doctors Choice Foot Wear, Rep. by its Prop. Sri. Vicharapu Venkata Rambabu, D No. 23-4-55, Kakarparthi Vaari Street, Satyanarayanapuram Village, Vijayawada-11.
(CD-2) Sri. Vicharapu Venkata Rambabu, D No. 23-4-55, Kakarparthi Vaari Street, Satyanarayanapuram Village, Vijayawada-11.
(CD-3) Smt. V Sita Mahalakshmi, W/o Sri. Veera Bhadra Rao, H No. 6-15, Vattigudipadu Village, Agiripalli Mandal, Krishna District-521211.
Whereas in execution of Recovery Certificate dated 25.06.2018 in **O.A. No. 469/2016** issued by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam for an amount of **Rs. 91,69,680.36 Ps (Rupees ninety one lakhs sixty nine thousand six hundred eighty and thirty six paisa only)** along with pendentallite and future interest @ 11.35% p.a. compounded with monthly rests from 18.04.2016 till realization / date of payment with the cost of Rs. 1,24,000/- (Rupees one lakh and twenty four thousand only) has become due against you, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.
You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.
SCHEDULE "A" PROPERTY:
(Property registered under Registered Sale Deed bearing Document No. 717/1987 dated 23.03.1987 under SRO Nuzvidu, belonging to 3rd Defendant i.e Smt. V Sita Mahalakshmi) A site measuring an extent of Ac. 0.75 Cents covered by R.S No. 26/2 situated at Vattigudupadu Village, Nuzvidu SRO, Vijayawada, Krishna District with the following boundaries: East: Property belongs to Simhadri Chinna Veera Raju, South: Property belongs to V Veera Badra Rao, West: Hill/Donka, North: Property belongs to V Veera Badra Rao & V Sobana Chalam.
(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 12th December 2023)
(Avasarala Anil), Recovery Officer-I
Debts Recovery Tribunal, Visakhapatnam

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
బ్రాంచి ఆఫీస్ యాక్సిస్ బ్యాంక్ లి., డోర్ నెం.22/1223/ఎ-1, 1వ అంతస్తు, జి.టి.రోడ్డు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524003.
స్వాధీనత ప్రకటన (రూల్-8(1) (స్థిరాస్తుల వివరములు)
ఇందుమూలంగా **యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (ఇంతకు పూర్వము యు.టి.ఐ బ్యాంక్ లిమిటెడ్ గా తెలిసిన)** యొక్క అధీకృత అధికారి వారి నమోదిత కార్యాలయము: "త్రిసూల్", సామర్తేశ్వర్ గుడి ఎదురుగా, లా గార్డెన్ దగ్గర, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006, ఇతర ప్రదేశములలో ఉన్న బ్రాంచీలు నందు గల **యాక్సిస్ బ్యాంక్ లి., డోర్ నెం.22/1223/ఎ-1, 1వ అంతస్తు, జి.టి.రోడ్డు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524003** వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు అందలి సెక్షన్ 13(12) తో కలిపి చదవబడే ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకుంటూ ఈ దిగువ తెలియజేసిన ఋణగ్రహీతలను బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు.
అప్లికెంట్/కో-అప్లికెంట్/హామీదారుల యొక్క పేర్లు / ఖాతా నెం.లు : శ్రీ రామకృష్ణ కొప్పాక, డి.నెం.8/235, శ్రీ రామ్‌జీ' అర్కేడ్, ఫ్లాట్ నెం.301, గుడివాడ మున్సిపాలిటీ, గుడివాడ టౌన్, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521301. **మరియు : శ్రీ రామకృష్ణ కొప్పాక,** 8/340, బ్యాంక్ కాలనీ, శాంతి నగర్, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521301. **మరియు : శ్రీ రామకృష్ణ కొప్పాక** ఫ్లాట్ నెం.301, 2వ అంతస్తు, "శ్రీ రామ్‌జీ' అర్కేడ్", ఆర్.ఎస్.నెం.192/ఎ21, వలివర్తిపాడు గ్రామం, గుడివాడ టౌన్, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521301.
అకౌంట్ నెం. : 915030039966603 & 915030039966593 డిమాండ్ నోటీసు తేదీ : 03.02.2022 స్వాధీనం నోటీసు తేదీ : 11.12.2023
బకాయి మొత్తం : రూ.33,86,408/- (అక్షరాల ముప్పై మూడు లక్షల ఎనభై ఆరు వేల నాలుగు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే) ఒప్పంద రేటుపై భవిష్యత్తు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర పరిణామాలు, నష్టాలు మొదలైనవి. వాటిపై ఆస్తులను స్వాధీనం చేసుకుని విక్రయించాలని అన్నారు.
షెడ్యూల్ ఆస్తి వివరములు : షెడ్యూల్-ఎ : కృష్ణా జిల్లా, గుడివాడ టౌన్, వలివర్తిపాడు గ్రామం యొక్క ఆర్.ఎస్.నెం.192/ఎ2 లోని మొత్తం స్థలం విస్తీర్ణం 895 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో గల 40 చ॥గ॥లు విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు** : గోకవరపు శ్యామసుందర రావు మరియు ఇ. లక్ష్మణరావు గార్ల ఆస్తి, **దక్షిణం** : శ్రీ రామ్‌జీ హైట్స్ పేరుతో ఉన్న అపార్ట్‌మెంట్, **పడమర** : 40 అ॥ల వెడల్పు గల మున్సిపల్ బజార్, **ఉత్తరం** : కందుల రామకృష్ణ గారి ఆస్తి.
షెడ్యూల్-బి : కృష్ణా జిల్లా, గుడివాడ టౌన్, వలివర్తిపాడు గ్రామం యొక్క ఆర్.ఎస్.నెం.192/ఎ2 లోని మొత్తం స్థలం విస్తీర్ణం 895 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో గల 40 చ॥గ॥లు విస్తీర్ణంలోని ప్లింత్ ఏరియా 1100 చ॥అ॥లుతో గల **"శ్రీ రామ్‌జీ' ఆర్కేడ్"** లోని రెండవ అంతస్తు నంద ఫ్లాట్ నెం.301 తో కలదు. **హద్దులు : తూర్పు** : కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.
పైన తెలియజేయబడిన నోటీసు నందు బకాయి మొత్తములను డిమాండ్ నోటీసులు స్వీకరించిన 60 దినములలోగా చెల్లింపు చేయవలసినదిగా కోరినారు. అయినప్పటికినీ సదరు నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను తిరిగి చెల్లింపులో ఋణగ్రహీతలు విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు తమకు పై చట్టం యొక్క 13(4) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8తో కలిపి చదవబడే ప్రకారం తమకు లభించిన అధికారములను వినియోగించుకుంటూ పైన చెప్పబడిన తేదీలలో సదరు ఆస్తులను స్వాధీనత చేసికొని ఉన్నారని ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋనగ్రహీతలను హెచ్చరించడమైనది. సాధారణ ప్రజానీకము మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు ఈ నోటీసు ద్వారా చేయు హెచ్చరిక ఏమనగా పైన చెప్పబడిన ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదు, అట్లు జరపబడిన ఎడల అట్టి లావాదేవీలు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, వారి యొక్క పైన చెప్పబడిన నోటీసు నందు బకాయి మొత్తములు మరియు తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు మొదలగునవి ఛార్జ్‌కి లోబడి ఉండును.
సదరు పై సర్ఫేసి 2002 చట్టం యొక్క సెక్షన్ 13 నందు సబ్-సెక్షన్ 8 లో గల నిబంధనలకు లోబడి ఋణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకొనుటకు శ్రమించు కాలపరిమితిని దయచేసి గమనించవలసినదిగా కోరడమైనది.
సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే ఈ నోటీసు ప్రచురణ తేదీకి ముందుగా ఏ సమయములోనైనా వారి బకాయి మొత్తములు మరియు ఇతర అన్ని కాస్ట్స్, ఛార్జీలు మరియు వారిచే చేయబడిన ఖర్చులుతో కలిపి చెల్లించిన ఎడల లేదా బహిరంగ వేలం లేదా కొటేషన్లు లేదా టెండర్లు బహిరంగ లేదా ప్రైవేటు వారి నుండి స్వీకరించిన, ట్రీటీ, లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయుటకు ముందుగానే పూర్తిగా చెల్లించవలెను.
1) సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే ఈ హామీ ఆస్తులు లీజు ద్వారా, అసైన్‌మెంటు లేదా విక్రయం ద్వారా బదిలీ చేయబడదు; మరియు
2) సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే లీజు లేదా అసైన్‌మెంట్ లేదా ఈ ఆస్తుల విక్రయం వంటి ఏదేని చర్యలు తీసుకొనుటకు తగినంత ముందుగానే వారి బకాయి మొత్తములు ఈ సబ్-సెక్షన్ క్రింద పూర్తిగా చెల్లించినచో వారిచే బదిలీ లేదా లీజు లేదా ఆస్తుల విక్రయం వంటి తదుపరి తీసికొనబడవు.
తేది : 15.12.2023 ప్రదేశము : నెల్లూరు సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

Encl II to NHQ/DCIVPR letter CIVPR/...

భారత ప్రభుత్వ
రక్షణ మంత్రిత్వ శాఖ
భారత నౌకాదళం
ఇండియన్ నేవీ సివిలియన్ ప్రవేశ పరీక్ష ఇన్సెట్-01/2023
ఛార్జ్‌మ్యాన్ (మందుగుండు సామగ్రి వర్క్‌షాప్), ఛార్జ్‌మ్యాన్ (ఫ్యాక్టరీ), సీనియర్ డ్రాఫ్ట్స్‌మ్యాన్ (ఎలక్ట్రికల్/మెకానికల్/కన్‌స్ట్రక్షన్/కార్టొగ్రాఫిక్/ఆయుధాలు) (పూర్వం డ్రాఫ్ట్స్‌మ్యాన్ గ్రేడ్ 2) మరియు ట్రేడ్స్‌మ్యాన్ సహచరుడు పోస్టు కొరకు నియామకం.
1. ఇండియన్ నేవీ క్రింది పోస్టుల కొరకు వెబ్‌సైట్ www.joinindiannavy.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

పోస్టు పేరు	ఖాళీల పంపిణీ (వైవిధ్యానికి లోబడి)						హారిజంటల్ రిజర్వేషన్	
	UR	SC	ST	OBC	EWS	Total	ESM	PwBDs$
గ్రూప్ 'బి(ఎన్‌జి)'								
ఛార్జ్‌మ్యాన్ (మందుగుండు సామాగ్రి వర్క్‌షాప్)	12	03	02	04	01	22	NA	01 (Others)
ఛార్జిమ్యాన్ (ఫ్యాక్టరీ)	09	03	01	05	02	20	NA	01 (OH)
సీనియర్ డ్రాఫ్ట్స్‌మ్యాన్ (ఎలక్ట్రికల్)	58	21	11	38	14	142	NA	02 (VH-01) (OH-01)
సీనియర్ డ్రాఫ్ట్స్‌మ్యాన్ (మెకానికల్)	13	04	01	06	02	26	NA	01 (OH)
సీనియర్ డ్రాఫ్ట్స్‌మ్యాన్ (కన్‌స్ట్రక్షన్)	14	04	02	07	02	29	NA	01 (OH)
సీనియర్ డ్రాఫ్ట్స్‌మ్యాన్ (కార్టొగ్రాఫిక్)	07	01	--	02	01	11	NA	–
సీనియర్ డ్రాఫ్ట్స్‌మ్యాన్ (ఆయుధాలు)	18	08	04	13	07	50	NA	02 (OH)
గ్రూప్ 'సి'								
వ్యాపారి సహచరుడు	254	101	66	127	62	610	59	32 (VH-05, HH-08, OH-07, Others-12)

2. వివరణాత్మక ప్రకటనల కొరకు దయచేసి నేవల్ వెబ్‌సైట్ www.joinindiannavy.gov.in సందర్శించండి. నౌకాదళంలో చేరండి >> పౌరులు >> చేరడానికి మార్గాలు >> INCET-01/2023
cbc-10702/11/0094/2324

మార్పుల సంక్షోభం

- వైసిపిలో అన్ని నియోజకవర్గాల్లో వేరు కుంపట్లు
- బాలినేని జోక్యం లేనందునే సహకరించని శ్రేణులు
- అధిష్టానం ఏకపక్ష నిర్ణయంతో అంతా అయోమయం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లా పార్టీ పగ్గాలు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి అప్పగిస్తున్నట్లు వైసిపి కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జరిగిన ఇన్‌ఛార్జిల మార్పుల వ్యవహారంలో ఆయనను చెప్పకుండా అధిష్టానం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంతో పార్టీలోనే పెద్ద చర్చగా మారింది. పార్టీలో సీనియర్ నేతగా ఉన్న బాలినేని చెప్పకుండా తాము కూడా సహకరించకపోతేనే నియోజకవర్గాల్లో కీలక నేతలు అంటున్నారు. అందుకే కొత్తగా నియమితులైన ఇన్‌ఛార్జిలు నియోజకవర్గాలకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. వెళ్లినా అక్కడ ఎవరు సహకరిస్తారో. ఎవరు ఇబ్బంది పెడతారోనే భయం కూడా వెంటాడుతోంది. సమన్వయ లోపం స్పష్టంగా ఉంది. పార్టీలో వర్గపోరు కూడా తీవ్రమవుతోంది. చేపట్టే మార్పులపై ముందుగా కనీసం జిల్లా నేతలతోనూ మంతనాలు జరిపిన దాఖలాల్లేవు. జిల్లాలో ముఖ్యనేతలుగా ఉన్న ఒకరిద్దరినైనా పిలిచి చర్చించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నారు. ఈ మార్పులపై బాలినేని కూడా అంతర్మథనంలో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. నియోజకవర్గాల్లో అంతర్గత సంక్షోభాలు తెరపైకి వచ్చాయి. ఇప్పటివరకూ పార్టీ కోసం పనిచేసిన వారిని పక్కనపెట్టడంపై భగ్గుమంటున్నారు. ఎన్నికల నాటికి ఇవి కొత్త సవాళ్లుగా మారతాయని విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి.

గెలుపే లక్ష్యంగా తీసుకున్న ఈ నిర్ణయాలు ఇక్కడి నేతలతో చర్చించకుండా చేయడంపై పార్టీలోనే విస్మయం కనిపిస్తోంది. పైగా మంత్రులు ఇద్దరికీ స్థాన చలనం తప్పలేదు. వాళ్లు కూడా అయిష్టంగానే వస్తున్నారు. వైపాలెం నుంచి గెలిచిన మంత్రి ఆదిమూలపు సురేష్ ఈసారికి సిట్టింగు స్థానంలోనే ఉంచాలని సిఎం జగన్‌కే మొరపెట్టుకున్నారు. సర్వేలు సానుకూలంగా లేవనే సాకుతో ఆయన్ను కొండపికి నెట్టారు. ఇప్పుడు వైపాలెంలో పార్టీ నేతలు భగ్గుమంటున్నారు. రాజీనామాలకు సిద్ధమయ్యారు. మంత్రి సురేష్ వారిని సర్దుబాటు చేస్తున్నారు. ఆయనకు కొండపి ఇష్టం లేదని సన్నిహితులు చెబుతున్నారు. ఇక కొండపిలోనూ ఇప్పటి వరకూ వర్గపోరు ఉంది. కొత్తగా మంత్రి అడుగుపెడితే జరిగే సామాజిక మార్పులు కూడా చర్చలోకి వస్తున్నాయి. నాయకత్వం ఇక్కడ వర్గాలుగా చీలింది. మంత్రి వస్తే అన్నీ సర్దుకుంటాయని చర్చ ఉన్నా బాలినేని పాత్ర కూడా కీలకంగా మారింది. ఇంకా మంత్రి సురేష్ కొండపిలో అడుగుపెట్టలేదు. సంతనూతలపాడులో ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జునను పెట్టడంపై గందరగోళ పరిస్థితి వచ్చింది. ఆయన వద్దే ఉన్న జడ్పీ ఛైర్మన్ ... పిలిచారు. మిగతా మండలాల నాయకులు ఫోన్లు చేసి కలవాలని చెప్పారు. బాలినేని చెప్పకుండా తామేమీ నిర్ణయం తీసుకోలేమని కొందరు మండల నేతలు బహిరంగంగానే చెబుతున్నారు.

బాలినేనిని కలిసి చర్చించాకే సహకారంపై నిర్ణయం ఉంటుందంటున్నారు. హఠాత్తుగా ఎమ్మెల్యే సుధాకర్‌బాబును పక్కనబెట్టి ఇన్‌ఛార్జిగా మంత్రిని వేయడంపై జీర్ణించుకోలేకపోతున్నారు. బాలినేని పాత్ర ఇక్కడా కీలకంగా మారింది. అద్దంకి విషయానికి వస్తే ఇక్కడా అదే పరిస్థితి. టిటిడి మాజీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి సన్నిహితుడుగా ఉన్న పాణెం హనిమిరెడ్డికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకూ ఇన్‌ఛార్జిగా ఉన్న చైతన్య వర్గం రగలిపోతోంది. నియోజకవర్గ ముఖ్యనేతలు, కార్యకర్తలతో సమావేశమైన సీనియర్ నేత గరటయ్య, శాప్‌ఛైర్మన్ బాచిన చైతన్యలు భవిష్యత్ వ్యూహంపై దృష్టి సారించారు. కొంతకాలం వేచిచూద్దామనే ధోరణిలో ఉన్నారు. కొత్త అభ్యర్థిని తేవడంపై పార్టీ క్యాడర్ అసంతృప్తిగా ఉంది. అయితే ఇక్కడ మార్పు ఏ పరిణామానికి దారితీస్తుందో చూడాలి. ఇదిలా ఉండగా ఇన్‌ఛార్జిగా నియమితులైన హనిమిరెడ్డి పార్టీ అగ్రనేత వైవి.సుబ్బారెడ్డితో సోమవారం నాడు ఆయన అద్దంకికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంకా కొన్ని మార్పులు, చేర్పులపై చర్చ సాగుతోంది. మార్కాపురం, దర్శి, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. దర్శిలో మాత్రం బూచేపల్లికి దాదాపుగా ఖరారైనట్లేనని పార్టీ వర్గాల్లో స్పష్టత ఉంది. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే ఎవరికి ప్రాధాన్యత ఇవ్వాలో దానిపై తర్జనభర్జన సాగుతోంది. గిద్దలూరు, కనిగిరి, కూడా కీలకంగా ఉన్నాయి. ఇక్కడ వైసిపికి బలమైన సామాజికవర్గ నేతలు గట్టిగా అభ్యర్థులను మార్చాలని పట్టుబడుతున్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లో గతంలో సామాజిక ప్రాధాన్యతల్లోనే వాళ్లకు టిక్కెట్లు ఇచ్చారు. ఇప్పుడు ఆ ప్రాధాన్యం అలాగే ఉంటుందా? లేక మార్పులు జరుగుతాయా? అనేది చూడాలి. గిద్దలూరులో టికెట్టు కోసం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కూడా దృష్టి సారించారు. మార్పు అనివార్యమైతే తనకు అవకాశం కల్పించాలని ఆయన పార్టీ నేతలను కోరుతున్నారు. వైపాలెంలోనూ బలమైన సామాజికవర్గం తిరుగుబాటు వల్లనే మంత్రిని కొండపికి మార్చారనే చర్చ నడుస్తోంది. ఇక్కడ అభ్యర్థిపై స్పష్టత రాలేకపోతున్నారు. అభ్యర్థుల ఎంపిక, మార్పులలో తన పాత్ర లేకుండా మాజీ మంత్రి బాలినేని కూడా అధిష్టానంపై అసంతృప్తిగానే ఉన్నారు. దీంతో ఆయనస్థానంపై రాజకీయంగా పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. గిద్దలూరులో పోటీచేయాలని అక్కడ బలమైన సామాజికవర్గ నేతలు బాలినేనిని అడుగుతున్నారు. ఇది కూడా చర్చలోకి వచ్చింది. జిల్లా నేతలతో చర్చించకుండా ఏకపక్షంగా అధిష్టానం తీసుకున్న మార్పుల వ్యవహారం ప్రస్తుతం పార్టీలో అంతర్గత సంక్షోభానికే దారితీసింది.

అంతర్జాతీయ స్థాయి నైపుణ్యంతో వైద్యం

జాతీయ సదస్సులో గీతం అధ్యక్షుడు శ్రీభరత్

ప్రజాశక్తి - మధురవాడ

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి అవసరమైన అంతర్జాతీయ నైపుణ్యాలను భారతీయ వైద్యులు సాధించాలని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పిలుపునిచ్చారు. శుక్రవారం సొసైటీ ఫర్ హెల్త్‌కేర్ సిమ్యులేషన్ ఆధ్వర్యంలో గీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) వైద్య కళాశాల, జిఐఎస్ఎల్ వైద్య కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయ సిమ్యులేషన్ సమావేశాలను ప్రారంభించారు. విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించడానికి మెడికల్ సిమ్యులేషన్ పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వైద్యులు దీని పై పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. గీతం వైద్య కళాశాల, ఆసుపత్రి ద్వారా నూతన వైద్య విధానాలపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సమావేశాలకు దేశం నలుమూలల నుంచి 140 మందికి పైగా వైద్యులు హాజరయ్యారు. సొసైటీ ఫర్ హెల్త్ కేర్ సిమ్యులేషన్ జాతీయ అధ్యక్షుడు, సర్జికల్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎన్.శ్రీరాంచంద్రమూర్తి, జిమ్సర్ ప్రోవైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ బి.గీతాంజలి, జిఐఎస్ఎల్ వైద్య కళాశాల డాక్టర్ గన్ని భాస్కరరావు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గన్ని సందీప్, జిమ్సర్ డీన్ డాక్టర్ ఎస్.వి.రావు, డాక్టర్ ఆర్.రమణారావు పాల్గొన్నారు. సమావేశాలలో మెడికల్ సిమ్యులేషన్ నిపుణులు డాక్టర్ మహాలక్ష్మి, డాక్టర్ రెడ్డి, డాక్టర్ ఎమ్.ఆనంద్, డాక్టర్ గరిమెళ్ళ వీరభద్ర హజారై వైద్యులకు దిశ నిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా వైద్యులకు స్థానిక మెడ్‌టెక్ జోన్‌లో వర్క్‌షాప్‌లను నిర్వహించనున్నారు.

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

(గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడింది) (నిడో) నమోదిత కార్యాలయం: టవర్ 3, 5వ అంతస్తు, వింగ్ 'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్డు, కుర్లా (పశ్చిమం), ముంబై-400 070. రీజినల్ కార్యాలయం:- 3వ మరియు 4వ అంతస్తు, శ్రీ ప్రశాంతి సాయి టవర్స్, ప్లాట్ నం.68, మున్సిపల్ నం.8-2-248, నాగార్జున హిల్స్, రోడ్డు నం.1, బంజారా హిల్స్, పంజాగుట్ట వద్ద, హైదరాబాద్ 500082

SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా దిగువ రుణగ్రహీత/లు నిడో నుండి వారి ద్వారా పొందిన రుణ సౌకర్యం యొక్క అసలు మరియు వడ్డీ తిరిగిచెల్లించుటలో విఫలం చెందినారు మరియు రుణాలను నాన్-ఫర్‌ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించడమైనది. వారిచే కంపెనీకి తెలిపిన చివరి చిరునామాలకు సెక్షన్ 13(2) ఆఫ్ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI చట్టం) క్రింద వారికి డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. ఆ డిమాండ్ నోటీసుకు అదనంగా, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా సదరు తెలియజేయబడుతుంది.
సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలు, సెక్యూరిటీలు, మిగిలిన బకాయిలు, పంపిన డిమాండ్ నోటీసు వివరాలు మరియు ఆక్కడ క్రింద దావావేసిన మొత్తం దిగువన ఇవ్వబడినాయి:

2. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారుని పేరు, చిరునామా మరియు లోను మొత్తం:
చింత వెంకట సుబ్బారావు (రుణగ్రహీత) చింత తిరుపతమ్మ (సహ రుణగ్రమీత), డో.నం.61-22-2/ఎ, గులాబి రోడ్డు, రామలింగేశ్వర నగర్, విజయవాడ అర్బన్, కృష్ణలంక, కృష్ణాజిల్లా, విజయవాడ-520013.
LAN.NO.: LVIJSTH0000008679 లోను అగ్రిమెంట్ తేది: **27/02/2015**
లోను మొత్తం: రూ.20,00,000/- (ఇరవై లక్షల రూపాయలు మాత్రమే) ఎన్‌పిఎ తేది: 4-11-2023 డిమాండ్ నోటీసు తేది: 21-11-2023 మొత్తం బకాయిలు: రూ.15,78,508.20/- (పదిహేను లక్షల డెబ్బై ఎనిమిది వేల ఐదు వందల ఎనిమిది రూపాయల ఇరవై పైసలు మాత్రమే) 21.11.2023 డిమాండ్ నోటీసు తేది నుండి తదుపరి వడ్డీతో.

సెక్యూర్డ్ అస్సెట్ వివరాలు: విజయవాడ-520013, పటమట, రామలింగేశ్వర నగర్, స్మశానాల రోడ్డు, ఆంజనేయ స్వామి గుడి వీధి, విమనం భవనం వద్ద, కొత్త మూల్యాంకనం నం.257000, మూల్యాంకనం నం.37030ఎ లో మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ బేరింగ్ డో.నం.22/2-13 పాత, ఆర్.ఎస్.నం.54/1, 55/8, తో సైట్ విస్తీర్ణం 150-0 చ.గ.లు. 125-42తో సమానం. హద్దులు : ఉత్తరం : పాసేజ్, దక్షిణం : సుంకర వన కోటేశ్వరరావు ఆస్తి, తూర్పు : 21 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర : 2 అ.లు. వెడల్పు పాసేజ్.

3. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారుని పేరు, చిరునామా మరియు లోను మొత్తం:
గంజికుంట కోదండ రామాంజనేయులు (రుణగ్రహీత) గంజికుంట శ్రీనివాసరావు (సహ రుణగ్రమీత), 3 141 బిసి కాలనీ, చౌడేశ్వరమ్మ గుడి వద్ద అల్లూరివారిపాలెం ఇక్కుర్రు గుంటూరు-522601.
LAN.NO.: LVIJSBB0000094543లోను అగ్రిమెంట్ తేది: 27/10/2022
లోను మొత్తం: రూ.35,00,000/- (ముప్పై ఐదు లక్షల రూపాయలు మాత్రమే) ఎన్‌పిఎ తేది: 4-11-2023 డిమాండ్ నోటీసు తేది: 21-11-2023 మొత్తం బకాయిలు: రూ.36,51,156.19/- (ముప్పై ఆరు లక్షల యాభై ఒక్క వేల ఒక వందా యాభై ఆరు రూపాయల పంతొమ్మిది పైసలు మాత్రమే) 21.11.2023 డిమాండ్ నోటీసు తేది నుండి తదుపరి వడ్డీతో.

సెక్యూర్డ్ అస్సెట్ వివరాలు: గుంటూరు-522501, తాడేపల్లి మండలం, గుండిమేడ గ్రామ పంచాయతీ మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ జిఆర్ ఎన్‌క్లేవ్ 1వ అంతస్తు బేరింగ్ ఫ్లాట్ నం.201 డో.నం.254 హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : మెట్లు, లిఫ్ట్ మరియు కామన్ కారిడార్.

మీరు పై రుణగ్రహీత/లు ఈ నోటీసు 60 రోజులలోపట పైన పూర్తిగా పేర్కొన్న మిగిలిన బకాయిలు తిరిగిచెల్లించుటకు పిలువడమైనది విఫలమైనయెడల పైన పేర్కొన్న సెక్యూరిటీలు అమలుచేయుటకు **SARFAESI** చట్టం క్రింద దిగువసంతకందారుడు చర్యలు తీసుకొనబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం దయచేసి గమనించవలసింది ఏమనగా మమ్మల్ని సంప్రదించకుండా పైన సూచించిన సెక్యూరిటీలు వేలం, లీజు లేదా వేరే ఇతరత్రములుగా బదిలీచేయుట నుండి నిర్బంధించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తేది: 16.12.2023
సం/-
అధీకృత అధికారి, నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు
(గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడినది)

యావజ్జీవ కారాగార శిక్ష

అనంతపురం క్రైం : ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ అనంతపురం స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి రాజ్యలక్ష్మి తీర్పు వెలువరించారు. వివరాల్లోకి వెళ్తే.. గుమ్మగట్ట మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఆరేళ్ల చిన్నారిపై గాజుల ప్రభాకర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై గుమ్మఘట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అప్పటి కళ్యాణదుర్గం డీఎస్పీ ఎం వెంకటరమణ దర్యాప్తు చేపట్టి సాక్షులను విచారించి అనంతపురం పోక్సో కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసులో అనంతపురం స్పెషల్ పోక్సో కోర్టు వారు అన్ని కోణాల్లో సమగ్ర విచారించి ప్రభాకర్ నేరం చేసినట్టు నిరూపితం కావడంతో కారాగార శిక్ష విధించడంతోపాటు రూ. ఐదు వేల జరిమాన, రూ. మూడు లక్షల పరిహారం విధిస్తూ తీర్పు వెల్లడించారు.

ఆ తండ్రికి ఎంత కష్టమొచ్చిందో..

- ముగ్గురు పిల్లలకు క్రిమిసంహారక మందు తాపి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-రాయదుర్గం

ఆ తండ్రికి ఎంత కష్టమొచ్చిందో ముక్కుపచ్చలారని ముగ్గురు కూతుళ్లకు కూల్‌డ్రింక్‌లో క్రిమిసంహారక మందు కలిపి తాగించి తాను తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం రాయదుర్గం పట్టణ శివారులోని సిద్దులకొండ సమీపంలో చోటుచేసుకుంది. ఆ నలుగురూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా చిన్నకుమార్తె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

శెట్టూరు మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన గంగాధర్‌కు గుమ్మఘట్ట మండలం పూలకుంట గ్రామానికి చెందిన గీతమ్మతో తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. అతడు బేల్దారిగా, భార్య కూలి పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకునేవారు. వీరికి గంగోత్రి(8), కావేరి(6), వైష్ణవి(3) సంతానం. కావేరి పూలకుంటలో అవ్వ వద్ద ఉంటూ 1వ తరగతి చదువుతున్నారు.

గంగాధర్ మధ్యాహ్నం పనికి వెళ్లిన భార్య వద్దకు వెళ్లి వైష్ణవిని, గొల్లపల్లి పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న గంగోత్రిని, పూలకుంట పాఠశాలలో ఉన్న కావేరిని ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని రాయదుర్గం చేరుకున్నారు. తర్వాత సిద్దులకొండ వద్దకు వెళ్లి క్రిమిసంహారక మందు కలిపిన కూల్ డ్రింక్స్‌ని వారి చేత తాగించి తానూ తాగారు. పాఠశాల నుంచి మనవరాలు ఇంటికి రాకపోవడంతో గంగాధర్ అత్త గీతమ్మకు ఫోన్ చేసి ఆరా తీశారు. దీంతో భార్య గంగాధర్‌కు ఫోన్ చేయగా సిద్దులకొండ వద్ద ఉన్నట్లు తెలపడంతో వారు అక్కడికి చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న నలుగురినీ రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అనంతపురం తరలించారు. చిన్న కుమార్తె వైష్ణవి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

జాతీయస్థాయి క్రీడలకు గిరిజన విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

67వ రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పాఠశాల క్రీడలు అండర్- 14 విభాగంలో బాలురు, బాలికల రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన గిరిజన విద్యార్థి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. మండలంలోని కొత్తగూడ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న మండంగి శేఖర్ జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక పట్ల మండలాధికారులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

రైతుభేరికి అడ్డంకులు

బిసివై పార్టీ అధ్యక్షులు రామచంద్రయాదవ్ ఇల్లు దిగ్బంధం

ప్రజాశక్తి - పుంగనూరు

'పుంగనూరులో నియంత పాలన సాగుతోందని, పెద్దిరెడ్డి రాజ్యాంగం నడుస్తోందని, పాల రైతుల కడుపు కొడుతున్నారు' అని భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్ర యాదవ్ మండిపడ్డారు. సదుం మండల కేంద్రంలో చేపట్టిన రైతుభేరి కార్యక్రమం జరగనీకుండా శుక్ర వారం రామచంద్రయాదవ్ ఇంటిని పోలీసులు దిగ్బ ంధించారు. ఎల్‌ఐసి కాలనీకి వెళ్లే రహదారులన్నీ పోలీసులు మూసివేశారు. ఆ వీధిలోకి ఎవరు వెళ్లా లన్నా అడ్రస్సు ప్రూఫ్ చూపించాలని నిర్బంధం విధించారు. రామచంద్రయాదవ్ సతీమణి శుక్రవారం గుడికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా వాహనాన్ని లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. కొంతసేపు వాగ్వివా దం తరువాత వాహనాన్ని లోనికి అనుమతించడం గమనార్హం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుభేరి కార్యక్రమానికి సిద్ధమై బయలుదేరుతుండగా ఒకటిన్నర గంట ముందు సభకు అనుమతి లేవంటూ నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజ సమన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రభుత్వ వ్యవస్థలన్నీ మంత్రి కోసమే ఉన్నాయని, పేద ప్రజల కోసం పనిచేయడం లేదని ఆరోపించారు.

AXIS BANK LIMITED

రిటైల్ లెండింగ్ & పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీసు/బ్రాంచి): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ-520002.
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-1, టిటిసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్‌సన్ రోడ్, ఏయిరోలి, నేవి ముంబయి-400 708. రిజిస్టర్డు ఆఫీసు: "త్రిశూల్", 3వ అంతస్తు, సామర్తేశ్వర్ టెంపుల్ లా గార్డెన్, ఎల్లిస్‌బ్రిడ్జి, అహమదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్)(అమెండ్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 సబ్ రూల్ (6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు బహిరంగ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/చార్జ్‌చేయబడినది, దానిని సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచేత భౌతిక స్వాధీనంచేసుకోబడినది. శ్రీ సన్నిధి త్రినాథ్ & ఇతరులు నుండి లోన్ నం. పిహెచ్ఆర్006905466727 నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బకాయిగా తదుపరి వడ్డీ& ఖర్చులతో 11.08.2022 నాటికి రూ.44,72,045/- (రూపాయలు నలభై నాలుగు లక్షల డెబ్బై రెండు వేల నలభై ఐదు మాత్రమే)ల రికవరీ కొరకు 18 జనవరి, 2024న "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. అవసరమైన వివరాల కొరకు దయచేసి, అపెండెడ్ వేలం షెడ్యూలును పరిశీలించండి:

తెలిసిన (ఏవేని ఉంటే) రుణభారాలు	నిల్
రిజర్వు ధర (రూ.లలో)	రిజర్వు ధర రూ.42,66,000/- (రూపాయలు నలభై రెండు లక్షల అరవై ఆరు వేలు మాత్రమే)
ధరావత్తు డిపాజిట్ (రూ.లలో)	ధరావత్తు: రూ.4,26,600/- (రూపాయలు నాలుగు లక్షల ఇరువై ఆరు వేల ఆరు వందలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తాలు	రూ.10,000/- (రూ. పది వేలు మాత్రమే)
ధరావత్తుతో బిడ్స్/ టెండరు సమర్పించుట కొరకు చివరి తేది, సమయం& వేదిక	17 జనవరి, 2024 వరకు, సా॥ 04:00గం.లు, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ-520002. శ్రీ సి. వరుణ్/ బి. సుధీర్‌ను పంపవలెను.
బహిరంగ ఇ-వేలం కొరకు తేది,సమయం& వేదిక	18 జనవరి, 2024న ఉ॥ 11.00గం.ల నుండి మ॥ 12.00గం.ల మధ్య, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com.వద్ద ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో, ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మొ॥నవి కలిగియున్న ఇ-వేలం టెండరు పత్రాలు, పై పేర్కొన్నట్లుగా సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ పై అందుబాటులో ఉంటాయి.

తాకట్టుపెట్టిన అస్తి వివరాలు

దిగువ పేర్కొన్నట్లుగా షెడ్యూలు ఆస్తి వివరణ:- షెడ్యూలు-ఎ: కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్ రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ ఈస్ట్, గునదాలా రిజిస్ట్రార్ పరిధిలో, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిల్లో, కామినేని నగర్, గునదాలా, మున్సిపల్ వార్డు నం.32/2, డోర్ నం.48-16-11/బి, ప్లాట్ నం.133 & 134, ఆర్.ఎస్.నం.367/5,6,376, పూర్తి ల్యాండ్ ఆర్‌సిసి నివాసిత అపార్టుమెంట్ విస్తీర్ణం 474.00చ.గ.లు లేదా 396.62చ.మీ.లుగాగల ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు:** 33అ.ల వెడల్పు మున్సిపల్ కార్పొరేషన్ రోడ్-82.0అ.లు, **దక్షిణం:** 33అ.ల వెడల్పు మున్సిపల్ కార్పొరేషన్ రోడ్-52.0అ.లు, **పడమర:** గాంధీ రెసిడెన్సీ ఆస్తి-82.0అ.లు, **ఉత్తరం:** నల్లూరుచే విక్రయించిన ఇతరుల ఆస్తి-82.0అ.లు. **షెడ్యూలు-బి:** పై షెడ్యూలు-ఎ లో పేర్కొన్న ల్యాండ్ దీని నిర్మాణ భవనం "గాంధీ హోమ్స్" గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం.101 విస్తీర్ణం 1185చ.అ.ల ఉమ్మడి ఏరియా మరియు 100చ.అ.ల పార్కింగ్ ఏరియాతో 40చ.గ.ల విడదీయలేని& సూచించని భాగం. సరిహద్దులు: **తూర్పు:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** దారి, **పడమర:** ఒపెన్ టు స్కై, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, బ్యాంకు యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ **https://www.axisbank.com/auction-retail. https://www.bankeautions.com.**వద్ద ఆన్‌లైన్‌లో నిర్వహించబడును. ఏదేని ఇతర సహాయం కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు ఉ॥ 9.30 నుండి సా॥4గం.ల వరకు కార్యాలయ పనివేళల్లో **శ్రీ సి. వరుణ్/ బి. సుధీర్ కుమార్ ను, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.30-22-79,** శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ-520002.
(మొబైల్‌నం.9346366525/888519821, ఇమెయిల్‌ఐడి:**https://www.bankeauctions.com. chokkakulavarunprajanvardha@axisbank.com.**వారిని సంప్రదించగలరు. సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) (అమెండ్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్-8 సబ్-రూల్-6 క్రింద రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీత/హామీదారుకు 30 రోజుల ప్రకటన గా కూడా ఈ ప్రకటనను పరిగణించుట జరుగుతుంది.

తేది: 15.12.2023
ప్రదేశం: విజయవాడ.
సం/- అధీకృత అధికారి,
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.

యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- తాత్కాలిక పర్మిట్ల పేరిట కూపన్లు
- తహశీల్దార్ కార్యాలయానికి ముడుపులు!

ప్రజాశక్తి-బాడంగి

పైసలిస్తే చాలు నిబంధనలు అతిక్రమించి మరీ మట్టి తవ్వుకునేందుకు పచ్చ జెండా ఊపేస్తున్నాడో అధికారి. ఆయన అండతో రాయల్టీ చెల్లించకుండా, సీనరేజీ కట్టకుండా ఎర్ర మట్టిని తవ్వేసుకుంటూ అక్రమార్కులు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. సదరు అధికారి రియల్టర్లకు కొమ్ముకాస్తూ ప్రభుత్వానికి చేరాల్సిన ఆదాయాన్ని సైతం దారి మళ్లించి తన జేబు నింపుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ విషయాన్ని ఆ శాఖ సిబ్బంది బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

బాడంగి మండల కేంద్రంలో గ్రావెల్ దందా అడ్డగోలుగా సాగుతోంది. తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న చెరువు నుంచి నిత్యం ట్రిప్పర్లతో వందల లోడ్ల గ్రావెల్ తరలిపోతోంది. జెసిబితో తవ్వి ట్రిప్పర్లు, ట్రాక్టర్లతో రాత్రీ పగలూ తేడా లేకుండా గ్రావెల్ తరలిస్తున్నారు. ప్రయివేటు లేఅవుట్లతోపాటు పలు గ్రామాలకు అమ్మేసుకుంటూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో ట్రిప్పర్ మట్టిని రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు విక్రయిస్తున్నారు. ట్రాక్టర్ మట్టి రూ.1200కు అమ్ముతున్నారు. బాడంగి మండల కేంద్రానికి సమీపంలో ఓ వ్యక్తికి తాత్కాలిక పర్మిట్ల పేరిట అక్రమ మట్టి తవ్వకాలకు రెవెన్యూ అధికారే అనుమతి ఇచ్చారని సమాచారం.

సిపిఎం పరిశీలనతో కదలిక

బాడంగి మండల కేంద్రం సమీపంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలను సిపిఎం నాయకులు పరిశీలించారు. అనుమతులు న్నాయా? లేవా? అని జెసిబి డ్రైవర్‌ను ప్రశ్నించగా లేవని సమాధానమిచ్చాడు. సిపిఎం నాయకులు సమాచారాన్ని మీడియా దృష్టికి తీసుకెళ్లడంతో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు సాగిస్తున్న వ్యక్తి ఆగమేఘాలపై అక్కడికి చేరుకున్నాడు. వెంటనే రామభద్రపురం నుంచి రాయల్టీ వసూలు చేస్తున్న ప్రయివేటు సంస్థ ప్రతినిధి అక్కడికి వచ్చారు. గ్రావెల్ తరలిస్తున్న ట్రిప్పర్లకు కూపన్లు పంపిణీ చేయడం ప్రారంభించారు.

అనుమతులపై సిపిఎం నాయకులు ప్రశ్నించగా, దురుసుగా సమాచారమిచ్చారు. అక్రమంగా మట్టి తవ్వి, తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు సురేష్ ఉన్నతాధికారులను కోరారు. రాయల్టీ ఛార్జీల పేరుతో అడ్డగోలుగా వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

తమిళనాడు మెర్కాంటైల్ బ్యాంక్ లిమిటెడ్

TMB Tamilnad Mercantile Bank Ltd Be a step ahead in life
U65110TN1921PLC001908
నరసరావుపేట శాఖ: డో.నం.9-7-40, 9-7-40ఎ మరియు 9-7-41, పిన్ : 522601, ఫోన్ : 08647-220507,
ఇ మెయిల్ ఐడి : narasaraopet@tmbank.in

స్వాధీనత నోటీసు
(రూల్ 8(1) చూడండి) (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారుడు అయిన **తమిళనాడు మెర్కాంటైల్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క ఆధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) యొక్క సెక్యురిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ **తేది 07.10.2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. పిలువబడిన రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు **1. శ్రీ.సుంకర వీర వెంకట నాగ వేణు ఆంజనేయాచారి, తండ్రి. వీర బ్రంహాచారి, ఆస్తి : మెసెర్స్. హేమ శేషు మెడికల్ ఏజెన్సీస్,** నం.3-6-32/14, పాతూరు, నరసరావుపేట-522601, ఆంధ్రప్రదేశ్. **2. శ్రీ.సుంకర వీర బ్రంహాచారి, తండ్రి. షణ్ముఖాచారి** నం.3-6-32/14, పాతూరు, నరసరావుపేట-522601, ఆంధ్రప్రదేశ్, నోటీలో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న **రూ॥15,52,741.43/- (పదిహేను లక్షల యాభై రెండు వేల ఏడు వందల నలభై ఒక రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే) 01.10.2023** నాటికి పేర్కొన్న నోటీసు రసీదు తేదీ నుండి 60 రోజులలోపు మొత్తాన్ని తిరిగి చెల్లించాలని తెలపడమైనది.
రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా ఆధీకృత అధికారి అతని అధికారాలను అధ్యాయనం చేస్తూ రూల్ (8) చదువుతూ సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన ఆస్థిని **14.12.2023**న దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకున్నాడు.
రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యుర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.
ముఖ్యంగా రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు **తమిళనాడు మెర్కాంటైల్ బ్యాంక్ లిమిటెడ్ నరసరావుపేట శాఖకు రూ॥15,96,969.43/- (సి.సి. రూ.15,57,612.43 మరియు టిఎల్-39,357.00) (పదిహేను లక్షల తొంభై ఆరు వేల తొమ్మిది వందల అరవై తొమ్మిది రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే)** తదుపరి మరియు దానిపై ఇతర ఖర్చులతో సహా చెల్లించి జరుపవచ్చు.
స్థిరాస్తుల వివరణ : గుంటూరు జిల్లా, నరసరావుపేట మున్సిపాలిటీ, పాతూరు, 2వ లైన్, కరెంటు ఆఫీసు ప్రక్కన, పాతూరు వెజిటబుల్ గార్డెన్ లొకాలిటీ, డో.నం.3-6-32/14, మూల్యాంకనం నం.1024002743, లొకాలిటీ నం.3, కొత్త వార్డు నం.3, పాత వార్డు నం.1, టి.ఎస్.నం.193/3, నరసరావుపేట డో.నం.355/ఎ వద్ద స్థలం మరియు భవనం మొత్తం భాగాలు స్థలం కొలిచే పరిధిలో 38.90 చ.గ.లు. కొలతల ప్రకారం (డాక్యుమెంట్ ప్రకారం 45.50 చ.గ.లు. లేదా 38.04 చ.మీ.లు.) మరియు **శ్రీ.సుంకర వీర బ్రంహాచారి, తండ్రి.షణ్ముఖాచారి** పేరు మీద ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఒకటవ అంతస్తు వద్ద ప్రతి దానిపై రెసిడెన్షియల్ భవనం పరిధిలో 289.00 చ.అ.లు. **సరిహద్దులు : ఉత్తరం :** కె.గోపాలరావు, **దక్షిణం :** రోడ్డు, **తూర్పు :** ఓ వెంకట సుబ్బారావు, **పడమర :** ఓ వెంకట సుబ్బారావు.

ప్రదేశం : నరసరావుపేట
తేది : 14.12.2023
సం/- అధీకృత అధికారి
తమిళనాడు మెర్కాంటైల్ బ్యాంక్ లిమిటెడ్. (నరసరావుపేట శాఖ కొరకు)

తమిళనాడు మెర్కాంటైల్ బ్యాంక్ లిమిటెడ్

TMB Tamilnad Mercantile Bank Ltd Be a step ahead in life
U65110TN1921PLC001908
నరసరావుపేట శాఖ: డో.నం.9-7-40, 9-7-40ఎ మరియు 9-7-41, పిన్ : 522601, ఫోన్ : 08647-220507,
ఇ మెయిల్ ఐడి : narasaraopet@tmbank.in

స్వాధీనత నోటీసు
(రూల్ 8(1) చూడండి) (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారుడు అయిన **తమిళనాడు మెర్కాంటైల్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క ఆధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) యొక్క సెక్యురిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ **తేది 07.10.2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. పిలువబడిన రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు **1. శ్రీ.సుంకర వీర బ్రంహాచారి, తండ్రి.షణ్ముఖాచారి,** నం.3-6-32/14, పాతూరు, నరసరావుపేట-522601, ఆంధ్రప్రదేశ్, **2. శ్రీ.సుంకర వీర వెంకట నాగ వేణు ఆంజనేయాచారి, తండ్రి. వీర బ్రంహాచారి,** నం.-3-6-32/14, పాతూరు, నరసరావుపేట-522601, ఆంధ్రప్రదేశ్, నోటీలో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న **రూ॥9,18,659/- (తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల ఆరు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) 01.10.2023** నాటికి పేర్కొన్న నోటీసు రసీదు తేదీ నుండి 60 రోజులలోపు మొత్తాన్ని తిరిగి చెల్లించాలని తెలపడమైనది.
రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా ఆధీకృత అధికారి అతని అధికారాలను అధ్యాయనం చేస్తూ రూల్ (8) చదువుతూ సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన ఆస్థిని **14.12.2023**న దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకున్నాడు.
రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యుర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.
ముఖ్యంగా రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు **తమిళనాడు మెర్కాంటైల్ బ్యాంక్ లిమిటెడ్ నరసరావుపేట శాఖకు రూ॥9,37,083.49/- (తొమ్మిది లక్షల ముప్పై ఏడు వేల ఎనభై మూడు రూపాయల నలభై తొమ్మిది పైసలు మాత్రమే) 30.11.2023** తదుపరి మరియు దానిపై ఇతర ఖర్చులతో సహా చెల్లించి జరుపవచ్చు.
స్థిరాస్తుల వివరణ : గుంటూరు జిల్లా, నరసరావుపేట మున్సిపాలిటీ, పాతూరు, 2వ లైన్, కరెంటు ఆఫీసు వెనుకవైపు, పాతూరు వెజిటబుల్ గార్డెన్ లొకాలిటీ, డో.నం.3-6-32/14, మూల్యాంకనం నం.1024002743, లొకాలిటీ నం.3, కొత్త వార్డు నం.3, పాత వార్డు నం.1, టి.ఎస్.నం.193/3, నరసరావుపేట యొక్క డో.నం.355/ఎ వద్ద స్థలం మరియు భవనం మొత్తం భాగాల స్థలం కొలిచే విస్తీర్ణం 38.90 చ.గ.లు. కొలతల ప్రకారం (డాక్యుమెంట్ ప్రకారం 45.50 చ.గ.లు. లేదా 38.04 చ.మీ.లు.) **శ్రీ.సుంకర వీర బ్రంహాచారి, తండ్రి. షణ్ముఖాచారి** పేరు మీద ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఒకటవ అంతస్తు వద్ద రెసిడెన్షియల్ భవనం వద్ద ప్రతి విస్తీర్ణం 289.00 చ.అ.లు. **సరిహద్దులు : ఉత్తరం :** కె.గోపాలరావు, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు :** ఓ వెంకట సుబ్బారావు, **పడమర :** ఓ వెంకట సుబ్బారావు.

ప్రదేశం : నరసరావుపేట
తేది : 14.12.2023
సం/- అధీకృత అధికారి
తమిళనాడు మెర్కాంటైల్ బ్యాంక్ లిమిటెడ్. (నరసరావుపేట శాఖ కొరకు)

మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా సాగు పద్ధతులు

- ఎన్‌జిఆర్‌ఎయు వైస్ ఛాన్సలర్ శారద జయలక్ష్మి

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

మార్కెట్ డిమాండ్, రైతుల అవసరాలకు అనుగుణంగా నూతన వ్యవసాయ పద్ధతులను రూపొందించాలని ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఎఎన్‌జిఆర్‌ఎయు) వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి అన్నారు. శ్రీకాకుళం మండలం నైర వ్యవసాయ కళాశాలలో 'ఆహార భద్రత, సుస్థిర గ్రామీణ జీవనోపాధికి వ్యవసాయ ఆవిష్కరణలు' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సదస్సు తొలిరోజు శుక్రవారం ఆమె ప్రారంభోపన్యాసం చేశారు. వాతావరణంలో మార్పులు, చీడపీడల యాజమాన్యం, నిర్దిష్ట వ్యవసాయం అంశాలతో పాటు కోవిడ్ అనంతర పరిణామాలను దృష్టిలో పెట్టుకుని రైతుల లాభార్జన దిశగా పయనించే విధానాలను తయారు చేయాలని సూచించారు. కటక్‌లోని ఎన్‌ఆర్‌ఆర్‌ఐ డైరెక్టర్ డాక్టర్ ఎ.కె నాయక్ 'సుస్థిర వ్యవసాయానికి కర్బన రహిత వరి సాగు' అంశంపై అవగాహన కల్పించారు. బెంగుళూరుకు చెందిన జికెవికె ఆచార్యులు డాక్టర్ ఎం. ఎస్ శేషసాయి 'వరి ఉత్పాదకతను పెంచేందుకు అనువైన వృక్షశాస్త్ర బ్రీడింగ్ వ్యూహాలు'పై అవగాహన కల్పించారు. న్యూఢిల్లీలోని ఐఎఆర్ఐ ప్రాజెక్టు డైరెక్టర్ పి.ఎస్ బ్రహ్మానంద్ 'ఆహార భద్రతకు వినూత్న పర్యావరణ అనుకూలమైన నీటి యాజమాన్యంలో సాంకేతిక పద్ధతులపై ప్రసంగించారు ఎఎన్‌జిఆర్‌ఎయు బోర్డు ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.వి ఉమామహేష్ సదస్సు ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా 17 రాష్ట్రాలకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు రాసిన అంశాలతో కూడిన సావనీర్‌ను వక్తలు ఆవిష్కరించారు. నైర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డి.శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నైర కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.సునంద, జి.ఎస్ రాయ్, కె.హేమలతతో పాటు పలువురు శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా పాల్గొనగా, కొంతమంది ఆన్‌లైన్‌లో భాగస్వామ్యమయ్యారు.

మణిపూర్ అల్లర్లలో మరణించిన 19మందికి సామూహిక ఖననం

గువహటి : మణిపూర్ జాతుల ఘర్షణల్లో మరణించిన 19మంది కుకి-జో బాధితులను సామూహికంగా ఖననం చేశారు. కాంగ్‌పోక్పి జిలాల్లో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో బాధితుల కుటుంబ సభ్యులు వందల సంఖ్యలో పాల్గొన్నారు. గిరిజన ఐక్యతా కమిటీ ఈ సామూహిక ఖనన కార్యక్రమం నిర్వహించింది. మేలో ఘర్షణల్లో మరణించిన 60 మందిలో 19మంది మృతదేహాలను ఇంఫాల్‌లోని రెండు మార్చురీల నుండి తీసుకురాగా, మిగిలిన 41 మృతదేహాలను చురాచంద్‌పూర్ జిల్లాకు తరలించనున్నారు. వచ్చేవారం అంతిమ వీడ్కోలు నిర్వహించనున్నారు. ఈ ఘర్షణల్లో మరణించిన వారి అంత్యక్రియలను గౌరవంగా, మర్యాదగా పూర్తి చేయాల్సిందిగా సుప్రీం కోర్టు మణిపూర్ ప్రభుత్వాన్ని ఆదేశించిన సంగతి తెలిసిందే.

ICICI Home Finance

కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి- కుర్ల రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059, ఇండియా.
బ్రాంచి ఆఫీసు: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మహాత్మాగాంధి రోడ్, చంద్రమౌలిపురం, విజయవాడ-5200101.

(రూల్ 8(6)కు నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ఇందు దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/లాడ్జ్‌చేయబడినది, దానిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకోబడినది.** మరియు దానిని ఇందు దిగువ ఇచ్చిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

క్ర. సం.	రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/చట్టబద్ధ వారసులు పేరు, రుణ ఖాతా నం.	ఏవేని తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అసెట్ వివరాలు	బకాయి మొత్తాలు	రిజర్వు ధర / ధరావత్తు	అస్తి పరిశీలన తేది & సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	పాండురంగా రావు క్యానం (రుణగ్రహీత) వాన రాజేశ్వరి క్యానం (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. ఎల్‌హెచ్‌విజెడబ్ల్యు00001291465.	ప్లాట్ నం.92, రోడ్ నం. 2, ఫేజ్-2, డ్రీమ్ సిటీ, కొమరవోలు బస్టాప్ దగ్గర, గ్రామ రోడ్డు, కొమరవోలు గ్రామం, ఆం.ప్ర.-520001.	Rs. 20,09,320/- December 07, 2023	Rs. 6,99,840/- / Rs. 69,990/-	డిసెంబర్ 21, 2023, ఉ ॥11:00గం. నుండి మ॥ 03:00గం.లు.	జనవరి 03, 2024 మ॥ 02:00గం. నుండి మ॥ 03:00గం.లు.
2.	రవికుమార్ ఓరుగంటి (రుణగ్రహీత) శ్రీలక్ష్మి ఓరుగంటి (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. ఎల్‌హెచ్‌విజెడబ్ల్యు00001291504	ప్లాట్ నం.95, ఆర్.సర్వే నం.196/1, కిరణ్ బాబు'స్ డ్రీమ్ సిటీ, ఫేజ్-2, కొమరవోలు గ్రామం, పామర్రు మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521390.	Rs. 28,23,878/- December 07, 2023	Rs. 7,25,760/- / Rs. 72,580/-	డిసెంబర్ 21, 2023, ఉ ॥11:00గం. నుండి మ॥ 03:00గం.లు.	జనవరి 03, 2024 మ॥ 02:00గం. నుండి మ॥ 03:00గం.లు.

మా వేలం ఏజెన్సీ గ్లోబ్ టెక్ యొక్క వెబ్‌సైట్ **(URL Link-http://BestAuctionDeal.com)** పై ఆన్‌లైన్ వేలం నిర్వహించబడుతుంది. **02 జనవరి, 2024 సా.5.00గం.ల వరకు** తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించవలసిందిగా తాకట్టుదారులుకు నోటీసు ఇవ్వబడుచున్నది, విఫలంచెందిన ఏదైతే, ఈ సెక్యూర్డ్ అసెట్స్‌ను పై షెడ్యూలు ప్రకారం విక్రయించబడుతుంది.
ఆసక్తిగల బిడ్డరుదారులు **02 జనవరి, 2024న సా.04:00గం.లు** లేదా ముందుగా **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మహాత్మా గాంధీ రోడ్, చంద్రమౌళిపురం, విజయవాడ-520010** వద్ద (కాలం ఇ ని చూడండి) ధరావత్తు (ఇఎండి)/ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్టు (డిడి)ని దాఖలుచేయవలెను. పై పేర్కొన్న సమయం ప్రకారం ఆసక్తిగల బిడ్డరుదారులు వారి ఆఫర్‌ను దాఖలుచేయలేక పోతే, వారు సంతకంచేసిన టెండరు పత్రాల కాపీని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మహాత్మా గాంధీ రోడ్, చంద్రమౌళిపురం, విజయవాడ-520010** వద్ద **02 జనవరి, 2023న లేదా ముందుగా సా.05.00గం.లకు ముందు** దాఖలుచేయవచ్చును. ధరావత్తు డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్టు ను **క్రొమరవోలు, కృష్ణా** వద్ద చెల్లుబడునట్లుగా **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్- వేలం"** పేరున నేషనలైజ్డ్/షెడ్యూల్డు బ్యాంకు నుండి డిమాండ్ డ్రాఫ్టు (డిడి)ని డిపాజిట్‌చేయవలెను.
పరిశీలన, వేలం యొక్క నియమాలు& నిబంధనలు లేదా టెండర్లు దాఖలుచేయుటకు సంబంధించిన ఏవేని తదుపరి సందేహాల కొరకు, దయచేసి సంప్రదించండి: **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను 9920807300** పై లేదా సేల్స్& మార్కెటింగ్ పార్టనర్ నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్.
ఏవేని తదుపరి కారణాలు చూపకుండానే ఏవేని లేదా అన్ని బిడ్స్‌ను తిరస్కరించు అధికారాలను అధీకృత అధికారి అధికారాలు కలిగియుంటారు.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి దర్శించండి: **https://www.icicihfc.com/**

తేది: డిసెంబర్ 16, 2023
ప్రదేశం: కొమరవోలు, కృష్ణా.
అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

వేతనాల పెంపులో స్తబ్ధత..!

- పెరుగుతున్న ద్రవ్యోల్బణం..
- అప్పుల భారంలో ప్రజలు
- పడిపోతున్న పొదుపు
- ఆందోళనలో ఉద్యోగ, కార్మికులు

న్యూఢిల్లీ : వేతనాల్లో పెద్ద పెంపు లేకపోవడంతో అధిక ధరలతో ప్రజల బతుకుదెరువు భారం అవుతోంది. హెచ్చు ద్రవ్యోల్బణంతో పొదుపు పడిపోవడంతో భవిష్యత్తుపై ఉద్యోగ, కార్మికుల్లో ఆందోళనలు పెరుగుతున్నాయి.

ఎకనామిక్స్ టైమ్స్ కథనం ప్రకారం.. రెండు విభిన్న పరిశ్రమలకు చెందిన స్నేహ, సురభి ఒకే రకమైన అధిక ధరల సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒకరేమో తయారీ రంగంలో పనిచేస్తుండగా, మరొకరేమో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నారు. ఒకరేమో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడంతో రుణాలు తీసుకుంటున్నారు. మరొకరేమో విచక్షణారహితంగా చేస్తున్న ఖర్చు కారణంగా అప్పుల పాలవుతున్నారు. 36 ఏళ్ల స్నేహ ఆటోమేషన్ సంస్థలో మార్కెటింగ్ డివిజన్‌లో పనిచేస్తున్నారు. 2022 ఆగస్టులో ముంబయి నుండి పూణేకు వచ్చారు. పెద్ద ఫ్లాట్‌లో జీవించాలన్నది ఆమె కల అయినప్పటికీ.. అద్దె విషయమై ఎక్కువ ఖర్చు పెట్టడానికి ఇష్టపడడం లేదు. స్నేహ ఇంటి నుండే పనిచేస్తున్నారు. ముంబయిలో జీవన వ్యయం చాలా ఎక్కువగా ఉన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుని మరింత ఎక్కువగా ఆదా చేయాలని ఆమె భావిస్తున్నారు. తన ఖర్చులు పెరుగుతునే ఉన్నాయి. ఆమె ఆదాయం అలాగే ఎదుగుదల లేకుండా స్తంభించిపోయింది. "ఆహారం నుండి రోజువారీ సరుకుల వరకు ప్రతీదీ భారం అవుతోంది. జనవరిలో 9శాతం వేతను పెంపును మా కంపెనీ ప్రకటించింది. ఇది ఆరు నెలల తర్వాత అమల్లోకి వచ్చినప్పటికీ.. పెరుగుతున్న ధరలకు సర్దుబాటు చేస్తే.. ఆ వేతన పెంపు అనేది ఎలాంటి తేడా లేకుండా పోయింది." అని స్నేహ పేర్కొన్నారు.

రిటైల్ రుణాల ప్రమాద ఘంటికలు

గడిచిన 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశంలో కుటుంబాల నికర ఆర్థిక పొదుపు మొత్తాలు గత ఐదు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా జిడిపిలో 5.1శాతానికి పడిపోయాయి. మరోవైపు రిటైల్ రుణాలు చాలా తీవ్రంగా పెరిగాయి. బ్యాంకుల, ఎన్‌బిఎఫ్‌సిల రిటైల్ రుణాలు గత ఆరేళ్లలో దాదాపు మూడు రెట్లు ఎగిసి 2023 మార్చి చివరి నాటికి రూ.51.7లక్షల కోట్లకు చేరాయి. ఇది మొత్తం బ్యాంకు రుణాల్లో 30శాతంగా ఉండటం ఆందోళనకర అంశం.

2018 నుంచి 73% పెరిగిన వ్యయాలు

2018-2023 మధ్య నిఫ్టీ 500 కంపెనీలు ప్రకటించిన వేతన పెంపునకు.. ఎగిసిన ద్రవ్యోల్బణానికి సంబంధం లేకుండా ఉంది. ముఖ్యంగా తయారీ రంగంలోని కంపెనీల్లో వేతన వ్యయాలు తగ్గాయి. ఐటి కంపెనీల్లో మాత్రం కొంత మెరుగ్గా ఉన్నాయి. 2018 ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పటి వరకు ద్రవ్యోల్బణం 3.6శాతం నుండి 6.7శాతానికి పెరిగి.. దాదాపు రెట్టింపు అయ్యింది. అదే సమయంలో నిఫ్టీలోని 500 కంపెనీల ఉద్యోగుల వ్యయాలు మాత్రం 73శాతం పెరిగాయి. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు, ఆయా కుటుంబాలకు మంచిది కాదు. మరోవైపు అమెరికా గణాంకాలను పరిశీలిస్తే ఆ దేశంలో ద్రవ్యోల్బణం 3.2 శాతం పెరిగితే.. వేతనాల్లో 5.2 శాతం పెరుగుదల ఉంది. నువామా వెల్త్ ప్రకారం.. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన సెప్టెంబరు త్రైమాసికంలో బిఎస్ఇ 500 కంపెనీల వేతన వ్యయాలు 11 శాతం మందగించాయి. ఇది దశాబ్ద కాలంలోనే చాలా కనిష్టస్థాయి.

80 శాతం కొనుగోళ్లు ఇఎంఐల్లోనే..

"నా కంపెనీ జనవరిలో 9% పెంపును ప్రకటించింది కానీ జీతంలో అసలు పెరుగుదల ఆరు నెలల తర్వాత వచ్చింది. వాస్తవ ధరల పెంపునకు ఇది ఎటూ సరిపోదు." అని సురభి పేర్కొన్నారు. ప్రయివేటురంగ సంస్థలు వేతనాల్లో ఒక్క అంకె శాతం పెంపును ప్రకటిస్తున్నాయి. ఇది వినిమయాన్ని దెబ్బతీస్తుంది. 2022 ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ ఏకంగా 7.8 శాతం ఎగిసింది. ఆర్‌బిఐ గణాంకాల ప్రకారం.. గడిచిన నవంబర్‌లో గృహోపకరణాల కొనుగోళ్లలో 80 శాతం కూడా నెలవారి వాయిదా (ఇఎంఐ) పద్ధతుల్లోనే జరిగాయి. అవసరాలను తీర్చుకోవడానికి మరో ఆప్షన్ లేక గడిచిన రెండేళ్లుగా తన క్రెడిట్ కార్డుపై కొనుగోళ్లు పెరిగాయని.. వాటిని వాయిదా పద్ధతుల్లోకి మార్చుకుంటున్నానని స్నేహ పేర్కొన్నారు. ఇటీవల రూ.50వేల లోపు రుణాల జారీని నిలిపివేస్తూ ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక పేటియం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తక్కువ స్థాయి రుణాల కోసం ఆశ్రయిస్తున్న వారూ తిరిగి చెల్లించే పరిస్థితి లేదని తెలుస్తోంది. అప్పులు, హెచ్చు ధరలు ప్రజల పొదుపు, కొనుగోలు శక్తిని హరించివేయడంతో ఆ ప్రభావం వినిమయాన్ని దెబ్బతీస్తుంది.. దీంతో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలహీనపడుతుందనేది సుస్పష్టం.

పార్లమెంట్‌పై దాడి సూత్రధారికి 7 రోజుల పోలీస్ కస్టడీ

న్యూఢిల్లీ : పార్లమెంట్ భద్రతను ఉల్లంఘించి, దాడికి యత్నించిన కేసులో మాస్టర్ మైండ్‌గా చెప్పబడుతున్న లలిత్ ఝూకి ఢిల్లీ పాటియాల హౌస్ కోర్టు ఏడు రోజుల పోలీస్ కస్టడీ విధించింది. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న లలిత్ ఝూ గురువారం పోలీసులకు లొంగిపోయాడు. ఈ కేసులో పార్లమెంట్ లోపల ఘటనకు పాల్పడిన సాగర్ శర్మ, మనోరంజన్‌తోపాటు వెలుపల నీలందేశీ, అమోల్ షిండేను అరెస్ట్ చేశారు. భద్రతా ఉల్లంఘనకు పాల్పడిన నలుగురు నిందితులను గురువారం కోర్టు ఏడు రోజుల కస్టడీ విధించింది. వీరిపై ఉగ్రవాద వ్యతిరేక చట్టం (యుఎపిఎ) కింద అభియోగాలు నమోదు చేసింది. మరో నిందితుడు విశాల్ శర్మ అలియాస్ విక్కీని గురుగ్రామ్‌లోని అతని ఇంటిలోనే పోలీసులు అరెస్ట్ చేశారు. రైతుల నిరసన, మణిపూర్ అంశం, నిరుద్యోగం వంటి సమస్యలతో కలత చెందడంతో దేశం దృష్టిని ఆకర్షించేందుకు ఈ ఘటనకు పాల్పడినట్లు నిందితులు పేర్కొన్నారు.

న్యాయమూర్తి ఫిర్యాదుపై తక్షణ చర్యలు తీసుకోవాలి

- సిఐటియు

న్యూఢిల్లీ : లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారంటూ మహిళా న్యాయమూర్తి ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, దోషులను కఠినంగా శిక్షించాలని సిఐటియు కోరింది. న్యాయ వ్యవస్థలతో సహా అన్ని వ్యవస్థల్లోనూ పిఒఎస్‌హెచ్ చట్టాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎఐసిసిడబ్ల్యుడబ్ల్యు కన్వీనర్ ఎఆర్ సింధు ఒక ప్రకటనలో కోరారు. ఉన్నత స్థాయిలో వున్న మహిళా న్యాయమూర్తిపైనే ఇటువంటి వేధింపులు జరుగుతుంటే, సామాన్యుల పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చని సిఐటియు మహిళా సబ్ కమిటీ, అఖిల భారత వర్కింగ్ వుమెన్ సమన్వయ కమిటీ వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నాయి. అసంఘటిత రంగంలో పని ప్రదేశాల్లో పిఒఎస్‌హెచ్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ఎంతో కాలంగా తాము డిమాండ్ చేస్తున్నామని ఈ రెండు కమిటీలు పేర్కొన్నాయి. ఈ వ్యవహారంపై విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని అవి కోరాయి.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFin Homes Ltd
40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010.
ఫోన్ : 0866-2474781 / 2481731. సెల్ : 7625079119

సవరణ

ది. 09-12-2023 న ఈ దినపత్రికలో ప్రచురితమైన "చరాస్తుల వేలం కొరకు పేపరు ప్రకటన"కు చెందిన అమ్మకం వేలంను పరిపాలనాపరమైన కారణాల వల్ల క్రింది సంతకందారు ఉపసంహరించుకున్నారని తెలియజేయడమైనది. అధీకృత అధికారి

రాఫెల్ అవినీతిపై ఫ్రెంచ్ న్యాయమూర్తుల విచారణ

- సహకరించేందుకు మోడీ సర్కారు నిరాకరణ
- 'మీడియాపార్ట్' సంచలన నివేదిక

న్యూఢిల్లీ : రాఫెల్ కుంభకోణం మరోసారి తెరపైకి వచ్చింది. 2016లో భారత్‌కు 7.8 బిలియన్ యూరోలకు దస్సాల్ట్ తయారు చేసిన 36 రాఫెల్ యుద్ధ విమానాలను విక్రయించడంలో అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ అవినీతిపై జరుగుతున్న దర్యాప్తులో భారత్ సహాయం కోరిన ఫ్రాన్స్ న్యాయమూర్తులతో సహకరించేందుకు కేంద్రంలోని మోడీ సర్కారు నిరాకరిస్తున్నది. ఈ సంచలన విషయాన్ని పారిస్ కేంద్రంగా పనిచేసే పరిశోధనాత్మక వెబ్‌సైట్ 'మీడియాపార్ట్' ప్రచురించిన కొత్త నివేదిక బయట పెట్టింది. ఇప్పుడు ఈ అంశం ఇరు దేశాల్లో చర్చనీయాంశంగా మారింది.

భారత్‌లోని ఫ్రెంచ్ రాయబారి ఇమ్మాన్యుయేల్ లెనైన్ ఈ ఏడాది జులై 25న రాసిన దౌత్య నోట్‌లో భారత్‌తో క్రిమినల్ కేసుల సహకారంలో సవాళ్లను హైలైట్ చేశారు. "చాలా కేసులను మా భారతీయ భాగస్వాములు చాలాకాలం ఆలస్యంగా నిర్వహిస్తారు. తరచుగా అసంపూర్తిగా ఉంటారు" అని ఆయన తన నోట్‌లో పేర్కొనటం గమనార్హం. ఈ కేసులో మోడీ సర్కారు విచారణకు కట్టుబడి ఉండటం లేదని నివేదిక వివరించింది.

ఈ నివేదిక ప్రకారం.. అనుమానిత అవినీతి, ప్రభావ పెడ్లింగ్‌పై నేర పరిశోధనకు బాధ్యత వహించే ఇద్దరు ఫ్రెంచ్ న్యాయమూర్తులు గతేడాది నవంబర్‌లో చేసిన కేసుపై అంతర్జాతీయ సహకారం కోసం అధికారిక అభ్యర్థనను అనుసరించడానికి భారత ప్రభుత్వం వాస్తవంగా నిరాకరించింది. కేంద్రం భారత్‌లోని ఫ్రెంచ్ రాయబార కార్యాలయంతో ఎనిమిది నెలల పాటు సంబంధాలు లేకుండా చేసింది. ఫలితంగా, ఇప్పుడు బ్రెజిల్‌లో ఫ్రాన్స్ రాయబారిగా ఉన్న భారత్‌లోని ఫ్రెంచ్ రాయబారి లెనైన్.. ఈ సమస్యపై దౌత్యపరమైన నోట్‌ను రాయవల్సి వచ్చింది.

భారత ప్రధాని మోడీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌లను ఇరికించగల అత్యంత సున్నితమైన దర్యాప్తును నెమ్మదించాలనే కోరికతో ఫ్రెంచ్, భారత ప్రభుత్వాలు ఎలా ఐక్యంగా ఉన్నాయో 'మీడియాపార్ట్' గతంలో సైతం నివేదించింది. అగస్టా వెస్ట్‌ల్యాండ్ ఛాపర్ స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అరెస్టు చేసిన దస్సాల్ట్, ప్రభావవంతమైన రక్షణ వ్యాపారి సుషేన్ గుప్తాకు సంబంధించిన న్యాయపరమైన పత్రాలను తమకు పంపాలని అక్టోబర్ 2018లో ఫ్రెంచ్ దర్యాప్తు న్యాయమూర్తులు భారత అధికారులను అభ్యర్థించారు. గుప్తా రాఫెల్ డీల్ ఏజెంట్ కూడా. అతను "మిలియన్ల కమీషన్" అందుకున్నాడని 'మీడియాపార్ట్' ఏప్రిల్ 2021లో నివేదించింది. 'మీడియాపార్ట్' నివేదికపై భారత ప్రభుత్వ కమ్యూనికేషన్ సర్వీస్, భారత హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందించకపోవటం గమనార్హం.

మనీలాండరింగ్ కేసులో ఇడి సోదాలు

న్యూఢిల్లీ : మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ, ఎన్‌సిఆర్, పంజాబ్‌లోని 12కు పైగా ప్రాంతాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) శుక్రవారం సోదాలు చేపట్టింది. చండీగఢ్‌కు చెందిన ఔషధ సంస్థ పారాబోలిక్ డ్రగ్స్, దాని ప్రమోటర్లకు సంబంధించిన బ్యాంక్ కుంభకోణం కేసులో ఈ సోదాలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

రూ.1,626.7 కోట్ల బ్యాంక్ మోసానికి పాల్పడ్డారంటూ పారాబోలిక్ డ్రగ్స్ సంస్థ, ప్రమోటర్లపై సిబిఐ 2021లో కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. గతేడాది జనవరిలో ఇడి కూడా వారిపై కేసు నమోదు చేసి, ఈ ఏడాది అక్టోబర్‌లో సోదాలు చేపట్టింది. సంస్థ ప్రమోటర్లు వినీత్ గుప్తా (54), ప్రణవ్ గుప్తా (56)లతో పాటు సోనీపేటలోని అశోకా యూనివర్శిటీ సహ వ్యవస్థాపకులు సుర్జీత్ కుమార్ బన్సాల్(74)లను అక్రమ నగదు లావాదేవీల నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) కింద అరెస్ట్ చేసింది. నకిలీ, కల్పిత పత్రాలతో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతోపాటు ఇతర కన్సార్టియం బ్యాంక్‌ల నుంచి రుణాలు తీసుకుని మోసానికి పాల్పడినట్లు సిబిఐ పేర్కొంది.

ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో సెటిలర్ల హింసను ఆపండి

- ఇజ్రాయిల్‌కు డజనుకుపైగా దేశాల లేఖ
- గాజాలో దారుణాలపై యుఎన్ చీఫ్ నివేదిక

ఇజ్రాయిల్ హత్యాకాండను ఆపాలంటూ జోర్డాన్‌లోని యుఎస్ రాయబార కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ప్రజలు

గాజా : పాలస్తీనియన్లపై కొనసాగుతున్న నేరాలు, దాడులు ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని డజనుకు పైగా దేశాలు ఇజ్రాయిల్‌కు స్పష్టం చేశాయి. పాలస్తీనియన్లకు సమర్ధవంతమైన రీతిలో తక్షణ రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాల్సి వుందని ఆ దేశాలు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో సెటిలర్ల హింసను తక్షణమే ఆపాలని కోరాయి.

పాలస్తీనియన్లకు రక్షణ కల్పించడంలో, తీవ్రవాదులైన సెటిలర్లను ప్రాసిక్యూట్ చేయడంలో ఇజ్రాయిల్ వైఫల్యంతో వాతావరణం దారుణంగా తయారైందని, సెటిలర్ల హింస అనూహ్యమైన స్థాయికి చేరుకుందని ఆ ప్రకటన పేర్కొంది. అక్టోబరు 7న దాడులు జరిగినప్పటి నుండి సెటిలర్లు 343కి పైగా దాడులకు పాల్పడ్డారని, ఎనిమిది మంది పాలస్తీనియన్లను హత్య చేశారని, వెయ్యిమందికి పైగా పాలస్తీనియన్లను వారి ఇళ్ల నుండి వెళ్లగొట్టారని ఆ ప్రకటన పేర్కొంది. ఆస్ట్రేలియా, బెల్జియం, కెనడా, డెన్మార్క్, యురోపియన్ యూనియన్, ఫిన్లాండ్, ఫ్రాన్స్, ఐర్లాండ్, లగ్జెంబర్గ్, నెదర్లాండ్స్, నార్వే, స్పెయిన్, స్వీడన్, స్విట్జర్లాండ్, బ్రిటన్ ఆ ప్రకటనపై సంతకాలు చేశాయి.

గాజాలో దారుణాలపై గుటెరస్ నివేదిక

గాజాలో యుద్ధం వల్ల కలిగిన వినాశకరమైన ప్రభావాన్ని, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్ వ్యాప్తంగా సాగుతున్న హింసాకాండ స్థాయిని తెలియజేస్తూ ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ ఒక నివేదికను రూపొందించారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో హింస స్థాయి పెరిగిందని పేర్కొంది.

సైనిక ఆపరేషన్ ప్రభావం భరించరానిదిగా వుందని ఆ నివేదిక పేర్కొంది. జర్నలిస్టులు, ఆరోగ్య సంరక్షణ కార్యకర్తలు, మానవతా సిబ్బంది సహా ప్రజలపై ఇజ్రాయిల్ వైమానిక దాడులు తనెంతో భయానికి గురి చేశాయని గుటెరస్ వ్యాఖ్యానించారు. తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని యుఎన్ చీఫ్ మరోసారి విజ్ఞప్తి చేశారు.

పాఠశాలపై దాడిలో 33కు పెరిగిన మరణాలు

గాజా, ఈజిప్టుల మధ్య సరిహద్దు ప్రాంతంపై ఇజ్రాయిల్ మిలటరీ దాడి జరిపింది. ఖాన్ యూనిస్‌లో ఇరు పక్షాల మధ్య భీకర పోరు సాగింది. ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలోని స్కూలు సమీపంలో జరిగిన దాడిలో మృతుల సంఖ్య 33కి చేరింది. రఫా నగరంలో తూర్పు వైపున భీకరంగా కాల్పులు కొనసాగుతుండటంతో, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. యుద్ధం తర్వాత గాజాను పూర్తిగా ఆక్రమించాలని ఇజ్రాయిల్ హెరిటేజ్ మంత్రి అమిహాయి ఎలియాహూ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు దాడుల్లో 18,787 మంది మరణించగా, 50వేల మందికి పైగా గాయపడ్డారు.

దద్దరిల్లిన పార్లమెంటు

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కార్యాలయంలో భేటీ అయ్యారు. ఉభయ సభల్లో ఉమ్మడి వ్యూహంపై చర్చించారు. పార్లమెంట్‌లో చర్చ, అమిత్‌షా ప్రకటన చేయాలన్న తమ డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించేంతవరకూ ఆందోళన కొనసాగుతుందని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి.

పార్లమెంటులో ప్రకటన చేయకుండా టీవీల్లో ఇంటర్వ్యూలా? అమిత్‌షాపై ప్రతిపక్షాల ఆగ్రహం

భద్రతా ఉల్లంఘన అంశంపై పార్లమెంటులో ప్రకటన చేయకుండా టివి ఛానళ్లకు ఇంటర్వ్యూలు ఎలా ఇస్తున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. భద్రతా ఉల్లంఘనపై ప్రశ్నలు అడిగిన ఎంపీలను సస్పెండ్ చేయడం ఏం న్యాయమని ప్రశ్నించారు. . అమిత్ షా పార్లమెంటులో ప్రకటన చేయాలని, ఆపై ఉభయ సభల్లో దీనిపై చర్చ జరగాలని ఇండియా ఫోరం తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

డిఎంకె నేత టిఆర్ బాలు మాట్లాడుతూ.. ఎంపీలను సస్పెండ్ చేయడం ద్వారా ప్రతిపక్షాల నోరు నొక్కాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. 'నిందితులకు సందర్శకుల పాస్‌లను ఏర్పాటు చేసినవారు ప్రతిపక్షానికి చెందిన వారైతే బిజెపి ఈ పాటికి నానా యాగీ చేసి ఉండేదదనిశివసేన (యుబిటి) ఎంపి అరవింద్ సావంత్ అన్నారు. సభకు వచ్చి ప్రకటన చేయాల్సిన బాధ్యత హోం మంత్రిపై ఉంది. ఆయన రారు, ప్రధాని కూడా రారు, పార్లమెంటుకు జవాబుదారీ వహించాల్సిన ప్రభుత్వం ఇలాగేనా వ్యవహరించేది అని ఆయన ధ్వజమెత్తారు.

'దేశాన్ని కాపాడేది తమ వల్లేనని బిజెపి నేతలు పెద్ద పెద్ద కబుర్లు చెబుతుంటారు, వారి ప్రకటనల్లోని డొల్లతనాన్ని బుధవారం నాటి ఘటనలు బయటపెట్టాయని డిఎంకె ఎంపి కె కనిమొళి అన్నారు. దీనిపై ప్రశ్నిస్తే సమస్యను రాజకీయం చేస్తున్నారంటూ ప్రతిపక్షాలపై ఎదురుదాడి చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు..

పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ.. స్పీకరు ఏ ఆదేశాలు ఇచ్చినా, ప్రభుత్వం వాటిని అక్షరాలా పాటిస్తుంది. ఈ అంశం కోర్టులో ఉంది. ఉన్నత స్థాయి విచారణ జరుగుతోంది. కాబట్టి వారు (ప్రతిపక్షం) బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి' అని ఉపదేశాలిచ్చారు.

ఎక్కడికక్కడ ప్రతిఘటన

(మొదటి పేజీ తరువాయి)

తరలించేందుకు వచ్చిన సచివాలయ సిబ్బందిని స్థానికులు, లబ్ధిదారులు అడ్డుకున్నారు. అంగన్‌వాడీలు మూడు రోజులుగా సమ్మె చేస్తున్న సమయంలో వారు లేకుండా కేంద్రం తాళాలు పగలగొట్టడం సరికాదని తిరగబడ్డారు. దీంతో, సచివాలయ సిబ్బంది వెనుదిరిగారు. అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం వడ్డాది పంచాయతీ పరిధిలో ఎనిమిది అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, పంచాయతీ ఇఒ లవరాజు, పలువురు సచివాలయ సిబ్బంది ఆయా కేంద్రాల వద్దకు వెళ్లి తెరిపించే ప్రయత్నం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల పిల్లల తల్లిదండ్రులు వారిని అడ్డుకున్నారు. బండిఆత్మకూరులో అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగులగొట్టేందుకు సచివాలయ అధికారులు ప్రయత్నించగా అంగన్‌వాడీలు అడ్డుకోవడంతో వారు వెనక్కి తగ్గారు. అల్లూరి జిల్లా మారేడుమిల్లి మండలం కత్రవాడ, పూజారి పాకలు, అద్దరి వీధిలోని అంగన్‌వాడీ సెంటర్ల తాళాలను సచివాలయ మహిళా పోలీసులు, వలంటీర్లు పగలగొడుతుండగా అంగన్‌వాడీలు అక్కడకు చేరుకొని అడ్డుకున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ 19వ వార్డు హనుమంతుపాలెం అంగన్‌వాడీ కేంద్రం తాళాలను పగులగొట్టేందుకు ప్రయత్నించిన సచివాలయ సిబ్బందిని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్, స్థానికులు అడ్డుకొని నిలదీశారు. విజయవాడ 63వ డివిజన్ రాజీవ్ నగర్ వడ్డెర కాలనీ, సుందరయ్య నగర్లలోని నెంబరు 823 అంగన్‌వాడీ కేంద్రం, ఇతర కేంద్రాలను తాళాలు పగలకొట్టడాన్ని ఐద్వా, సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు అడ్డుకున్నారు. సమ్మెను పరిష్కరించాలని కోరుతూ కాకినాడ రూరల్ మండలంలోని తూరంగి గ్రామంలో సచివాలయం వద్ద అంగన్‌వాడీ లబ్ధిదారులు ధర్నా చేశారు. విజయనగరంలో బాలాజీ మార్కెట్ పక్కన రెల్లివీధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరిచేందుకు సచివాలయ సిబ్బంది రావడంతో ఆ ప్రాంతవాసులు అడ్డుకున్నారు. మెంటాడ మండలంలో సచివాలయ సిబ్బంది అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించలేమంటూ ఎంపిడిఒ వద్ద తేల్చి చెప్పారు. బాపట్లలో అక్బర్‌పేట అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగుల కొట్టడం పట్ల అధికారులతో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, అంగన్‌వాడీలు నిలదీశారు. కాకినాడ జడ్‌పి సిఇఒ కార్యాలయం వద్ద ధర్నాలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.బేబిరాణి మాట్లాడుతూ సచివాలయం సిబ్బందికి జగన్ ప్రభుత్వం తాళాలు ఎలా పగలగొట్టాలో తర్ఫీదునిస్తూ అంగన్‌వాడీల సమ్మెను నిర్వీర్యం చేయడానికి పావులుగా వాడుతుందని విమర్శించారు. ఈ దుర్మార్గ చర్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరిపైనా న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జడ్‌పి సిఇఒ ఎ.రమణారెడ్డి ధర్నావద్దకు వచ్చి అంగన్‌వాడీలతో మాట్లాడారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో సమ్మె శిబిరాన్ని, చిలకలూరిపేటలో శిబిరాన్ని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ సందర్శించి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలు మా ఇళ్లు లాంటివని, ఇంటి తాళాన్ని ఇతరులు పగలగొటితే ఎలా కేసు పెడతామో అంగన్‌వాడీ కేంద్రాల తాళలు పగలుగొట్టిన ఘటనపైనా కేసు పెడతామని హెచ్చరించారు. చిలకలూరిపేటలో సమ్మె శిబిరాన్ని ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, యుటిఎఫ్, ఇతర ప్రజా సంఘాల నాయకులు సందర్శించి మద్దతు తెలపారు. అనంతపురంలో అంగన్‌వాడీలు భిక్షాటన చేశారు. సమస్యలు పరిష్కరిస్తారా? అడుక్కొని సెంటర్‌లు నిర్వహించమంటారా? అంటూ నినాదాలు చేశారు. అనంతపురం జిల్లా గుమ్మఘట్ట మండలంలో దీక్షా శిబిరం వద్ద గడ్డి తింటూ నిరసన తెలిపారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

కంచికచర్ల బ్రాంచి : చెవిటికల్లు రోడ్డు సెంటర్, కంచికచర్ల, కృష్ణా జిల్లా, ఎపి.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కంచికచర్ల బ్రాంచి ఆధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002తో చదవబడిన సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తమును** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కంచికచర్ల** బ్రాంచి వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 25-01-2024**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది : ఈ వేలం ప్రారంభానికి ముందు

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1. మెస్సర్స్ ఎల్.ఎన్.కె. ఇండస్ట్రీస్, ప్రొ॥ నంబూరి లక్ష్మీ నరసింహ కోటేశ్వరరావు, 2) శ్రీ నంబూరి లక్ష్మీ నరసింహ కోటేశ్వరరావు, డి.నెం. 8-120, నంబూరి వారి వీధి, నెహ్రూ నగర్, కంచికచర్ల - 521180. **3) హామీదారు : శ్రీ నంబూరి శ్రీనివాసరావు,** డి.నెం. 8-120, నంబూరి వారి వీధి, నెహ్రూ సెంటర్, కంచికచర్ల - 521180.

బకాయి మొత్తం : ది. 30-05-2023 నాటికి రూ. 10,22,453.99/- (అక్షరాలా పది లక్షల ఇరవై రెండు వేల నాలుగు వందల యాభై మూడు రూపాయల తొంభై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు ది. 23-03-2022 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : శ్రీ నంబూరి శ్రీనివాసరావు గారి పేరిట కంచికచర్ల - 521180, గొట్టిముక్కల రోడ్డు, హనీ బ్యూటీ సెంటర్ ప్రక్కన, గంగి రెడ్డి రాఘవరావు స్కూల్ దగ్గర, డి.నెం. 9-40 వద్ద 145.20 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భూమి స్థలం. **హద్దులు : ఉత్తరం :** నంబూరు వెంకట బాబు, **దక్షిణం :** కాలవ నాగేశ్వరరావు, **తూర్పు :** జాయింట్ దారి, **పడమర :** నన్నపనేని రామనాధం.

రిజర్వు ధర : రూ. 13,60,000/- ధరావత్తు : రూ. 1,36,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేది నందు **అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ శ్రీమతి షేక్ రెహ్మతున్** గారి మొబైల్ నెం. **9010448833 (మేనేజర్) 8197549630 (ఆఫీస్)** బ్రాంచి **Mail ID : ubin0813753@unionbankofindia.bank**లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 12-12-2023 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్,
ప్రదేశం : కంచికచర్ల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కంచికచర్ల బ్రాంచి : విజయవాడ రీజినల్ ఆఫీస్, కంచికచర్ల, NTR జిల్లా

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : 1) శ్రీ సదం నాగలక్ష్మి, భర్త : శ్రీనివాసరావు, 2-29, పెద్ద బజారు, కంచికచర్ల, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521180. **2) శ్రీ సదం శ్రీనివాసరావు,** తండ్రి : బసవరావు, 2-29, పెద్ద బజారు, కంచికచర్ల, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521180.

నేచర్ ఆఫ్ లిమిట్	అమౌంట్ (రూ. లక్షల్లో)	ది. 12-12-2023 నాటికి బకాయి మొత్తము (రూ.)
MSME Loan 137513100019625	Rs. 15,00,000/-	Rs. 18,59,000/-

ప్రాథమిక హామీ : ఐటమ్ నెం. 5 : క్రింద తెలిపిన నాలుగు సరిహద్దుల మధ్య 8.135 చ॥గ॥ల విస్తీర్ణంలో మొత్తం ఆస్తికి నైరుతి మూలలో జాయింట్ పాసేజ్ 48.83 చ॥గ॥లు లేదా 40.828 చ॥మీటర్ల స్థలము లోని 1/3 వ ఉమ్మడి హక్కుల వాటా 16.27 చ॥గ॥లు లేదా 13.603 చ॥మీటర్ల ఉమ్మడి మార్గం 1/2 వాటా 8.135 చ॥గ॥. **హద్దులు : తూర్పు :** నల్లూరు రామారావు నుండి ఇతరుల ఆస్తి - 65 అ॥, **దక్షిణం :** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు - 6.0 అ॥, **పడమర :** నల్లూరు హనుమంతరావు గారి ఆస్తి - 65.0 అ॥, **ఉత్తరం :** ఐటమ్ నెం. 4 ఆస్తి - 6.0 అ॥. రోడ్డు. ఐటమ్ నెం. 1 మరియు 3లో పేర్కొన్న ఆస్తికి మొత్తం హక్కులు మరియు దరఖాస్తు దారుల యాజమాన్యంలో ఉన్న ఐటమ్ నెం. 2, 4, 5 అవిభక్త వాటాలో పేర్కొన్న ఆస్తులు.

అమ్మా / అయ్యా,

విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్ధక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **యం.ఎస్.యం.ఇ. లోన్ క్రింద మా కంచికచర్ల బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ **ఖాతాను ది. 12-12-2023** న నిరర్ధక ఆస్తిగా **(NPA)** వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 12-12-2023 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కంచికచర్ల బ్రాంచి : కంచికచర్ల, NTR జిల్లా

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

SCHEDULE 6 (RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కంచికచర్ల బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము క్రింద సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసులు అందిన తేది నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటి పై వడ్డీతో తిరిగి చెల్లించవలసినదిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలను కోరుతూ దిగువ ఉదహరించిన తేదిలలో డిమాండ్ నోటీసులను జారీచేశారు.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 12-12-2023** న దిగువ పేర్కొన్న ఆస్తులను **స్వాధీనము** చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరు ఎట్టి లావాదేవిలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంభందించిన ఏవిధమైన లావాదేవిలైనా వారి పేర్ల ఎదురుగా పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వాటిపై వడ్డీకి మరియు ఇతర ఖర్చులకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కంచికచర్ల బ్రాంచి** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామా

1) ఎ) ఋణగ్రహీత : శ్రీ సందు సత్యనారాయణ, తండ్రి : వెంకటేశ్వర్లు, డి.నెం. 8-119, జుజ్జూరు రోడ్డు, బస్టాండ్ దగ్గర, కంచికచర్ల - 521180 **మరియు శ్రీ సందు మురళీకృష్ణ,** తండ్రి : సత్యనారాయణ, డి.నెం. 8-119, జుజ్జూరు రోడ్డు, బస్టాండ్ దగ్గర, కంచికచర్ల - 521180 **శ్రీ సందు వెంకటేష్ కుమార్,** తండ్రి : (లేటు) శివరామకృష్ణ, # 8-119, జుజ్జూరు రోడ్డు, బస్టాండ్ దగ్గర, కంచికచర్ల - 521180. **శ్రీమతి సందు నాగ వెంకట లక్ష్మీదుర్గ,** తండ్రి : (లేటు) శివరామకృష్ణ డి.నెం. 8-119, జుజ్జూరు రోడ్డు, బస్టాండ్ దగ్గర, కంచికచర్ల - 521180.

బి) బకాయి పడిన సొమ్ము : ది. 29-08-2023 నాటికి బకాయి మొత్తం **రూ॥ 4,59,848.98/- (అక్షరాల నాలుగు లక్షల యాభై తొమ్మిది వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలగునవి.

సి) డిమాండ్ నోటీసు తేది : 16-09-2023 స్వాధీనత నోటీసు తేది : 12-12-2023

డి) స్థిరాస్తి వివరము : కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామం, డి.నెం. 8-119, ఆర్.ఎస్.నెం. 462/18 వద్ద 141 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఎసి షీట్ రూఫ్ ఫస్ట్ ఫ్లోర్ (కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ బిల్డింగ్). **హద్దులు : తూర్పు :** జుజ్జూరు రోడ్డు, **దక్షిణం :** నంబూరు కోటయ్య మరియు ఇతరుల స్థలము, **పడమర :** మండల రామారావు మరియు ఇతరుల ఇల్లు, **ఉత్తరం :** సందు వెంకటేశ్వర్లు గారి స్థలము.

2) ఎ) ఋణగ్రహీత : శ్రీ సందు సత్యనారాయణ, తండ్రి : వెంకటేశ్వర్లు, డి.నెం. 8-119, జుజ్జూరు రోడ్డు, బస్టాండ్ దగ్గర, కంచికచర్ల - 521180. **మరియు శ్రీ సందు మురళీకృష్ణ,** తండ్రి : సత్యనారాయణ, డి.నెం. 8-119, జుజ్జూరు రోడ్డు, బస్టాండ్ దగ్గర, కంచికచర్ల - 521180.

బి) బకాయి పడిన సొమ్ము : ది. 29-08-2023 నాటికి బకాయి మొత్తం **రూ॥ 8,68,279.78/- (అక్షరాల ఎనిమిది లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల డెబ్భై తొమ్మిది రూపాయల డెబ్భై ఎనిమిది పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలగునవి.

సి) డిమాండ్ నోటీసు తేది : 16-09-2023 స్వాధీనత నోటీసు తేది : 12-12-2023

డి) స్థిరాస్తి వివరము : ఐటమ్ నెం. 1 : కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామం, ఆర్.ఎస్.నెం. 341-2 వద్ద ప్లాట్ నెం. 6కి చెందిన 178 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 15 - 32.00 అ॥, **దక్షిణం :** 22 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** 22 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** పల్నాటి మంగమ్మ మరియు ఇతరుల ఆస్తి.

ఐటమ్ నెం. 2 : కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామం, ఆర్.ఎస్.నెం. 341-2 వద్ద ప్లాట్ నెం. 15కి చెందిన 178 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** 22 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** 22 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం. 6 - 32 అ॥ వెడల్పు, **ఉత్తరం :** పల్నాటి మంగమ్మ మరియు ఇతరుల ఆస్తి.

స్థలం : కంచికచర్ల సం/- అధీకృత అధికారి
తేది : 12-12-2023 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కంచికచర్ల బ్రాంచి : కంచికచర్ల, NTR జిల్లా

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

SCHEDULE 6 (RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కంచికచర్ల బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (2)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారము లతో **ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ వెంకట రామణ ట్రేడర్స్, ప్రొ॥ రాంపల్లి శ్రీనివాసరావు,** చిరునామా : ఆర్/ఓ. డి.నెం. 444/12, మెయిన్ రోడ్డు, ఆంధ్రాబ్యాంక్ ప్రక్కన, కంచికచర్ల, ఎన్.టి.ఆర్. జిల్లా - 521180 **మరియు శ్రీ రాంపల్లి శ్రీనివాసరావు,** తండ్రి : నాగచారి, హెచ్.నెం. 9-99/1, వసంత కాలనీ, కంచికచర్ల - 521180. **మరియు హామీదారు : శ్రీమతి రాంపల్లి ఈశ్వరమ్మ,** భర్త : నాగచారి, హెచ్.నెం. 9-99/1, వసంత కాలనీ, కంచికచర్ల - 521180 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 20,29,965.38/- (అక్షరాలా ఇరవై లక్షల ఇరవై తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఐదు రూపాయల ముప్ఫై ఎనిమిది పైసలు మాత్రమే)** + ది. 24-07-2023 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, ఇతర ఖర్చులు, నోటిసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 05-08-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 12-12-2023** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 20,29,965.38/- (అక్షరాలా ఇరవై లక్షల ఇరవై తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఐదు రూపాయల ముప్ఫై ఎనిమిది పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (డిమాండ్ నోటిసు జారిచేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

శ్రీమతి రాంపల్లి ఈశ్వరమ్మ, భర్త : నాగచారి, ఆర్/ఓ. కంచికచర్ల గ్రామం & మండలం, రైస్ మిల్ గొట్టిముక్కల రోడ్డు ప్రక్క రోడ్డు, దగ్గరి డి.నెం. 9-66, ఆర్.ఎస్.నెం. 371/2ఎ వద్ద ప్లాట్ నెం. 7 కి చెందిన 327 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలం. **హద్దులు : తూర్పు :** 62 లింకులు - 20 లింకుల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** వల్లవరపు వెంకటేశ్వర్లు గారికి చెందిన 107 లింకుల స్థలము, **పడమర :** 64 1/2 లింకులు - 20 లింకుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** 107 లింకులు - 9 లింకుల వెడల్పు రోడ్డు.

తేది : 12-12-2023 సం/- అధీకృత అధికారి,
స్థలం : కంచికచర్ల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మీకోసం

మొక్కజొన్న పొత్తులను ఉడికించే నీటితో కొద్దిగా పంచదార వేస్తే చాలా రుచిగా ఉంటాయి.

జీవన సౌరభం

మన స్థాయిని పెంచేది మన ప్రవర్తన తప్ప ఎదుటి వారి పొగడ్త కాదు.

పరీక్ష తేదీలను మార్చకండి సారూ ...

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారికి,
నమస్కారాలు..

మేము రాయాల్సిన పరీక్ష తేదీలను ముందు ఒకటి ప్రకటించి, తరువాత మరొక తేదీకి మార్చారు. ఇలా ఎందుకు మారుస్తున్నారు? ఇలా చేయడం వల్ల చదవాల్సిన సిలబస్ పెరిగిపోతోంది. దీంతో మా మీద ఒత్తిడి పెరుగుతుంది. పరీక్షలంటే విసుగు వస్తుంది.

పాఠాలు ఎక్కువ అయినందున, మేము అన్నీ గుర్తు పెట్టుకోలేకపోతున్నాం. కాబట్టి, పరీక్ష తేదీలను మార్చకుండా ఉంటే, ఎప్పటికప్పుడు పరీక్షలు రాసేస్తాం. ఎక్కువ మార్కులను తెచ్చుకోగలం. ఈసారి జరుగుతున్న పరీక్షల్లో మూడుసార్లు తేదీలను మార్చారు. దీంతో మా స్కూలు క్యాలెండర్లో ఈ నవంబర్ మాసంలో జరగాల్సిన క్రీడలను వాయిదా వేసుకున్నాం. చదువుతో పాటు ఆటపాటలు కూడా మాకు ముఖ్యం. ఈ విషయాన్ని మీరు గ్రహించి వచ్చే సంవత్సరమైనా ముందుగా నిర్ణయించిన తేదీల ప్రకారం పరీక్షలు జరపాలని విన్నవించుకుంటున్నాం.

- మహేష్ బాబు,
ఏడవ తరగతి.,
అరవింద మోడల్ స్కూలు,
మంగళగిరి.

జత చేయండి



పిల్లలూ, ఇక్కడ మొదటి వరుసలోని బొమ్మకు సరిపోయే బొమ్మ రెండో వరుసలో ఉంది. జత చేయండి

నేను గీసిన బొమ్మ

ఎన్.ఝూన్సీ,
4వ తరగతి,
దిగువ సాంబయ్య పాళెం,
తొట్టంబేడు మండలం, తిరుపతి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

శీతాకాలంలో ... ఆరోగ్య సమస్యలు .. అప్రమత్త పద్ధతులు ...

చలితో గజగజ వణికిపోతున్నాం. చలి నుంచి రక్షణగా, చాలామంది తక్షణ ఉపశమనం కోసం టీ, కాఫీలు ఎక్కువగా తాగుతుంటారు. దీనివల్ల పొట్టలో అల్సర్ సమస్య తలెత్తుతుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఆహార అలవాట్లను మార్చుకుంటే గాని, ఈ చలికాలం సమస్యల నుంచి ఉపశమనం రాదు. ఆరోగ్యంతో పాటు ఈ కాలం శరీరం కూడా చలికి ప్రభావితమౌతుంది. కాబట్టి మనం తీసుకునే రక్షణ చర్యలు శరీరాన్ని, ఆరోగ్యాన్ని కాపాడేవిగా ఉండాలి.

జలుబు, దగ్గు నుంచి ఉపశమనం

చలికాలంలో జలుబు, దగ్గు వచ్చినప్పుడు చిన్నా, పెద్దా తేడా లేకుండా గాలి పీల్చుకోవడం, వదలడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. కాబట్టి మనం తీసుకునే ఆహార పదార్థాల్లో కొన్ని నియమాలు పాటిస్తే ఉపశమనం కలుగుతుంది.

- తులసి ఆకుల్లో యాంటి బయాటిక్స్ ఎక్కువగా ఉంటాయి. ప్రతిరోజూ నాలుగు ఆకులు నోట్లో పెట్టుకుని, నిదానంగా నమలడం వల్ల జలుబు, ఫ్లూ రావు. కడిగిన తులసి ఆకులను మరిగించిన నీళ్లలో వేసి తాగితే గొంతులో కఫం నుంచి ఉపశమనం లభిస్తుంది.
- అల్లంలోని గుణాలు రోగనిరోధక శక్తిని బలపరచేలా చేస్తుంది. గొంతు నొప్పితో బాధపడే వారు వేడి పాలలో గానీ, కషాయంలోగానీ అల్లం వేసుకుని తాగాలి.
- చిన్న పిల్లలకు జలుబు చేసినప్పుడు కఫం పేరుకుపోతుంది. అప్పుడు అర లీటర్ నీటిలో స్పూన్ వాముపొడి, స్పూన్ పసుపు వేసి చల్లారాక తేనె కలిపి కొంచెం కొంచెంగా తాగించాలి. దాంతో కఫం కరిగిపోతుంది. మెత్తగా దంచిన వామును ఒక స్పూన్ తీసుకుని, గ్లాస్ మజ్జిగలో కలిపి తీసుకోవడం వల్ల ఊపిరితిత్తులకు గాలిని చేరవేసే మార్గం శుభ్రపడుతుంది.
- రోజూ రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని పాలల్లో కాస్త పసుపు, మిరియాల పొడి వేసుకుని తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు శరీరంలో చలి తగ్గుతుంది.
- కర్పూరాన్ని నువ్వుల నూనెలో కరిగించి దాంతో తల, ఛాతీ, పాదాలకు మసాజ్ చేస్తూ ఉండాలి. జలుబు బాగా చేసినప్పుడు వేడినీటిలో స్పూను పసుపు, కర్పూరం వేసి ఆవిరి పట్టాలి.



నీళ్లు తాగాలి

చలికాలంలో దాహం తక్కువగా అవుతుంది. దాంతో సరిపడినన్ని నీళ్లు తాగకపోవడం వల్ల జీర్ణవ్యవస్థ సమస్యలు తలెత్తుతాయి. శరీరమూ పొడిబారుతుంది. అందుకే దాహం లేకపోయినా, రోజుకు కనీసం నాలుగు లీటర్ల నీటిని కొంచెం కొంచెంగా తీసుకోవాలి. దాహంగా లేదని నీళ్లు తాగకుండా ఉంటే శరీరం డీ హైడ్రేషన్ అవుతుంది. దాంతో ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలు తలెత్తుతాయి.

జంక్ ఫుడ్ తగ్గించాలి

చలికాలం వచ్చిందంటే చాలా మంది జంక్ ఫుడ్ అధికంగా తినేందుకు ఇష్టపడతారు. కారం కారంగా, వేడిగా ఉండాలంటూ బాగా మసాలా వేసి చేసే ఫుడ్‌ను తింటూ ఉంటారు. ఇలా తింటే జీర్ణకోశ సమస్యలకు దారితీయవచ్చు. ఊబకాయం, మధుమేహం వంటి దీర్ఘ కాలిక సమస్యలకు దారి తీయొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

అదుపులో కార్బోహైడ్రేట్స్

చలికాలంలో శరీరంలో సెరోటోనిన్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయని ఆరోగ్య నిపుణుల అంటున్నారు. అందువల్ల మనకు ఎక్కువగా.. కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారం తీసుకోవాలనే కోరిక కలుగుతుంది. రైస్, బ్రెడ్, అరటి, దుంపల్లో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి రోజూ తీసుకోవడం వల్ల రక్తపోటు, మధుమేహం స్థాయిలు పెరుగుతాయి. అందుకే ఈ ఆహారం పట్ల కూడా అదుపు ఉండాలి.

కాళ్ల పగుళ్ల నుంచి ఇలా ఉపశమనం ..

చలి కాలంలో చాలా మందిని ఇబ్బంది పెట్టే విషయం కాళ్ళ పగుళ్ళు. ఇవి తగ్గడానికి ఎన్నో రకాల క్రీములను రాస్తూ ఉంటాం. అయినా నొప్పి మాత్రం తగ్గకుండా ఉంటుంది. ఇలాంటి సమయంలో కొన్ని చిట్కాలు పాటించడం వల్ల కాళ్ళ పగుళ్లను తగ్గించుకోవచ్చు.

- కలబంద జెల్‌లో కొద్దిగా పసుపుని కలిపి కాళ్ల పగుళ్ళకు రాస్తే వెంటనే బాధ నుంచి విముక్తి లభిస్తుంది.
- అర కప్పు కొబ్బరి నూనెలో 10 వేపాకులు, చిటికెడు పసుపు, చిటికెడు కర్పూరం కలిపిన మిశ్రమాన్ని పగుళ్ళకు రాస్తే వెంటనే తగ్గిపోతాయి.
- బొప్పాయి గుజ్జులో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి మెత్తగా చేసి పగిలిన పాదాలకు రాస్తే మురికి పోవడమే కాకుండా పగుళ్ల కూడా తగ్గుతాయి.
- పావు బకెట్ నీళ్లలో చెంచా కొబ్బరి నూనె, చెంచా వంటసోడా, చెంచా విటమిన్ ఈ నూనె వేసి పావు గంట సమయం కాళ్ళు అందులో పెట్టి ఉంచండి. ఇలా వారానికి ఒక్కసారి చేసిన పాదాలు మృదువుగా వుంటాయి.
- గోరువెచ్చటి నీటిలో కాళ్ళు నానబెట్టి కొద్దిగా గరుకుగా ఉండే రాయితో రుద్దినా కాళ్ళ పగుళ్ల తగ్గుతాయి.
- గోరింటాకును బాగా రుబ్బి పగుళ్ల ఉన్న చోట రాసుకొని ఎండిపోయిన తర్వాత కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల పగుళ్ల తగ్గడమే కాక నొప్పి నుంచి కూడా ఉపశమనం కలుగుతుంది.
- నువ్వుల నూనెను గోరువెచ్చగా చేసి రాత్రి పడుకోబోయే ముందు పాదాలకు మర్దనా చేయాలి.
- ఆముదం, కొబ్బరి నూనెను సమానంగా తీసుకొని, కొంచెం పసుపు పొడి కలిపి పాదాలకు రాస్తూ ఉంటే పగుళ్ళు దూరమవుతాయి.
- రాత్రిపూట నిద్ర పోవడానికి ముందు పాదాలను శుభ్రంగా కడిగి కొబ్బరి నూనె రాసుకోవడం వల్ల పగుళ్ళు ఏర్పడకుండా ఉంటాయి.

రంగవల్లులకు స్వాగతం

సంక్రాంతి పండుగ హడావిడిలో ముగ్గులది ప్రత్యేక స్థానం. మరి ఇంకెందుకు ఆలస్యం? చకచకా ముగ్గులు వేసేయండి. 'జీవన' పాఠకులతో పంచుకోండి. తెల్ల కాగితంపై పెన్సిల్ లేదా బాల్‌పాయింట్ పెన్నుతో వేసిన ముగ్గులకు రంగులు నింపి పంపండి. అందరికీ అర్థమయ్యేలా నిలువు, అడ్డం చుక్కల వివరాలు కూడా పేర్కొనండి. మీ పేరు, చిరునామా, ఫొటో, ఫోన్ నెంబరు కచ్చితంగా పంపాలి. మెయిల్ ద్వారా పంపేవారు పూర్తి చిరునామా పంపాలి.

మా చిరునామా : రంగవల్లి, ప్రజాశక్తి దినపత్రిక ప్రజాశక్తి భవనం,
అరవింద హై స్కూలు దగ్గర, అమరారెడ్డి కాలనీ, తాడేపల్లి - 522501, గుంటూరు జిల్లా.
మెయిల్ ఐడి : jeevanapageps@gmail.com వాట్సాప్ : 83329 25496

అంగన్‌వాడీల సమస్యలను రేపటిలోగా పరిష్కరించండి

- లేదంటే ప్రత్యక్ష కార్యాచరణ
- కార్మిక సంఘాల హెచ్చరిక
- రౌండ్‌టేబుల్ సమావేశం నిర్ణయం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల సమస్యలను రేపటిలోగా (17వ తేదీ, ఆదివారం) పరిష్కరించాలని లేని పక్షంలో ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని కార్మికసంఘాలు హెచ్చరించాయి. విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన రౌండ్‌టేబుల్ సమా వేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు సంఘాలతో పాటు పలు ప్రజా సంఘాల నేతలు హజరై సమ్మెకు తమ సంఘీభావాన్ని తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించాలని నాలుగేళ్లుగా అంగన్‌వాడీలు కోరు తున్నారని, అయినా ప్రభుత్వం స్పందించలేదని పేర్కొన్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లోనే సమ్మెకు వెళ్లారని తెలిపారు. మరోమార్గం లేక సమ్మె చేస్తున్న వారిపై ప్రభుత్వం నిర్బంధాన్ని, దౌర్జన్యా లను ఆపకపోతే ఐక్యంగా ప్రతిఘటిస్తామని కార్మిక సంఘాలు హెచ్చరించాయి. ఎఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి ఓబులేసు మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించమని కోరితే సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి కోపం వస్తుందని అధి కారులు అనడం సబబుకాదన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమస్యలపై వినతి పత్రం ఇస్తే పెళ్లి పత్రికలు ఇస్తున్నారా అంటూ అవమానిం చడం తగదని అన్నారు. చిరుద్యోగులకు వేతనాలకు నిధుల కొరత చూపుతున్న సిఎం జగన్‌మోహన్ రెడ్డి కోట్లు ఖర్చుచేసి జిల్లాల పర్యటనలకు వెడుతున్నా రని విమర్శించారు. సభకు అధ్యక్షత వహించిన వి ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అణచి వేత చర్యలకు పాల్పడటం సరైంది కాదన్నారు. అంగన్వాడీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బొబ్బిలి ఎమ్మెల్యేపై చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదేళ్ళ క్రితం ఇచ్చిన హామీలను అమలు చేయక పోగా అవాస్తవాలను ప్రచారం చెయ్యడం ప్రభుత్వానికి తగదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి భారతి మాట్లాడుతూ సెంటర్ల తాళాలు పగల కొట్టి ఇతర సిబ్బందితో విధులు నిర్వహించాలనే ప్రభుత్వ వైఖరి సరైంది కాదన్నారు. ప్రభుత్వమే కార్మిక వ్యతిరేక వైఖరికి పాల్పడటం తగదని అన్నారు. ఇప్పటికే వందలాది సంఘాలు ఈ పోరాటానికి అండగా నిలి చాయన్నారు. ప్రజల మద్దతు కూడగట్టుకుని పోరాటం తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ సమా వేశంలో సిఐటియు నాయకులు పి అజయ్ కుమార్, ఆర్‌వి నర్సింహా రావు, ఎపి రైతు సంఘం నాయ కులు ప్రసాద్, కౌలు రైతు సంఘం నాయకులు పి జమలయ్య, ఎఐటియుసి నాయకులు ఆర్ రవీంద్ర నాథ్, మహిళా సంఘాల నాయకులు పి దుర్గా భవా ని, ఎం శ్రీదేవి, యువజన సంఘం నాయకులు రాము, లెనిన్, బ్యాంకు ఉద్యోగ సంఘం నాయకులు ఆర్ అజయ్ కుమార్, ఎల్ఐసి ఉద్యోగ సంఘ నాయ కులు ఎంవి. సుధాకర్, ప్రజా నాట్య మండలి నాయ కులు పిచ్చయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు జి నట రాజ్, ఐఎఫ్‌టియు ఎ రవి చంద్ర, టాక్స్ పేయర్స్ అసోసియేషన్ నాయకు లు ఎంవి ఆంజనేయులు, ఆశా వర్కర్ల నాయకులు పి శ్రీలక్ష్మి, అంగన్‌వాడీ నాయకులు లలితమ్మ, పెన్ష నర్లసంఘం నాయకులు టి ప్రభుదాస్ పాల్గొన్నారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు

మంత్రులతో చర్చలు విఫలం

- ప్రభుత్వం మొండి వైఖరితో ఉంది
- అంగన్‌వాడీ యూనియన్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల సమ్మె నేపథ్యంలో ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలమయ్యాయని అంగన్‌వాడీ సంఘాలు ప్రకటించాయి. మూడుసార్లు చర్చలు జరిపినా పురోగతి లేదని, ప్రభుత్వం మొండి వైఖరితో ఉందనీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం క్యాబినెట్ సమావేశం అనంతరం మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, బొత్స సత్యనారాయణ, ఉషశ్రీచరణ్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి అంగన్‌వాడీ సంఘాలతో చర్చలు జరిపారు. ఈ చర్చల్లో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్'(సిఐటియు) తరుపున కె.సుబ్బరావమ్మ, బేబీరాణి, సుప్రజ, రమాదేవి, గజలక్ష్మి, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్(ఎఐటియుసి) తరుపున లలితమ్మ, ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(ఐఎఫ్‌టియు) నుండి భారతి చర్చల్లో పాల్గొన్నారు. అనంతరం సంఘాల నాయకులు మీడియాతో మాట్లాడారు. మూడుగంటలపాటు చర్చలు జరిగినా ఏ ఒక్క అంశంపైనా కనీస పురోగతి లేదని, విఫలమయ్యాయని తెలిపారు. సమ్మె యథాతథంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులకొట్టే పని మానుకోవాలని ప్రభుత్వానికి, అధికారులకు చర్చల సందర్భంగా అంగన్‌వాడీ సంఘాల నాయకులు, సిఐటియు నాయకత్వం తేల్చిచెప్పాయి. అయితే తాళాలు పగులకొట్టమనే ఆదేశాలు తాము ఇవ్వలేదని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటన కూడా చేశారని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వకుండా తాళాలు ఎవరు ధైర్యంగా పగులకొడతారని ప్రశ్నించారు. అలా పగులకొడితే అది దొంగతనం అవుతుందని, వారిపై క్రిమినల్ కేసులు పెట్టిస్తారా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అంగన్‌వాడీ సెంటర్లలో అనేక వేల రూపాయల సరుకులు ఉంటాయని, ఆ సరుకులను ఎవరు తీసుకెళుతున్నట్లు, ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడితే వాళ్లమీద రాష్ట్ర ప్రభుత్వం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, కేసు పెట్టాలని కోరారు. తమది న్యాయసమ్మతమైన పోరాటమని, వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు నాలుగేళ్ల నుండి కూడా పదేపదే ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు వేడుకున్నా పట్టించుకోలేదని, కనీసం సమస్యలపై చర్చించలేదని పేర్కొన్నారు. ఎన్నికలు దగ్గరకు వచ్చేసరికి ప్రభుత్వం హడావుడి చేస్తోందని, ఇప్పుడు కూడా పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్చలు చేయడం లేదని పేర్కొన్నారు. త్వరగా సమ్మెను విరమించడానికి జీతాలు పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టడుగు ఉద్యోగికి బేసిక్ రూ.20 వేల రూపాయలు ఇస్తోందని, ఆ జీతం హెల్పర్‌కు వర్తిస్తుందని తెలిపారు. వర్కర్‌కు రూ.26 వేలు వర్తిస్తుందని తెలిపారు. ఈ పద్ధతిలో జీతాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మూడు సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా జీతాలు పెంచాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి చెల్లించాలని, అంతవరకూ నిరవధిక సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు.

3 నెలల్లో జగన్ ఇంటికే

- ఫిబ్రవరిలో సైకిల్ స్పీడ్‌కు ఫ్యాన్ ముక్కలు
- టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు
- పార్టీలో చేరిన 6 నియోజకవర్గాల వైసిపి నేతలు
- ఎమ్మెల్యేలు మేకపాటి, ఉండవల్లి కూడా..

చంద్రబాబునాయుడు సమక్షంలో టిడిపిలో చేరుతున్న ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మూడు నెలల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇంటికే పరిమితమవుతారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. డిసెం బరు, జనవరిలో సైకిల్ స్పీడు పెరుగుతుందని, ఫిబ్రవరిలో ఈ స్పీడ్‌కు ఫ్యాన్ ముక్కలవుతుందని అన్నారు. తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బుదాటి రాధా కృష్ణయ్యతోపాటు మంత్రాలయ, రామచంద్రాపురం, తంబళ్లపల్లి నియోజకవర్గాలకు చెందిన పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపిలో శుక్రవారం చేరారు. పార్టీ కార్యాలయంలో చంద్రబాబు వారికి టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలపై తాను అడిగే పది ప్రశ్నలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమాధానం చెప్పగలరా? అని ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి, జాబ్ కేలండరు అమలు, మద్యపాన నిషేధం, సిపిఎస్ రద్దు, ఉచిత ఇసుక విధానం, రాజధాని అమరావతిపై మాట మార్పు, పెట్రోల్, డీజిల్, విద్యుత్ ధరల పెంపు, గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణంపై జగన్ సమాధానం చెప్పగలరా? అని ప్రశ్నించారు. అంగన్‌వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలు ఏమయ్యా యని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో వేతనాలు పెంచి వారికి ఉద్యోగ భద్రత కల్పించామన్నారు. ఇప్పుడు వారు రోడ్లెక్కితే అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2004లోనే జగన్ సిఎం అయ్యి ఉంటే హైటెక్ సిటీ సహా హైదరాబాద్ కూడా మిగిలేది కాదని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల్ని కలిసి కష్టసుఖాలు తెలుసు కున్నారా? అని ప్రశ్నించారు. సొంత పార్టీ ఎమ్మెల్యే లతో పాటు, తల్లికి, చెల్లెలికి కూడా అపాయింట్ మెంట్ ఇవ్వలేదని విమర్శించారు. ఆడుదాం ఆంధ్రా అంటూ వైసిపి ఎమ్మెల్యేలతో ఆడుకుంటున్నారని వ్యాఖ్యానిం చారు. వైసిపి నావకు చిల్లుపడిం దని, ఇప్పటికే ఆ పార్టీలో ప్రకంపనలు మొదలయ్యాయని అన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసమే జనసేనతో కలిసి ముందుకొస్తు న్నామని చెప్పారు. ఈ నెల 20 తరువాత 25 నియోజకవర్గాల్లో పర్యటించి, రానున్న ఐదేళ్లలో ప్రజలకు కావాల్సిన హామీలిస్తా మని చెప్పారు. పార్టీ రాష్ట్ర అధ్య క్షులు అచ్చెన్నాయుడు మాట్లాడు తూ.. జగన్ రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించారని విమర్శించారు. వంద రోజులు కష్టపడితే ప్రజల ప్రభుత్వం వస్తుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేసరికి వైసిపి మొత్తం ఖాళీ అవ్వడం ఖాయమన్నారు.

టిక్కెట్లు అమ్ముకుంటూ ఇన్‌ఛార్జుల మార్పు : చంద్రశేఖర్ రెడ్డి

ఎమ్మెల్యేలకు గౌరవం ఇవ్వని జగన్ టిక్కెట్లను అమ్ముకుంటూ ఇన్‌ఛార్జులను మార్చుకుంటున్నారని ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి విమర్శించారు. దళిత ఎమ్మెల్యే అయిన తనను వైసిపి నుంచి అరాచకంగా సస్పెండ్ చేశారని ఉండవల్లి శ్రీదేవి అన్నారు. వీరితో పాటు పార్టీలో చేరిన రాధా కృష్ణయ్య, రాయపురెడ్డి సూరిబాబు, జయచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి సతీమణి శాంతకుమారి, శ్రీదేవి భర్త శ్రీధర్ ప్రసం గించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పి నారాయణ, రాంభూపాల్ రెడ్డి, పనబాక లక్ష్మి, బొండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దీప్తి దెబ్బకు ఇంగ్లండ్ ఢమాల్

- ఏడు పరుగులకే ఐదు వికెట్లు తీసిన స్పిన్నర్
- 478 పరుగుల ఆధిక్యతలో భారత్

దీప్తి శర్మ 5.3-4-7-5

ముంబయి: ఇంగ్లండ్ మహిళలతో జరుగుతున్న ఏకైక టెస్ట్‌లో భారత మహిళలజట్టు పట్టు బిగిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో 428పరుగులు చేసిన హర్మన్‌ప్రీత్ సేన.. ఇంగ్లండ్ జట్టును కేవలం 136 పరుగులకే ఆలౌట్ చేసింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లోనూ 6వికెట్ల నష్టానికి 186పరుగులు చేయడంతో భారతజట్టుకు ఇప్పటికే 478పరుగుల భారీ ఆధిక్యత లభించింది. ఓవర్‌నైట్ స్కోర్ 6వికెట్ల నష్టానికి 410పరుగులతో గురువారం తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన భారత్.. రెండో రోజు ఆటలో 428 పరుగులకు ఆలౌటైంది. అనంతరం, తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్‌ను తొలుత స్నేహ్ రాణా, పూజ వస్త్రాకర్, రేణుకా సింగ్ కొట్టడి చేశారు. ఆ తర్వాత లోయర్ ఆర్డర్ పని దీప్తి శర్మ చూసింది. పార్ట్ టైమ్ స్పిన్నర్ దీప్తి శర్మ హడలెత్తించింది. దీప్తి కేవలం 7పరుగులిచ్చి 5 వికెట్లు తీసి ఇంగ్లండ్‌ను దెబ్బ కొట్టింది. దీప్తి శర్మ కేవలం 5.3 ఓవర్లలో 4 ఓవర్లు మెయిడెన్లు వేసి ఐదు వికెట్లు తీసింది. దీంతో ఇంగ్లండ్ జట్టు 35.3ఓవర్లలో కేవలం 136 పరుగులకు కుప్పకూలింది. ఇంగ్లండ్ జట్టులో స్కీవర్ బ్రంట్(59) అర్ధసెంచరీతో రాణించింది. దీంతో భారత్‌కు 292 పరుగుల తొలి ఇన్నింగ్స్ భారీ లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత మహిళల జట్టు శుక్రవారం ఆట నిలిచే సమయానికి 6వికెట్ల నష్టానికి 186పరుగులు చేసింది. క్రీజ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(44), పూజ వస్త్రాకర్(17) క్రీజ్‌లో ఉన్నారు. దీంతో భారతజట్టుకు ఇప్పటికే 478పరుగుల భారీ ఆధిక్యత లభించింది. డీన్‌కు నాలుగు, ఎక్లేస్టోన్‌కు రెండు వికెట్లు దక్కాయి.

స్కోర్‌బోర్డు..

ఇండియా మహిళల తొలి ఇన్నింగ్స్ 428ఆలౌట్
ఇంగ్లండ్ మహిళల తొలి ఇన్నింగ్స్136ఆలౌట్

ఇండియా రెండో ఇన్నింగ్స్: షెఫాలీ వర్మ (సి)ఎక్లేస్టోన్ (బి)ఛార్లెస్ డీన్ 33, స్మృతి మంధాన (సి)బ్యూమౌంట్ (బి)ఎక్లేస్టోన్ 26, యాస్తికా భాటియా (సి)బ్యూమౌంట్ (బి)ఎక్లేస్టోన్ 9, జెమిమా రోడ్రిగ్స్ (సి)బ్యూమౌంట్ (బి)ఛార్లీ డీన్ 27, హర్మన్ ప్రీత్‌కౌర్ (బ్యాటింగ్) 44, దీప్తి శర్మ (ఎల్‌బి)ఛార్లీ డీన్ 20, స్నేహ్ రాణా (బి)ఛార్లీ డీన్ 0, పూజ వస్త్రాకర్ (బ్యాటింగ్) 17, అదనం 10. (42ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 186పరుగులు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68